TELUGU

VOLUME THIRTY SEVEN

# The Voice of Truth

# సత్యవాణి

## International


యేసు క్రీస్తు దేవుడు - మానవుడు ... పేజీ 24

అతి శ్రేష్టమైన వర మానము ... పేజీ 40

విత్తనములో నిరీక్షణ యున్నది ... పేజీ 59

సంఘూరాధన ... పేజీ 74

తిమోతి యొక్క తల్లి ...పేజీ 78



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

ఒక్క మాట :

"యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను"


## STAFF :

***Editors*** : Jerry Bates
Louis Rushmore

***Layout Editors*** : Betty Burton Choate

***Typesetting*** : Akash Printers

***Computer Consultant :*** Joshua Gootam

***Promotion :*** Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon

***Associate Editors for Foreign Editions :***
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation, U.S.A.

**వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్**

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader'srequests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
Woodson
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam


**THE CHURCHES OF CHRIST SALUTE YOU (Romans 16:16).**

VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 37

# విషయ సూచిక


**దేవుడు**

| | |
|---|---|
| యెహోవా అను నామము యొక్క ప్రాముఖ్యత | 14 |
| దేవుడు మన తండ్రి | 16 |
| నీ నోటిని చేసివాడెవరు? | 19 |
| యేసుక్రీస్తు దేవుడు – మానవుడు | 24 |
| దేవుని కృప | 34 |
| దేవుడే సమస్తమును తన ఆధీనములో ఉంచుకొనియున్నారు | 36 |

**క్రీస్తు – క్రీస్తు సంఘము**

| | |
|---|---|
| కీస్తు తన్నుతాను నా కొరకు అప్పగించుకొన్నారు | 38 |
| అతిశ్రేష్టమైన వర్తమానము | 40 |
| దేవుడు నీకొరకు ఎంపిక చేసిన మార్గము | 41 |
| సంఘము యొక్క దైవిక ఆరంభము | 43 |
| రాజ్యము సంఘము ఒకటేనా? | 45 |
| రాజ్యమును వెదుకుట | 49 |
| తన సంఘముకు, శరీరముకు, యింటికి, శిరస్సయిన యేసుక్రీస్తు | 51 |

**బైబిలు – లేఖనములు**

| | |
|---|---|
| నీవు ధర్మశాస్త్రమును ప్రేమించుచున్నావా? | 55 |
| లేఖనములను గూర్చి పాటించదగు కొన్ని సలహాలు | 57 |
| విత్తనములో నిరీక్షణయున్నది | 59 |

పేతురు యొక్క విశ్వాసము 61

**దైవారాధన**

దైవారాధన యనగా అది.... 64

ఆరాధన యొక్క అర్థము 67

యెరూషలేముకు పోవుట మీకు బహు కష్టమా? 71

సంఘారాధన 74

**ప్రత్యేకాంశములు**

తిమోతి యొక్క తల్లి 78

సాతానును గూర్చి పౌలు చేసిన బోధ 80

జ్యోతిష్య శాస్త్రం 83

సమయానికి ముందే తీర్పు తీర్చకుము 85

సరియైన విధానము 87

ఆయన రక్తము మామీద ఉండును గాక! 89

పరిశుద్ధాత్మ బాప్తిస్మము – నీటి బాప్తిస్మము 91

పాపము యొక్క పర్యవసానము 93

**Editorials :**

Paradoxes of Christianity: Already, But Not Yet 3

The Importance of Assembling Together 8

Why Do So Many People Accept False Doctrines? 11



# Paradoxes of Christianity: Already, But Not Yet

Shane Fisher

The dictionary defines "a paradox as a proposition or statement that seems self-contradictory or absurd yet in fact expresses a possible truth" (www.dictionary.com). Paradoxes are used frequently throughout the Bible to help us meditate on deeper truths. The paradox to be explored is that the Bible teaches an **inaugurated phase** of the end times what would be termed **already**, but there is a **consummative** (complete) **phase** of the end times, what would be called **not yet.**

This paradox will be illustrated by five themes: (1) the resurrection, (2) the kingdom, (3) salvation, (4) the judgment and (5) the heavenly city of God.

### The Inaugurated Phase (Already) and the Consummative Phase (Not Yet) of the Resurrection

When Adam and Eve sinned against God (Genesis 3: 1-6), they brought upon themselves and their descendants the consequence of physical death (Genesis 2:16-17; 1 Corinthians 15:22). There was the certainty from the command they would die physically, and it happened (Genesis 5:5). Every descendant of Adam and Eve makes the choice to sin (often termed *spiritual death* because there is a separation from God, Isaiah 59: 1-2) when they come to an age of accountability (Romans 7:7-12; Ephesians 2: 1-2).

Jesus came to undo both types of death. He died physically on the cross for our sins as a sin-sacrifice so that we could be reconciled spiritually back to God (2 Corinthians 5:20-21). He died physically also to undo the grappling power of physical death by being the first person to rise from the dead to physically die no more. He arose from the dead in an immortal, glorious, incorruptible body (Acts 26:23; 1 Corinthians 15; Hebrews 2: 14-15).

If a sinner trusts and obeys the conditions God set forth on how to be saved, he can be resurrected spiritually (Romans 6:1-4). He is brought back into a right relationship with God, which is spiritual life (John 10: 10; Ephesians 2:5-6). He enters into **the inaugurated phase (already) of the resurrection.** John 5:24-27 states:

> **Most assuredly, I say to you, he who hears My word and believes in Him who sent Me has everlasting life, and shall not come into judgment, but has passed from death into life. Most assuredly, I say to you, the hour is coming, and now is, when the dead will hear the voice of the Son of God; and those who hear will live. For as the Father has life in Himself, so He has granted the Son to have life in Himself, and has given Him authority to execute judgment also, because He is the Son of Man.**

If the Christian lives a faithful life, then he has an anticipated hope of being raised physically from the dead on the last day (John 6:39, 44, 54; 12:48) when Jesus returns, which completes the consummative phase of the resurrection (Acts 1 :9-11; 1 Thessalonians 4: 13-18).

John 5:28-29 demonstrates? **the consummative phase (not yet).** ***"Do not marvel at this; for the hour is coming in which all who are in the graves will hear His voice and come forth - those who have done good, to the resurrection of life, and those who have done evil, to the resurrection of condemnation."***

### The Inaugurated Phase (Already) and the Consummative Phase (Not Yet) of the Kingdom

God has always been King of the universe (Psalm 95:3). Mankind has always been accountable and amenable to God's laws since the beginning of creation because of His right to rule (Romans 4:15; 1 John 3:4). When John the Immerser and

Jesus preached that the kingdom of Heaven was at hand (Matthew 3:2; 4: 17), they were stating that the kingdom (reign) of God was about to be handed over to Jesus the Messiah. During their personal ministries, the reign of God through the Messiah was already coming about because (1) Jesus was casting out demons by the Holy Spirit (Matthew 12:28), (2) people were attempting to make Jesus into a political king, and as it says, ***"And from the days of John the Baptist until now the kingdom of heaven suffers violence, and the violent take it by force"*** (Matthew 11: 12; John 6: 15) and (3) people were undergoing the baptism of John that granted them access to enter into **the inaugurated phase of the kingdom** (John 1:28,35-42; 3:3-5; 4:1-2; Luke 7:29-30; Matthew 23:13). When Jesus ascended into Heaven, He sat down at the right hand of God to rule over the kingdom (Hebrews 1 :3). He was given all authority in Heaven and on Earth (Matthew 28:18). Jesus showed a display of His power in A.D. 70 when He rendered judgment on the Jews for their rebellion and rejection of Him (Luke 21:29-33). We who obey the Gospel today can enter into that inaugurated phase of the kingdom in which Jesus reigns presently (Colossians 1: 13; 4: 11; Acts 8:12; Romans 14: 17). The church is the present manifestation of the kingdom of God because it is the visible reality of what people ought to be doing in their daily lives by allowing God to reign in their hearts and lives.

There is also **the consummative phase (not yet) of the kingdom of God** in which Jesus will return and will give the reign back to the Father to rule over the everlasting kingdom. It is then that all the righteous will enter the eternal abode with God, while the wicked will enter into an eternal Hell (1 Corinthians 6:9-11; 15:24, 50; Galatians 5:21; Ephesians 5:5).

### The Inaugurated Phase (Already') and the Consummative Phase (Not Yet) of Salvation

Jesus came to seek and to save the lost (Luke 19: 10). He came so that He could save us from our sins (Matthew 1 :21; 1 Timothy 2:4). If we obey the terms of the Gospel, then, we enter into **an inaugurated phase of salvation,** being saved from our past sins (Acts 2:38). We must continue to live faithfully, and God is faithful, Who will continue to cover us by the blood of His Son if we will trust Him and repent (1 John 1:7-9; Acts 8:22- 24). If we do live faithfully, Jesus will usher us into

the **consummative phase of salvation - Heaven itself** - in which we will never be able to fall from grace because there will be no more sin (1 Peter 1 :5; Hebrews I : 14; 5 :9; 9:28).When a faithful Christian dies physically, the spirit goes and awaits in the hadean realm of Paradise until the day of Christ comes, when He will reunite both physical body and soul together (Matthew 10:28; Luke 16: 19-31; 23:43; Acts 2:25-28; 2 Peter 2:4; Revelation 20: 13).

### The Inaugurated Phase ("Already") and the Consummative Phase ("Not yet") of Judgment

We stand on trial while we live here upon this earth. **The inaugurated phase of judgment** began when Satan rebelled against God (1 Timothy 3 :7). God has decreed a day in which He will render judgment on the Last Day (Ecclesiastes 12:l3-14). If we have broken the law of God, then, we have sinned and stand condemned as sinners before a holy and a righteous God. John 3:18 states, ***"He who believes in Him is not condemned; but he who does not believe is condemned already, because he has not believed in the name of the only begotten Son of God.*** " We can receive justification if we obey the Gospel, and then, we are justified by the blood of Christ (Romans 1:24, 26; 5:1,9). If we are in Christ, then, there is no condemnation (Romans X: I). God will continue to justify us if we keep living for Him. When Jesus returns (Matthew 25:31-46; Acts 17:30-31), then **the consummative phase of judgment - the great Day of Judgment** (2 Corinthians 5:10) – will commence. Those who are righteous will receive a sentence from Jesus, the just Judge, in that they will be permitted to enter into the kingdom prepared from the foundation of the world (Matthew 25:34). On that day, the wicked will be issued a sentence of ultimate condemnation to an eternal lake of fire that was originally prepared for the devil and his angels (Matthew 25:41).

### The Inaugurated Phase (Already) and the Consummative Phase (Not Yet) of The City of God

If we do become Christians, then, we enter into **the inaugurated phase of the city of God - the new Jerusalem**. Hebrews 12:22-24 states:

> ***But you have come to Mount Zion and to the city of the living God, the heavenly Jerusalem, to an innumerable company of angels, to the general assembly and church of the firstborn who are***

***registered in heaven, to God the Judge of all, to the spirits of just men made perfect, to Jesus the Mediator of the new covenant, and to the blood of sprinkling that speaks better things than that of Abel.***

Notice these blessings for the Christian are given in the perfect tense - ***"have come"*** - an action that occurred in the past with abiding results. However, the writer of Hebrews also discussed **the consummative state of the city of God** in Hebrews 13:14, ***"For here we have no continuing city, but we seek the one to come."*** John wrote about this same city at the end of Revelation 21-22, and there we also see an inaugurated-consummative phase of the city. Christians can know they have entered into the inaugurated phase of the city of God because of the testimony of Hebrews 12:22-24, and if we should add to or take away anything out of Revelation, then, we are in danger of being cast out of the holy city (Revelation 22:18-19), which only makes sense if we are in the inaugurated phase of having entered the city but not the consummative phase in which there will be no more sin. Before the great Day of Judgment arrives (Revelation 20: 11-15), we know that the forces of evil gather around the "beloved city," surrounding it in trying their best to destroy it (Revelation 20:9). Therefore, we must put on the whole armor of God and withstand all the wiles of the devil (Ephesians 6: 1 0-18), and we must stand fast to defend the walls of the New Jerusalem from the attacks!

**Conclusion**

Are you spiritually separated from God? Why not obey the Gospel so that you can be placed in a right relationship with Him? You will be raised to walk in newness of life (Romans 6:4). You will be justified by the blood of the Son of God (Romans 5:9). You will have entered into the inaugurated phase of His kingdom (Colossians 1: 13). You will have obtained salvation through His name (Acts 4:12). You will have entered into the inaugurated phase of the city of God (Hebrews 12:22-24). Live faithfully so that when you die physically you can experience a physical resurrection unto everlasting life (John 5:28-29), of being able to enter into the consummative phase of the kingdom of God (2 Peter 1: 5-11), of being able to enter into the consummative phase of the city of God (Hebrews 13: 14) and of obtaining final salvation (1 Peter 1 :5). ✞



# The Importance of Assembling Together

**Jerry Bates**

Worship has long been viewed as an essential part of our Christian service to God, and most Christians look forward to meeting with the saints and worshipping the one true God. However, there are times when one is prevented from assembling. It might be an extended illness, natural catastrophes or even a pandemic such as the recent corona virus outbreak. There are times when it is not possible for Christians to assemble together. The world has been afflicted with the corona virus, which has affected virtually every nation to some degree. Many countries went on lockdown, and the majority of churches all around the world stopped meeting together for a time in an effort to keep everyone safe from the very contagious virus. However, that did not mean that all worship ceased.

Worship is an individual service that a person gives to God. It comes from the heart, and it has often been said that one can praise God anywhere. During the pandemic, Christians continued to pay homage to God, but it was a family worship or small groups meeting in homes. Most churches streamed their worship services so their members could "virtually" assemble and worship together. Many have wondered if that was acceptable and whether that type of service is 'Just as good." Furthermore, if we can worship God individually as it has been done, why do we need to assemble at all? Will Christians

stop assembling and just worship God individually? Those are good questions to consider. Only time will tell whether many Christians stop meeting with other Christians, but we can consider the question whether an individual worship is 'Just as good" as a corporate worship.

One danger of individual worship is that worship can easily deteriorate into a requirement or a ritual that we must perform. Since worship would be individual, that means you can do it anytime. Rather than worship being planned and everything else is worked around it, the opposite occurs. Worship is simply planned around other activities whenever it is most convenient. For example, one could be busily engaged in other activities, then he suddenly stops for a few minutes to perform the acts of worship, after which he immediately goes back to his other activities – or even worse, do those activities while we are supposedly worshipping. Rather than worship being a sacred time to honor, glorify and praise God, it can easily decline to doing certain rituals to. "check that box" before moving on to other things.

Furthermore, many seem to forget about the purpose of worship. Yes, it is primarily about giving homage to God, our Creator. However, there is another purpose. The writer of Hebrews encouraged US to ***"not forsaking the assembling of ourselves together, as is the manner of some, but exhorting one another, and so much the more as you see the Day approaching".*** (Hebrews 10:25). In this passage, we see that we are to encourage one another because it is quite easy to become discouraged. We can best accomplish that by meeting together. Christians are continually exhorted to encourage one another. ***"Therefore comfort each other and edify one another, just as you also are doing"*** (I Thessalonians 5: II). The Thessalonians were busy edifying one another, and they are exhorted to continue doing that. We really can only do that by assembling with fellow Christians. Whenever one neglects to assemble, he discourages everyone else rather than encouraging others. Thus, we see another purpose to worship is encouragement of fellow Christians, as well as we

ourselves are encouraged.

Additionally, we are to be concerned with one another as a spiritual family and render assistance to others as they may have need. This may be financial help, but more often, it is simply love, concern, compassion or a shoulder on which to cry. This help is very encouraging to struggling Christians, but how are we going to learn about such needs if we do not assemble? With today's modern technology, we can get the Word around to some extent by other means, but it is still not nearly as effective as actually meeting together.

Solitary worship or with a small group simply is not the same as corporate worship.

One can engage in the same acts and listen to good spiritual lessons, but one does not receive the same benefits. There is something about being with fellow Christians that simply cannot be replaced or duplicated. Many have discovered this in the recent pandemic. After being separated for several weeks, it was so good to once again be able to assemble with fellow Christians. It is difficult to faithfully follow Christ very long by ourselves. One illustration that has often been used is of a stick in a fire. If the stick of wood is in a fire surrounded with other sticks, it will bum and give off heat.

However, if one stick is pulled out all by itself, its fire will soon go out. Accordingly, if one Christian lives to himself without the encouragement and companionship of other Christians, he will likely become discouraged, and his spiritual fire will go out.

Let us never be deceived into thinking that one can worship God by himself and thus not need to assemble with the saints. If we begin to think like that, it is likely that we are on the road to destruction, and it will probably have a detrimental effect on the spiritual welfare of others as well.

There are great benefits for assembling that we all need. Undoubtedly, God knew that, which is why He commanded us to assemble. ✞



# Why Do So Many People Accept False Doctrines?

**- J.C. Choate**

To those who read the Bible and know God's will, the question arises as to why so many accept false teaching. Why are they so easily deceived and led astray? Can't people see the difference between the truth and a lie? Of course many *want* to be deceived. They look for a teaching that agrees with what their parents taught them, with what they already believe or with the kind of life they want to live. Others are impressed by some popular personality to the point that they get to thinking that this is surely the truth because so many are following it, and if "I don't accept it, I am rejecting the truth." **Paul said that this was also true of those who had been deceived by the things of the world:**

***"For the wrath of God* is *revealed from heaven against all ungodliness and unrighteousness of men, who suppress the truth in unrighteousness, .. . although they knew God, they did not glorify Him as God, nor were thankful, but became futile in their thoughts, and their foolish hearts were darkened. Professing to be wise, they became fools, and changed the glory of the incorruptible God into an image made like corruptible man – and birds and four-footed animals and creeping thing... Therefore God also gave them up to uncleanness, in the lusts of their hearts, to dishonor their bodies among themselves, who exchanged the truth of God for the lie, and worshiped and served the creature rather than the Creator, who* is *blessed forever. Amen. For this reason God gave them***

***up to vile passions. For even their women exchanged the natural use for what* is *against nature. Likewise also the men, leaving the natural u.<e of the woman, burned in their lust for one another, men with men committing what is shameful, and receiving in themselves the penalty of their error which was due. And even as they did not like to retain God in their knowledge, God gave them over to a debased mind, to do those things which are not fitting; being filled with all unrighteousness, sexual immorality, wickedness, covetousness, maliciousness; full of envy, murder, strife, deceit, evil-mindedness; they are whisperers, backbiters, haters of God, violent, proud, boasters, inventors of evil things, disobedient to parents, undiscerning, untrustworthy, unloving, unforgiving, unmerciful; who, knowing the righteous judgment of God, that those who practice such things are deserving of death, not only do the same but also approve of those who practice them."* (Romans I: 18-32).**

A good example of how people can be influenced is found in the music world. You can take a mediocre piece of music or a song and play it enough that it turns into a number one hit. Another example is where someone with money can take an unknown and give him enough publicity that he becomes a world-renowned personality. One can be trained to like a fruit or vegetable by eating it often enough. We know in the fashion world, in sports or with any product or activity, "nothings" can become popular when enough publicity is given to them, if enough use it or do it. Politicians are notorious for running commercials that are lies, but when aired enough, they have the same desired effects as if they were the truth.

The lies promoted as truths are much worse when morals are corrupted, as is the case throughout the world today. As Paul described in the passage we just read from Romans, **our world accepts many heinous sins as culturally "alright" simply because they have come to be so widely practiced.**

False things accepted as truth is certainly the case in the religious world. I wonder how many times the story has been told about the thief on the cross being saved without baptism to try to prove that any sinner can

be saved today without baptism. How many times have you heard that one church is as good as another, that one can be saved by faith only, that all humans are born in sin and thousands of other erroneous religious doctrines that have been accepted as truth for centuries?

False teachings are well known and accepted because the majority of preachers and teachers are proclaiming them all over the world in a popular manner. They are well packaged in printed form, on radio and TV, in beautiful meeting houses, through schools and hospitals, and in many other ways that are appealing to the masses. Because they have wide acceptance, they are deemed to be the truth.

On the other hand, congregations of the Lord's church are usually small. We have only a few preachers who are preaching the whole truth, and when we condemn error and ask that people return to the Bible for God's will, we are often rejected, criticized and portrayed as a little group that thinks it is the only group going to Heaven. Sometimes, even weaker brethren succumb to these criticisms and rejections by giving up and joining the opposition. This is sad, indeed, since the majority accepting a thing does not make it right. Christ Himself said, ***"Enter by the narrow gate; for wide is the gate and broad is the way that leads to destruction, and there are many who go in by it. Because narrow is the gate and difficult is the way which leads to life, and there are few who find it"*** (Matthew 7:13,14). Was our Lord in the minority or in the majority?

We must remember that the Lord's Word is Truth (John 17:17) and that only the truth makes us free (John 8:32). Christ also said, ***"I am the way, the truth, and the life; no one comes to the Father but by me."*** (John 14:6). Finally, He said that if we reject Him and His word, we have one that will judge us in the last day (John 12:48).

Keep in mind that even though the majority may believe and practice something, that does not make it right. Don't follow men and their teachings, since there is the great likelihood that they are wrong. **Hear the Word of the Lord, believe it and obey it, and only then will you be right.** Remember that God's way is right even though all may be against it. Do it God's way if you want to be saved eternally. ✞

# యెహోవా అను నామము యొక్క ప్రాముఖ్యత

# (The Significance of Name Jehovah)

*- Bob Prichard*



పేరు ప్రాముఖ్యము! పేరు లేకుండా దేనినైనా, ఎవరినైనా గుర్తించుట కష్టము. బైబిలులో దేవుని గూర్చియున్న పేరులు ఆయన యొక్క తత్వాన్ని, శక్తిని మనకు వర్ణిస్తాయి. "యెహోవా" అను పదము తరుచు మనకు లేఖనాల్లో కనబడుచు యుంటాది. 'యెహోవా' అనుటకు బదులు ప్రభువు అని కూడా తరుచు లేఖనాల్లో మనకు కనడును. యెహోవా అనగా నిత్యుడు అని యర్థము. ఆయన మార్పులేనివాడు, నిన్న, నేడు నిరంతరము ఒకేరీతిగ యున్నవాడు. ఆయన ఎల్లవేళలాయున్నవాడు. నిత్యము ఉండువాడు. మండుచున్న పొదలో నుండి దేవుడు మోషేకు ప్రత్యక్షమైనప్పుడు అతడాయన పేరేమని యడిగాడు. "అందుకు దేవుడు నేను ఉన్నవాడను అనువాడనై యున్నాని మోషేతో చెప్పెను" (నిర్గమ 3:14). ఆయన స్వయం సంభూతుడైన యెహోవా.

హెబ్రీయులు ఒక ప్రత్యేక నామమును బట్టి దేవుని గుర్తించేవారు. అది హెబ్రీ బాషలో యున్న నాలుగు అక్షరములతో కూడి యున్నది దీనిని టెట్రా అని యందురు. టెట్రా నాలుగు గ్రమేషన్ అనగా అక్షరములు. ఆయన

పరిశుద్ధ నామమును ఉచ్చరించడానికి యూదులు ఎంత భయపడేవారంటే, బైబిలులో అది కనబడేసరికి అదోనై అనగా ప్రభువు అని ఆ పదమును పలికేవారు. అందువలన యెహోవా దేవుని అసలైన నామమును పలుకుట ఎట్లో ప్రజలకు తెలియదు. బైబిలు పండితులు 'యావే' అనునది సరియైన పదమని అంటారు. అది అట్లుండగా యెహోవా అను పదము 16వ శతాబ్దమునుండి వాడుకలోనికి వచ్చింది.

దేవుని యెడల గౌరవము, భయ భక్తులను గూర్చి బైబిలు వక్కాణించు చున్నది. దేవుని నామమును గూర్చి గౌరవము భయము ప్రాముఖ్యము. "యెహోవా నామము బలమైన దుర్గము. నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును" అని సోలోమోను చెప్పాడు (సామెతలు 18:10) " ఆయన తన ప్రజలకు విమోచనము కలుగజేయు వాడు. తన నిబంధనలు ఆయన నిత్యముగా ఉండ నిర్ణయించువాడు. "ఆయన నామము పరిశుద్ధమైనది. పూజింపదగినది" యని కీర్తనకారుడు తెలియజేసాడు (కీర్తన 111:9) దేవు డొక్కడే పూజింపదగినవాడు మానవుడు కాదు.

మహాఘనుడును, మహోన్నతు డును, పరిశుద్ధుడును నిత్య నివాసి యునైనవాడు ఈలాగు సెలవిచ్చు చున్నాడు. నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములలో నివసించువాడను. అయినను వినయము గల వారి ప్రాణమును ఉజ్జీవింప చేయుటకును, నలిగిన వారి ప్రాణమును ఉజ్జీవింప జేయుటకును, వినయము గలవారి యొద్దను దీన మనస్సుగలవారి యొద్దను నివసించుచున్నాను" అని ఆయన యెషయా ద్వారా పలికారు (యెషయా 57:15) యేసు తన శిష్యులకిట్లు బోధించారు. "కాబట్టి మీరీలాగు ప్రార్ధన చేయుడి: పరలోకమందున్న మా తండ్రీ నీ నామము పరిశుద్ధపరచబడును గాక..." (మత్తయి 6:9).

పది యాజ్ఞలలో మూడవది ఇట్లు హెచ్చరిక చేసింది. "నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా ఉచ్చ రింపకూడదు. యెహోవా తన నామ మును వ్యర్థముగా నుచ్చరించు వానిని నిర్దోషిగా ఎంచడు" (నిర్గమ 20:7). యిది పాత నిబంధనలోని ఆజ్ఞయే అయినను, దేవుని నామమును గౌరవించుట మనకును చాలా ముఖ్యమే. అపో, పౌలు ఇట్లు చెప్పాడు : "దేవుని నామమును ఆయన బోధయు దూషింప బడకుండునట్లు దాసత్వమను కాడి క్రింద ఉన్నవారందరును తమ యజమానులు పూర్ణమైన ఘనతకు పాత్రులని యెంచవలెను." (1 తిమోతి 6:1)

**బాబ్ ప్రిచర్డ్**

# దేవుడు మన తండ్రి

## (God is our Father)

***- LoyMitchell***



### దేవుడుఎట్టి రీతిగా మన తండ్రి యవుతారు?

**పరిచయము :**

1. యేసు నేర్పిన మాదిరి ప్రార్ధనలో దేవుని యొక్క ముఖచిత్రమును మనము గ్రహించుకొనవచ్చును (మత్తయి 6:9-13).
2. మానవమాత్రులైన మనము దేవుని వర్ణించుటకు, ఆయనతో గల సంబంధమును వర్ణించుటకు బైబిలులో అనేక రీతులుగా మనకు తెలియజేయ బడినది.
3. సర్వసంగ్రహముగా దేవుని వర్ణించుటకు యేసు ఒకే ఒక్క పదజాలమును వినియోగించలేదు. గాని ఆయన తత్వాన్ని మనం గ్రహించులాగున దేవుని ఆయన మనకు బయలుపర్చారు.
4. కుటుంబములోని సంబంధమును

వర్ణించు పదమును ఆయన మన కొరకు వినియోగించారు. అదే దేవుడు మన తండ్రియను భావము.

- సార్వజనిక భావముతో దేవుడు మనకు తండ్రియగుదురు అని ఆయన ఉద్దేశ్యమా?
- దేవుడు సర్వమానవాళిని సృజించారు (అపొ.కా. 17:28).
- క్రీస్తు యొక్క బోధలలోను, క్రొత్త నిబంధన యంతటిలోను దేవుడు మన తండ్రియను మాటలో ఆయనకును ఆయన బిడ్డలకును మధ్య యున్న ఆత్మీయ సంబంధము తెలియబడుచున్నది.
- మనం ఆయన యొక్క ఆత్మీయ బిడ్డలము (గలతీ 3:26, 27).
- యేసు బయలుపరచుచున్న దేవుడే నిజమైన దేవుడు.
- ఆయనే రక్షించు దేవుడు.
- ఆయన మనందరి కొరకు ఉన్నత ఉద్దేశ్యము గలవాడు.


## దేవుడు మన తండ్రియనుటలోని భావమేమిటి?

ఎ. అనగా ఆయనతో మనకు మనతో ఆయనకు సంబంధమున్నది.

- క్రొత్తగా జన్మించిన శిశువుకు తల్లి దండ్రుల వలె మొదట కనబడక పోవచ్చును. గాని ఆ బిడ్డ పెరుగు చుండగా ప్రతివారు వానిని గుర్తు పట్టవచ్చును.
- నేను దేవుని బిడ్డయైన యెడల, దేవుని పోలిక నాలో యుండాలి.
- నేను దేవుని బిడ్డనైతే ఆయన వలె ఆలోచించాలి.
- నేను నా శత్రువులను ప్రేమించాలి (మత్తయి 5:43-48).

**బి. తండ్రి యనగా బాధ్యత వహించుట**

- సంతానము కలిగినప్పుడు బాధ్యతను స్వీకరిస్తావు.
- దేవుడు నిన్ను తన కుటుంబము లోనికి పిలిచినప్పుడు అనాధవలె విడిచిపెట్టడు.
- ఆయన నా ఆత్మీయ అవుసరము లన్నియు తీర్చును. తద్వారా నిత్యము ఆయనతో ఉండవీలగును (1యోహాను 2:25).
- ఆయన నా బలహీనతలన్ని ఎరుగును గనుక నన్ను బల పరచును (హెబ్రీ 4:16).
- ఆయన ప్రేమను లోకమంతా చాటు బాధ్యతను ఆయన మన కప్పగించారు.
- ఆయన తన కుటుంబాన్ని ఉన్నత మార్గములో నడిపించును (2 పేతురు 1:10; రోమా 6:23).



**సి. దేవుడు మన తండ్రియనగా ఆయన క్రమశిక్షణలో మనం నడవాలియని అర్థము.**

- మనము బాప్తిస్మము పొందుట ద్వారా దేవుని చిత్తానికి లోబడితిమి గనుక, ఆయన కుటంబ సభ్యుల మైతిమి. ఆయన మన ఆత్మల తండ్రి అయ్యారు.
- క్రమశిక్షణ దేవుడు అమలు పరచు నని బైబిలు బోధించుచున్నది (హెబీ12:6–11).
- మన శారీరక తండ్రులు క్రమశిక్షణ అమలు చేయడంలో పొరబాట్లు చేస్తారు గాని అనంత జ్ఞానియైన తండ్రియైన దేవుడు పొరబాట్లు చేయరు.
- ఆయన వాక్యము ద్వారా మనలను క్రమశిక్షణలో యుంచుచున్నారు. (కీర్తన 119:105).
- మన అహంకారమును బట్టి సర్వ సమృద్ధిగల వారమని తలంచు చున్నపుడు దేవుడు నిజమైన తండ్రి గనుక మనలను శిక్షించును.
- దేవుడు మనందరినీ నిత్యజీవము కొరకై సిద్ధపరచు చున్నారు.

**ముగింపు :**

దేవుడు మన పరలోకపు తండ్రి! మన భౌతిక తలిదండ్రులు గతించి పోదురుగాని తండ్రియైన దేవుడు నిత్యుడు (యెష 57:15).

ఈ లోకంలోనే ఆయనను మన తండ్రిగా చేసికోలేకపోతే పరలోకములో ఆయన మన తండ్రి యగునా?


మరణద్వారములను మనం సమీపించినప్పుడు, ఆయన బిడ్డల వలె మనలను స్వాగతించునా!

**–లోయ్ మిట్చెల్**

# నీ నోటిని చేసివాడెవరు?

## (Who made your Mouth?)

*- Robert Lupo*



మండుచున్న పొద యొద్ద మోషేతో దేవుడు "నీ నోటిని చేసిన వాడెవడు?" యని ప్రశ్నించారు. (నిర్గమ 4:11). ఫరో యెదుటికి వెళ్ళి దేవుని తరపున, ప్రజల తరపున మాట్లాడమని దేవుడు మోషేకు ఆజ్ఞాపించారు. (నిర్గమ 3:10-11, 13-18). తానాపని చేయలేనని మోషే సాకులు చెప్పసాగాడు (4:10). తదుపరి వచనాలను చదివితే మానవునికి నోరిచ్చిన వాడు దేవుడే గనుక, మోషే తన నోటిద్వారా యేమి చేయగలడో దేవునికి ఎరుకే. తదుపరి బైబిలు చరిత్రను బట్టి మోషే గొప్ప నాయకుడయ్యాడు. దేవుని ప్రజలతోను ఫరోతోను అతడు తరుచు మాట్లాడుతాడు.

దేవుడు సృజించిన నోటిని గూర్చి కొన్ని ఆత్మీయ సూత్రములను ఇప్పుడు పరిశీలించుదము.

## దేవుని కొరకు ఉపయోగపడే శక్తి

మానవుని అతని నోటిని అనేక గొప్ప సంగతులను సాధించునట్లు దేవుడు సృజించారు. దేవుడు మనల నుండి కోరేది అదియే. మన నోటిని మంచి కొరకు దిగువ రీతులుగా వినియోగించ గలము.

సువార్త బోధించడానికి, ఉపదేశించ డానికి (2తిమో2:2), ప్రేమ గలిగి సత్యమును చెప్పుటకు (ఎఫెసీ 4:15), సహజముగా అబద్దమును సత్యమును చెప్పుటకు (ఎఫెసీ 4:25), మనలో యున్న నిరీక్షణను గూర్చి అడుగువానికి సాత్వికముతోను, ఓర్పుతోను, జవాబి చ్చుటకు (1పేతురు 3:15). దీనివలె కొలస్స 4:6లో ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తర మియ్యవలెనో మీరు తెలిసి కొనుకై మీ సంభాషణ ఉప్పు వేసినట్లు ఎల్లప్పుడు రుచిగలది గాను, కృపా సహితము గాను ఉండనీయుడి యని చెప్పబడినది.

అక్రమముగా నడుచుకొను వానికి బుద్ధిచెప్పవచ్చును. ధైర్యము చెడినవారికి ధైర్యము చెప్పవచ్చును. బలహీనులకు ఊతమియ్యవచ్చును (1 థెస్స 5:14). మరల 2 తిమోతి 4:2లో చెప్పబడినట్లు ఖండించుటకు, గద్దించుటకు, బుద్ధిచెప్పు టకు మన నోటిని వినియోగించగలము (2తిమో 4:2). మన నోటిని మంచి పనులకు ఉపయోగించుకొను సందర్భ ములు యివి.

## మన నోటిని దుర్ప్రయోజనము చేసికొనవచ్చును.

తాను అనకూడని మాటలనాడుట వలన మానవుడు తరుచు దేవుని నిరుత్సాహపరుచుదురు. కొందరు తమ నోటిని వినియోగించే విధానము చూస్తే దేవుడు కాదుగాని సాతానుడే వారి నోటిని చేసినట్లు గర్తించగలము! యేసు ప్రభువు ఇట్లు చెప్పారు: “సర్ప సంతానమూ మీరు చెడ్డవారైయుండియు ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయమందు నిండి యుండు దానిని బట్టి నోరు మాట లాడును గదా. సజ్జనుడు తన మంచి ధననిధిలో నుండి సద్విషయములను తెచ్చును. దుర్జనుడు తన చెడ్డ ధననిధిలో నుండి సద్విషయములను తెచ్చును. నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శదినమున లెక్కచెప్ప వలసి యుండును. నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పు నొందుదువు, నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొందుదువు” (మత్తయి 12:34-36).

## ఈ ప్రాముఖ్య బోధ నుండి దిగువ సంగతులు గమనించుము:

మనమెవరి సంతానమో మన సంభాషణ బయలుపరచును. దేవుని సంతానమా? లేక సాతాను సంతానమా? (సర్ప సంతానమా?) సర్పములు విష

పూరితములు, క్రూరమైన జంతువులు మరియు మరణకరమైనవి. కొందరు తమ తండ్రియైన సాతాను సంతానము (యోహాను 8:44). గనుక చెడ్డ మాటలు పలుకు ప్రతీవాడును అట్లేయుండును. యాకోబు 3:8 చూడుము.

మన సంభాషణ మంచి హృదయము నుండిగాని చెడ్డ హృదయము నుండిగాని వచ్చుచున్నదో లేదో తెలియజేయును. గనుక మనుష్యుడు మంచివాడో చెడ్డవాడో తన నోటి సంభాషణ గుర్తు చేయును.

మనుష్యుడు తన సంభాషణను గూర్చి ఒకానొక దినమందు లెక్క చెప్పవలసియుండును. పనికిమాలిన ప్రతీమాట, ప్రతీ నిష్ఠూరము, ప్రతీ దుర్భాష, ప్రతీ అశ్లీల హాస్యపదము, ప్రతీ అబద్ధము, ప్రతీ విమర్శ తీర్పు దినమందు మరల వినిపించబడును. లెక్క చెప్పవలసి యుండును. ఆరోజు ప్రతివాడు తన్ను గూర్చి లెక్క చెప్పుకోవలసి యుండును.

మనము పలుకు మాటలు మనలను రక్షింపగలవు లేదా శిక్షింపగలవు. యేసు ప్రభువు యొక్క నామమును ఒప్పుకొనుట ద్వారా మన మాటలు మనలను రక్షించగలవు. లేదా మనము పలుకు వ్యర్ధమైన మాటలవలన మనలను శిక్షించగలవు.

అబద్ధము లాడుటవలన మనము నశించగలము (ప్రక 21:8)

**కోపపు మాటలు శిక్షిస్తాయి:** "నేను మీతో చెప్పునదేమనగా తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును. తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును, ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును" (మత్తయి 5:22).

అబద్ధ సిద్ధాంతమును బోధించుట ద్వారా (మత్తయి 15:13; 1 తిమోతి 1:10). రోమా 16:17-18 ఇట్లు చెప్పబడుచున్నది. "సహోదరులారా మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను, ఆటంకములను కలుగ జేయు వారిని కనిపెట్టు యుండుడని మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను. వారిలో నుండి తొలగిపోవుడి. అట్టి వారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే దాసులు. వారు ఇంపైన మాటల వలనను ఇచ్చకముల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు".

కొండెగాండ్రు, హింసకులు, అపవాదకులు, బింకములాడువారు, చెడ్డవాటిని కల్పించువారు మొదలగు వారందరినీ బైబిలు ఖండించుచున్నది. (రోమా 1:29-32; గలతి 5:15)

దుర్భాషలు, సిగ్గుమాలిన సంభాషణ మొదలగునవి ఖండింపబడినవి (ఎఫెసీ 4:29,31; 5:3-4, కొలస్స 3:8)

## భాషను గూర్చి దేవునినే నేర్పించనీయుము

దేవుడు మోషేతో ఇట్లన్నారు: “కాబట్టి వెళ్లుము, నేను నీ నోటికి తోడైయుండి నీవు ఏమి పలుకవలసినది నీకు బోధించెదనని అతనితో చెప్పెను” (నిర్గమ 4:12). దేవుడు వాక్పూర్వక ప్రేరణననుగ్రహించెనని మనము ఒప్పుకొందుము. ఈ వనచము యొక్క కేంద్రము మోషే అయ్యున్నాడు.(నిర్గమ 4:2–15), అయితే నేడు దేవుని యొద్దనుండి నేరుగా ఎవనికీ ఏవిధమైన బయల్పాటు లేదు. గాని మనము తెలిసికొన వలసినదంతా ఆయన మనకు బోధించారు. మన సంభాషణ ఎట్లుండాలో ఆయన లిఖితపూర్వక గ్రంథము మనకు నేడు బోధించుచున్నది.

మనమేమీ పలకాలో, ఏమి పలుక కూడదో దేవుడే మనకు నేర్పించుచునట్లు అంగీకరించాలి. ఇంత వరకు మనము చూచిన వచనములన్ని మరల చదవాలి. మరికొన్ని దిగువ నీయబడినవి.

“నేను నిన్ను కీర్తించునప్పుడు నా పెదవులును, నీవు విమోచించిన నా ప్రాణమును నిన్ను గూర్చి ఉత్సాహ ధ్వని చేయును. నాకు కీడు చేయ జూచువారు సిగ్గుపడియున్నారు. వారు అవమానము పొందియున్నారు. కాగా నా నాలుక దినమెల్ల నీ కీర్తిని వర్ణించును” (కీర్తన 71:23–24)

“యెహోవా చేసిన కార్యములను పూర్వము జరిగిన ఆశ్చర్య కార్యములను నేను మనస్సునకు తెచ్చుకొందును. నీ కార్యమంతయు నేను ధ్యానించు కొందును. నీ క్రియలను నేను ధ్యానించు కొందును” (కీర్తన 77:11–12).

యెహోవాకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి. ఆయన నామమును ప్రకటన చేయుడి. జనములలో ఆయన కార్యము లను తెలియజేయుడి. ఆయన గూర్చి పాడుడి. ఆయనను కీర్తించుడి ఆయన ఆశ్చర్య కార్యము లన్నిటిని గూర్చి సంభాషణ చేయుడి” (కీర్తన 105:1–2).

“యెహోవా నీ క్రియలన్నియు నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నవి. నీ భక్తులు నిన్ను స్తుతించుదురు. ఆయన రాజ్య మహోన్నత ప్రభావమును, ఆయన బలమును నరులకు తెలియజేయుటకై నీ భక్తులు నీ రాజ్య ప్రభావమును గూర్చి చెప్పుకొందురు. నీ కార్యములను గూర్చి పలుకుదురు” (కీర్తన 145:11–12)

“సరిగా ప్రత్యుత్తరమిచ్చిన వానికి దానివలన సంతోషము పుట్టును. సమయోచితమైన మాట ఎంత మనోహరము!” (సామెతలు 15:23).

“విస్తారమైన మాటలలో దోష ముండక మానదు. తన పెదవులను మూసుకొనువాడు బుద్ధిమంతుడు” (సామె 10:19).



కపటము కల్పించు చున్నది. నీవు కూర్చుండి నీ సహోదరుని మీద కొండెములు చెప్పు చున్నావు. నీ తల్లి కుమారుని మీద అపనింద మోపుచున్నావు. ఇట్టి పనులు నీవు చేసినను నేను మౌనినైయుంటిని, అందుకు నేను కేవలము నీవంటి వాడనని నీవను కొంటివి. అయితే నీ కన్నుల యెదుట ఈ సంగతులను నేను వరుసగా ఉంచి నిన్ను గద్దించెదను. దేవుని మరచువారలారా, దీని యోచించుడి, లేని యెడల నేను మిమ్మును చీల్చివేయుదును. తప్పించు వాడెవడును లేకపోవును. స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమ పరచు చున్నాడు. నేను వానికి దేవుని రక్షణ కనపరచునట్లు వాడు మార్గము సిద్ధ పరచుకొనెను."

ఇంకా సామెతలు 15:28; 20:15; 21:23; 24:26; 25:1, 25:15; తీతు 2:7-8కూడా చదువుము.

## చివరి హెచ్చరిక

కీర్తన 50:16-23 ఇట్లు చెప్పు చున్నది. "భక్తి హీనులతో దేవుడు ఇట్లు సెలవిచ్చుచున్నారు. నా కట్టడులు వివరించుటకు నీకేమి పని? నా నిబంధనలు నీ నోట నుంచెదవేమి? దిద్దుబాటు నీకు అసహ్యము గదా. నీవు నా మాటలను వెనుకకు త్రోసివేసెదవు. నీవు దొంగను చూచినప్పుడు వానితో ఏకీభవించెదవు. వ్యభిచారులతో నీవు సాంగత్యము చేసెదవు. కీడు చేయవలెనని నీవు నీ నోరు తెరచుచున్నావు. నీ నాలుక

అవినీతిపరుల నోట తన వాక్యముండవలెనని దేవుడు కోరలేదు. క్రైస్తవుడనని చెప్పుకొనుచు దేవుని వాక్యమునకు విరుద్ధముగా ప్రవర్తింపకూడదు. నీ నోరు చేసినదెవరు? ఆయన చిత్తమును బట్టి పలుకు, ప్రవర్తించు.

**– రోబర్ట్ లూపో**

# యేసుక్రీస్తు దేవుడు - మానవుడు!

# (Jesus Christ God and Man!)

*- Joshua Gootam*



## పరిచయము

యేసుక్రీస్తు సిలువ పై మరణించక 24 గంటలు ముందు తన శిష్యులతో, ‘‘మీ హృదయమును కలవరపడ నియ్యకుడి; దేవుని యందు విశ్వాస ముంచు చున్నారు, నాయందును విశ్వాస ముంచుడి’’ యని హెచ్చరించారు (యోహాను 14:1). దేవునితో సమాను

నిగా ఇక్కడ తన్నుగూర్చి ప్రస్తావించారు.

అయితే యేసు ఎవరు? ఆయన దేవుడా? లేక మానవుడా? లేక దైవ మానవుడా? యేసు ఈ లోకమందున్న ప్పుడు తనను గూర్చి తాను మనుష్య కుమారుడు అని చెప్పుకొనేవారు (మత్తయి 16:13; 12:32; 16:21; 16:28; 20:28). మనుష్యులైతే నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువు అని ఒప్పు కొనేవారు (మత్తయి 16:16; రోమా 10:9,10; యోహాను 11:27). భూమి మీదనున్నప్పుడు ఆయన నూటికి నూరుపాళ్లు దేవుడు; నూటికి నూరు పాళ్ళు మానవుడు! He was the very God and the very man while on earth!. అది ఆయన కొక్కరికే సాధ్యము.

## ఆది నుండియు యేసు దేవుడై యున్నారు :

దైవత్వములో ముగ్గురు ప్రత్యేక మైన మూర్తులున్నారని బైబిలు బోధించు చున్నది. దేవుడొక్కడే, అయినను ఆయన ముగ్గురు మూర్తులై యున్నారు. అందుకే ఆయనను త్రియేకుడని మనం ఎరుగుదుము I John 5:7, KJV, NIV etc) "There are three that bear record in Heaven, the Father, the Word and the Holy Ghost and these three are one". అత్యంత – ప్రాముఖ్యమైన ఈ వచనము తెలుగు లోనికి అనువదించబడలేదు. దైవత్వము లోని ముగ్గురు మూర్తులను గూర్చి ఇక్కడ చెప్పబడి యున్నది. వారు తండ్రి, వాక్యము (యేసుక్రీస్తు) పరిశు ద్ధాత్ముడు. ఈ ముగ్గురు ఒకే దేవునిలో – యున్న ప్రత్యేక వ్యక్తులు. ఈ ముగ్గురు అన్నింటిలోను ఐక్యత (ఏకత్వము) కలిగి యున్నారు. ఒండొరులతో సమానత్వము గలవారై యున్నారు. .

ఈ ముగ్గురిలోను తండ్రియైన దేవుడు వాక్యమైయున్న దేవుని ద్వారా ఈ విశ్వముతో మాటలాడును. వాక్యమై యున్న దేవుడే యేసుక్రీస్తు (యోహాను 1:1). “ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా ఆయన మనతో మాటలాడెను” (హెబ్రీ 1:2).

ఆ కుమారుడు “దేవుని మహిమ యొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యున్నవాడు” (హెబ్రీ 1:3). He is the express image of God అని ఇంగ్లీషులో వ్రాయం బడియున్నది. అంటే ఆయనే దేవుడని దాని భావము. సరిగదా దైవత్వములోని ముగ్గురు మూర్తుల లోను, ఆయన (కుమారుని) ద్వారా ప్రపంచములను నిర్మించెను (హెబ్రీ 1:2,3). మరియు సృష్టింపబడిన ప్రతీది యేసుక్రీస్తుచే సృష్టింపబడెను. “సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు” (యోహాను 1:2,3). “ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది

సంభూతు డై యున్నాడు. ఏలయనగా ఆకాశ మందున్నవియు, భూమి యందున్నవియు దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవి గాని సర్వమును ఆయన యందు సృజింపబడెను. సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింప బడెను. ఆయన అన్నిటికంటే ముందున్న వాడు, ఆయనే సమస్తమునకు ఆధార భూతుడు" (కొలస్స 1:15,17).

## పాతనిబంధనలో యున్న దేవుడు యేసుక్రీస్తు :

కొందరు తండ్రియైన దేవుడే యెహోవా అని తలంచుదురు. గాని ఆ పదము యేసుక్రీస్తుకు, పరిశుద్ధాత్మ కును వర్తించును. యెహోవా వాక్కు (అనగా యేసుక్రీస్తు), యెహోవా ఆత్మ – (అనగా పరిశుద్ధాత్మ) అను మాటలు పాతనిబంధనలో చదువుదుము.

హెబ్రీ భాషలో యొద్ హే వా హే (YHWH) అను నాలుగు అక్షరములు దేవుని నామమును తెలియజేయు చున్నవి. వాటియొక్క అసలైన ఉచ్ఛరణ ఎవనికీ తెలియదు. ఆ నామమును పలుకుటకు యూదులు భయపడి ఆయనను ఆదోనై అని పలికేవారు, అనగా ప్రభువు అనియర్థము.

హెబ్రీ భాషలో ప్రతి అక్షరము నకు లోతైన భావములు ఇమిడి యున్నవి. యొద్ హే అంటే ఆయన చేతులు చూడు (బయలు పరుచు చున్నవి) వా హే అంటే ఆయన మేకులు చూడు (బయలు పరచు చున్నవి) యని అర్థము. తన చేతులలో మేకులు కొట్టబడిన దేవుడే (యెహోవా యే) యేసుక్రీస్తు!

యేసుక్రీస్తే అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, మోషేల దేవుడు. ఆయన సర్వశక్తిగల దేవుడని వారికి ఎరుక. "నేను సర్వశక్తిగల దేవుడను పేరున అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు ప్రత్యక్షమైతిని కాని యెహోవా అనునామమున వారికి తెలియబడలేదు" అని ఆయన మోషేకు తెలియజేసెను (నిర్గమ 6:2,3).

## యేసు మొదటివాడును, కడపటి వాడునైన యెహోవా :

"ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా, వారి విమోచకుడునైన సైన్యముల కధిపతియైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నేను మొదటివాడను, కడపటివాడను. నేను తప్ప ఏ దేవుడును లేడు'' (యెషయా 44:6). అయితే ప్రకటన 1:8లో యేసుక్రీస్తు "అల్ఫాయు ఓమేగయు నేనే; వర్తమాన భూతభవిష్య త్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధి కారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చు చు న్నాడు". మరియు "నేను మొదటివాడను, కడపటివాడను, జీవించువాడను. మృతుడనైతిని గాని ఇదిగో యుగ యుగములు సజీవుడనై యున్నాను'' అని ప్రకటన 1:18లో

యేసుప్రభువు చెప్పుచున్నారు. గనుక యెహోవాయే యేసుక్రీస్తు!

యెషయా 45:22, 23లో "భూదిగంతముల నివాసులారా నావైపు చూచి రక్షణ పొందుడి. దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు. నా యెదుట ప్రతి మోకాలు వంగుననియు ప్రతి నాలుకయు నాతోడని ప్రమాణము చేయుననియు నేను నా పేరట ప్రమాణము చేసియున్నాను. నీతి గల నా నోటిమాట బయలుదేరి యున్నది. అది వ్యర్థము కానేరదు" అని ఆయన చెప్పి యున్నారు. అయితే యేసుక్రీస్తు "దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని యెంచు కొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా, అనగా సిలువ మరణ పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను. అందు చేతను పరలోకమందున్న వారిలో గాని, భూమి మీద ఉన్నవారిలోగాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగు నట్లును, ప్రతివాని నాలుకయు తండ్రి యైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొను నట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామము నకు పై నామమును ఆయ నకు అనుగ్రహించెను" అని ఫిలిప్పీ 2:6–11లో వ్రాయబడి యున్నది.

ఈ లేఖనమును చదివిన తరువాత యేసుదేవుడు కాదని, దైవ సమానుడు కాదని మూర్ఖులు మాత్రమే వాదించు దురు. ఆయన మానవా వతారియై ఈలోకమునకు వచ్చే నిర్ణయము జగత్తుపునాది వేయబడక మునుపే దైవత్వములో యున్న ముగ్గురు మూర్తులు ఏకమై గైకొనిరి (ఎఫెసీ 1:6, 7). యేసు మానవా వతారియై యున్నప్పుడు తన దైవత్వాన్ని ఏమాత్రమును కోల్పోలేదు. అందు నిమిత్తమై ఆయన పంపబడిన వాడు గనుక దైవసమానుడు కాదనుట లేఖన విరుద్ధమే.

మరల యెషయా 40:3లో "ఆలకించుడి అడవిలో ఒకడు ప్రకటిం చుచున్నాడు. ఎట్లనగా అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి, ఎడారిలో మా దేవునికి రాజమార్గము సరాళము చేయుడి." యని ప్రవచింప బడెను. దాని నెరవేర్పుగా "ఆ దినముల యందు బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి పరలోకరాజ్యము సమీపించియున్నది. మారు మనస్సు పొందుడియని యూదయ అరణ్యము లో ప్రకటించు చుండెను. ప్రభువు మార్గము సిద్ధపరచుడి ఆయన త్రోవలు సరాళము చేయుడని అరణ్యములో కేక వేయు నొకని శబ్దము అని ప్రవక్తయైన యెషయా ద్వారా

చెప్పబడిన వాడితడే" యని పరిశుద్ధా త్ముడు మనకు తెలియజేయుచున్నారు (మత్తయి 3:1-3). ఏ దేవుడైన యెహోవాకు మార్గము సరాళము చేయుటకు యోహాను వచ్చెనో ఆ దేవుడే యేసుక్రీస్తు!

పాతనిబంధన నిండా ఇటు వంటి లేఖనములు మనము చూడ వచ్చును. నిజానికి పాతనిబంధన అంతటిలోను నూటికి 95పాళ్లు దేవుడై న యేసుక్రీస్తును గూర్చియే వ్రాయ బడెను. ఆదిమ హెబ్రీ భాషలో యున్న బైబిలులో మొదటి మాటయే కుమారుని తో ఆరంభ మాయెను. అది బర్ ఆషేత్ బరా ఎలోహిమ్ (అనగా ఆదియందు దేవుడు). అందులో బర్ అను మాటకు కుమారుడు అని అర్థము.

## పాత నిబంధనలో దేవుని ప్రత్యక్షతలు

వివిధ సందర్భాలలో దేవుడు ప్రజ లకు ప్రత్యక్షమాయెను. ఆయన దేవుని దూతవలె, మానవ రూపములో కొందరికి ప్రత్యక్షమాయెను. గనుక ఆయనను చూచినను, ఆయనతో సంభాషించినను వారు బ్రదుకగలిగిరి. మండుచున్న పొదలో నుండి ఆయన మోషేకు ప్రత్యక్షమై I am that I am (అనగా ఉ ండునను వాడనై యున్నానని) తన నామమును మోషేకు తెలియజేసెను (నిర్గమ 3:1-14). .

యాకోబు ఒక రాత్రి అంతయు నరునివలె యున్న దేవునిదూతతో పోరాడి గెలిచెను. యాకోబు "నీవునన్ను ఆశీర్వదించితేనే గాని నిన్ను పోనియ్య ననెను". ఆ దూత "నీవు దేవునితోను మనుష్యులతోను పోరాడి గెలిచితివి గనుక ఇకమీదట నీ పేరు ఇశ్రాయేలు గాని యాకోబు అనబడదని చెప్పెను. అప్పుడు యాకోబు నీ పేరు దయచేసి తెలుపు మనెను. అందుకాయన నీవు ఎందునిమిత్తము నా పేరు అడిగితివని (లామ్ జా కిషాల్ ఇష్మీ) చెప్పి అతని అక్కడ ఆశీర్వదించెను (ఆది. కా. 32:22-30). "యాకోబు నేను ముఖాముఖిగా దేవుని చూచితిని అయినను నా ప్రాణము దక్కినదని ఆ స్థలమునకు పెనూయేలు (దేవుని ముఖము) అని పేరు పెట్టెను (ఆది. కా. 32:30). ఇక్కడ యాకోబు దేవుని తోను - మానవునితోను పోరాడిన వ్యక్తి యే యేసుక్రీస్తు. నేను ఎలోహిమ్ ను (దేవుని) ముఖాముఖిగా చూచితినని అతడు చెప్పెను.

న్యాయాధిపతులు 13:1-22 లో మనోహయును అతని భార్యయు యెహోవా దూతను చూచిరి. అతడు వారికి కలుగబోవు కుమారుని గూర్చి సువార్త వినిపించెను. మనోహ ఆ దూతకు భోజనము సిద్ధపరచనుద్దేశిం చెను గాని "నీవు దహనబలి అర్పించ నుద్దేశించిన యెడల యెహోవాకు దానినర్పింపవలెనని

మనోహాతో చెప్పెను. అతడు యెహోవాదూత అని మనోహాకు తెలియలేదు. మనోహ నీ మాటలు నెరవేరిన తరువాత నేను నిన్ను సన్మానించునట్లు నీ పేరేమని యెహోవా దూతను అడుగగా యెహోవా దూత నీవేల నా పేరు అడుగు చున్నావు? (లామ్ జా కిషాల్ యిష్మి), అది చెప్ప శక్యము (It is wonderful) కాదనెను (న్యాయాధిపతులు 13:16-18).

"అంతట మనోహ నైవేద్యముగా నొక మేకపిల్లను తీసికొని యొక రాతి మీద యెహోవాకు అర్పించెను. మనోహయు అతని భార్యయు చూచు చుండగా ఆ దూత యొక ఆశ్చర్య కార్యము చేసెను. ఎట్లనగా జ్వాలలు బలిపీఠము నుండి ఆకాశమునకు లేచుచుండగా, యెహోవా దూత ఆ జ్వాలలలో పరమునకు ఆరోహణ మాయెను. మనోహయు అతని భార్యయు దానిని చూచి నేలకు సాగిలపడిరి. ఆయన యెహోవా దూతయని మనోహ తెలిసికొని మనము దేవుని చూచితిమి గనుక మనము నిశ్చయముగా చనిపోదుమని అతని భార్యతో అనగా అతని భార్య యెహోవా మనలను చంపగోరిన యెడల ఆయన దహన బలిని నైవైద్యమును మనచేత అంగీకరింపడు, ఇట్టి సంగతులను మనకు వినిపింపడని అతనితో చెప్పెను" (న్యాయా 13:19-25).

యెహోషువ కూడ దేవుని దూత వలె ప్రత్యక్షమైన యేసుక్రీస్తును చూచెను. ఆయనను ఆరాధించెను (యెహోషువ 5:13-15).

ఈ సందర్భములన్నిటిలోను యున్న వాడు సర్వశక్తిమంతుడైన యేసుక్రీస్తే. యుద్ధములు చేసి జయించిన వాడాయనే. ఇశ్రాయేలీయుల అరణ్యయాత్ర అంతటిలోను వారి వెంటయుండి, కాపాడి సంరక్షించినవాడు, వారిని వెంబడించిన బండ యేసుక్రీస్తే (1 కొరింథీ 10:4).

## భూమి మీద నున్నప్పుడు యేసు దేవుడై యుండెను

**ఆయన జన్మించిన విధాన మును బట్టి యేసు దేవుడై యున్నారు.** "ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహింప బడెను. ఆయన భుజము మీద రాజ్య భారముండును. ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరుపెట్టబడును" (యెషయా 9:16). "కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారునికని అతనికి ఇమ్మానుయేలు అను పేరు పెట్టును" (యెషయా 7:14). ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడైయున్నాడని అర్థము.

"యేసుక్రీస్తు జన్మ విధాన మెట్లనగా

ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాక మునుపు ఆమె పరిశు ద్ధాత్మ (దేవుని) వలన గర్భవతిగా ఉండెను. దేవుని దూత యోసేపునకు ప్రత్యక్షమై "ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ (దేవుని) వలన కలిగినది. ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు అని ప్రభువు తన ప్రవక్త ద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని యర్థము" (మత్తయి 1:18, 19; 1:20–23).

ఇక్కడ తండ్రియైన దేవుడు పరిశు ద్ధాత్మ దేవుని సహాయము వలన కుమారుడైన దేవుని కన్యయైన మరియ గర్భము ద్వారా ఈ లోకములో ఉద్భ వింపజేసెను. అందువలన ఆయన దేవుని కుమారుడనబడెను. తండ్రి ఎట్లు దేవుడో కుమారుడును అట్లే దేవుడు!

**తదుపరి తండ్రియైన దేవుడు యేసును గూర్చి యిచ్చిన సాక్ష్యమును బట్టి ఆయన దేవుడని మనమెరుగుదుము.** యేసు యోహాను చేత బాప్తిస్మము పొంది నీళ్లలో నుండి ఒడ్డునకు వచ్చినప్పుడు "ఇదిగో ఆకాశము తెరువబడెను, దేవుని ఆత్మ పావురము వలె తన మీదికి దిగి వచ్చుట చూచెను. మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నా నని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను" (మత్తయి 3:16, 17). ఇక్కడ తండ్రియైన దేవుని, పరిశుద్ధాత్మ దేవుని, దేవుడైన కుమారుని వేర్వేరుగా చూచుటయే గాక, తండ్రియైన దేవుని సాక్ష్యమును కూడ చూచు చున్నాము.

మరల యేసు రూపాంతరము పొందినప్పుడు, "ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను, ఈయన మాట వినుడియని" తండ్రియైన దేవుడు యేసును గూర్చి మరియొకసారి సాక్ష్య మిచ్చియున్నారు (మత్తయి 17:1–8). యేసు తండ్రియైన దేవుని కుమారుడని అనగా దేవుడని ఆయన ఒప్పుకొని యున్నారు.

**యేసు చేసిన అద్భుతములు ఆయన దేవుడని రుజువు చేయు చున్నవి.** ఆయన ప్రజల రోగములను అద్భుతరీతిగా బాగుచేసారు, వారిని పీడించుచున్న దయ్యములను వెళ్ల గొట్టారు. నిజానికి దయ్యములు సయితము ఆయన దేవుని కుమారుడని (అనగా దేవుడని) ఒప్పుకొన్నాయి. మరియు ఆయన చని పోయిన వారిని సయితము సజీవులుగా లేపారు. దేవుడొక్కడే జీవన ప్రదాత.

యేసు చనిపోయిన వారికి జీవముపోసి తాను ఈ లోకమందున్నప్పుడు దేవుడనని నిరూపించారు.

## యేసుప్రభువు సృష్టికర్తయైన దేవుడు :

"సమస్తమును ఆయన మూల ముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు" (యెహాను 1:2,3). మానవావతారియై యున్నను తాను సృష్టికర్తయని యేసు నిరూపించారు. ఐదురొట్టెలు, రెండు చిన్న చేపలతో 5000 మందికి అద్భుతముగా ఆహార మును సృజించారు (మత్తయి 14:14-21). మరియొకసారి ఏడు రొట్టెలు కొన్ని చిన్న చేపలతో 4000 మందికి అద్భుత రీతిగా ఆహారము సృజించియిచ్చారు (మత్తయి 15:32-39).

ఆయన సృష్టికర్త గనుక తాను సృజించిన సృష్టి ఆయనకు లోబడినది. ఆయన తుఫానును గద్దింపగా అది ఆయనకు లోబడి నిమ్మళమాయెను (మార్కు 4:35-41). ఆయన నీళ్ళ మీద నడిచి వెళ్ళెను (మత్తయి 14:22-33).

## యేసు జీవన ప్రదాతయైన దేవుడు :

మానవుడు హత్యచేసి ఒకని ప్రాణమును తీసికొనగలడు గాని పోయిన ప్రాణమును తిరిగి ఈయలేడు. దేవు డొక్కడే జీవము పోయు గలడు. చనిపోయిన వారిని తిరిగి బ్రతికించ గలడు. "ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను" (యోహాను 1:4).

చనిపోయిన వారిని యేసు తిరిగి బ్రదికించిన సందర్భములు కనీసము మూడు మనకు కనబడును. యాయీరు కుమార్తె అప్పుడే చనిపోగా యేసు ఆమెను తిరిగి బ్రతికించెను (లూకా 8:41-56). నాయీను విధవ రాలి కుమారుడు చనిపోయి కొన్ని గంటలై పాతి పెట్టుటకు అతని శవమును కొనిపోవుచుండగా పాడె మీదనున్న అతనికి యేసు తిరిగి జీవము పోసి బ్రదికించెను (లూకా 7:11-17). యేసు యొక్క మిత్రుడైన లాజరును చనిపోయి సమాధి చేయబడి, కుళ్ళు పట్టుచున్న నాలుగవ దినమున యేసు సమాధిలో నున్న లాజరును పేరు పెట్టి పిలువగా చనిపోయిన అతడు సజీవుడై తిరిగిలేచాడు (యోహాను 11:33-44).

అన్నిటికంటే ఆశ్చర్యమేమంటే యేసు చనిపోయి సమాధి చేయబడిన మూడవ దినమున తనకు తానే సజీవుడై తిరిగి లేచారు. మృతులలో నుండి తిరిగి లేచుట ద్వారా ఆయన దేవుడని, దేవుని కుమారుడని ప్రభావముతో నిరూపింప బడెను (రోమా 1:7).

## యేసు పరమవైద్యుడైన దేవుడు:

ఆయన ఒక్క మాట చెప్పి బాగుచేయ

లేని రోగమంటూ యేమీలేదు. ఆయన గ్రుడ్డి వారికి చూపునిచ్చారు, కుంటివారు నడువశక్తి నిచ్చారు. పక్షవాయువు గలవారిని, కుష్టురోగులను తక్షణమే బాగుచేసారు. దేవుడొక్కడే అట్లు చేయ గలరు. భూమి మీద వుండగా యేసు దేవుడైయున్నారు.

యేసు దయ్యములను వెళ్ల గొట్టారు. ఆయన దేవుడని వాటికి తెలుసు గనుక అవి ఆయన నామ మును ఒప్పుకొనుచు పీడించుచున్న ప్రజలను విడిచి పారి పోయాయి.

## యేసు చేసిన బోధల వలన - ఆయన దేవుడు అని రుజువగుచున్నది.

"బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయన యందే గుప్తములైయున్నవి". (కొలస్స 2:3). ఇహపరముల సంగతు లను స్వయముగా, ఎరిగిన వాని వలె ఆయన బోధించారు. ఆయన మాట్లాడినట్లు ఎవడును ఎన్నడును మాట్లాడలేదని ఆయన శత్రువులు సయితము ఒప్పుకొన్నారు (యోహాను 7:46). ఆయన బోధించుచుండగా సామాన్య మానవులు నిద్రాహారములు మాని దినముల కొలదీ తనివితీరా ఆస్వాదించేవారు. ఆయన కొండ మీద చేసిన ప్రసంగము కోట్లాది ప్రజలను ప్రభావితం చేసినది.

పరలోకాన్ని గూర్చి, నరకాన్ని గూర్చి స్వయముగా ఎరిగినవాని వలె ఆయన బోధించారు. పరలోకమును దేవుడు నరుల కొరకు సృజించితే (సామెతలు 8:30), నరకమును అపవాదికిని వాని దూతలకును సిద్ధము చేయబడెను. (మత్తయి 25:41). అది అగ్ని గంధక ములతో నిత్యము మండుగుండము. దానిలో పడవేయబడినవారు రాత్రింబ గళ్లు బాధింపబడుదురు (ప్రకటన 20:10). "ఎవని పేరైనను జీవగ్రంథ మందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయ బడును" (ప్రక 20:15). "నరకమున వాని పురుగుచావదు. అగ్ని ఆరదు" (మార్కు 9:48).

మానవులు మరణించిన తరువాత యేమి జరుగునో ఎవనికీ తెలియదు గాని యేసుప్రభువు ఒక్కరే దానిని స్వయముగా ఎరిగినట్లు ధనవంతుడు లాజరును గూర్చిన సందర్భములో మనకు వివరించారు. తాను జీవించి యుండగా ధనవంతుడు ప్రతిదినము బహుగా సుఖపడుచుండువాడు. లాజరు అను దరిద్రుడు కురుపులతో నిండినవాడై ధనవంతుని యింటి వాకిటపడియుండి అతని బల్లమీద నుండి పడు రొట్టె ముక్కలతో ఆకలి తీర్చుకొనగోరే వాడు. అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను. ఆ దరిద్రుడు చనిపోయి దేవ దూతల చేత పరదైసునకు కొనిపోబడెను. ధనవంతుడు కూడ చనిపోయి పాతాళ ములో అగ్ని జ్వాలలలో బాధపడు

చుండెను. చనిపోయిన తరువాత ఎవడుతన స్థితిని మార్చుకోలేడని యేసుప్రభువు బోధించారు (లూకా 16:19–31).

## పాపములేనివాడైన దేవుడు


యేసు జీవించిన పాపరహిత జీవితమును బట్టి ఆయన దేవుడు. "ఏ భేదమును లేదు అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమా 3:23). అయితే యేసు మానవునిగ జన్మించినను పాపము చేయని వాడుగా, పాపము లేనివాడుగా జీవించెను. నాలో పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును? అని ఆయన తన శత్రువు లను ఛాలెంజ్ చేసారు (యోహాను 8:46). ఆయన పాపము లేని దేవుడు గనుక భూమిమీద యున్నప్పుడు మానవుల పాపములను క్షమించెను. దేవుడొక్కడే పాపములు క్షమించగలరు. యేసు భూమిమీద మానవునిగ యున్నప్పుడు మానవుల పాపములను క్షమించెను (మత్తయి 9:1–8). తాను దేవుడనని నిరూపించెను.

యేసు దేవునితో సమానుడనని బోధించు చున్నందున ఆయన దేవ దూషణ చేయుచున్నాడని యూదులు తలంచి ఆయనను చంపగోరిరి. "నేనును తండ్రియు ఏకమై యున్నా మని (ఆయన) వారితో చెప్పెను. యూదులు ఆయనను మరల కొట్టవలెనని రాళ్లు పట్టుకొనగా, యేసు తండ్రి యొద్ద నుండి అనేకమైన మంచి క్రియలను మీకు చూపితిని, వాటిలో ఏక్రియ నిమిత్తము నన్ను రాళ్లతో కొట్టుదురని వారినడిగెను. అందుకు యూదులు నీవు మనుష్యుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచు చున్నావు గనుక దేవదూషణ చేసినందుకే నిన్ను రాళ్లతో కొట్టుదుము గాని మంచి క్రియ చేసి నందుకు కాదని ఆయనతో చెప్పిరి" (యోహాను 10:30–31).

ఈ లోకమందుండగా యేసు నూటికి నూరుపాళ్లు దేవుడై యున్నారు. "మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తు నందున్న వారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును, నిత్యజీవమునై యున్నాడు" (1 యోహాను 5:20).

ఈయంశముపై అనేక లేఖన ములను మనము ఇంకా చూపించ వచ్చును. యెహోవాయే యేసుక్రీస్తని నమ్ముటకు యివి చాలును. వచ్చే సంచి కలో యేసు నూటికి నూరు పాళ్లు మానవుడై ఎట్లున్నారో తెలిసి కొందము.

**– జాషువా గూటం**



# దేవుని కృప

## (God's Grace)

*- Emily Fisher*



కృప అనగా యేమిటి? నిజానికి బైబిలు సంబంధమైన కృప అనగా బైబిలును చదువుచుండగా దాని సంబంధ మైన నేపథ్యమునంతా తెలిసికొనుము.

1. నీ బైబిలులో ముందుగా కృప అను మాట వ్రాసుకొనుము (ఆది.కా. 6:8-9). అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందిన వాడాయెను". అతడు "యెహోవా తనకు ఆజ్ఞాపించిన ప్రకారము యవాత్తు చేసెను" గనుక దేవుని కృప పొందెను (ఆది.కా. 6:22) నిర్గమ 33:17ను కూడ చూడుము.

2. జెకర్యా గ్రంథముకు వెళ్లుము. అక్కడ కృప వాగ్దానము చేయబడెను (1 పేతురు 1:10-12). ఇక్కడ క్రీస్తు యొక్క ఆత్మ; ఆత్మయొక్క కృప అను సంగతులకు గమనించుము (యోహాను 1:14-18).

3. నిర్గమ కాండములో ఇశ్రాయేలీ యుల చరిత్ర ద్వారా కృపను గమనించుము. (ఎజ్రా 9:8; జెకర్యా 31:2; 12:10).

4. 1 యోహాను మొదటి ఆధ్యాయములో "యేసుక్రీస్తు ద్వారా కృప"ను గమనించుము (1 కొరింథీ 1:4; రోమా 3:24; 1 తిమో 1:14; 2

తిమో 1:9; 2:1) అపో.కా 15:9, 11ను కూడా గమనించుము.

5. అపో.కా. 15 అధ్యాయము తెరువుము. అందరు ఒకే విధముగా రక్షింపబడుదురు. గనుక అందరికీ ఆయన కృపయని గమనించుము (అపో.కా. 14:3)

6. "కృపా వాక్యమును వినుము (అపో.కా. 18:27-28). అపో. కా. 11:21-24 కూడా చూడుము.

7. అపో.కా. 11లో, ప్రజలు విశ్వ సించి ప్రభవు తట్టు తిరిగినప్పుడు కృపను చూడగలము (రోమా 5ను చదువుము).

8. విశ్వాసము ద్వారా కృపను పొందగలము (రోమా 4:16). రోమాలో కృపను బట్టి మనము పాపము విషయమై మృతిబొంది క్రీస్తు యొక్క మరణము లోనికి బాప్తిస్మము పొందగలము. తీతు 2:11-3:7 వరకు చూడుము.

9. మనమెట్లు జీవించాలో కృపమనకు బోధించును. (2 కొరింథీ 8:9)

10. మన క్రియలలో కృప యందు అభివృద్ధి జెందగలము (ఎఫెసీ 4:29; కొలస్స 3:16; 4:6). మన సంభాషణలోను, మన దైనందిన జీవితములోను కృపయందు విస్తరించగలము. 1 పేతురు 4:8-11; హెబ్రీ 12:15 చూడుము.

11. కృపలో వెలితి కలిగియుండకుము, దానిని నిర్లక్ష్యము చేయకుము (గలతీ 2:21), దానిని వ్యర్థముగా పొందకుము (2 కొరింథీ 6:1). దానిని నిర్వీర్యము చేయకుము (యూదా :4) కృప నుండి తొలగిపోకుము (గలతీ 5:4). 1 పేతురు 5:12 చూడుము.

12. కృపలో నిలుపుము (అపో.కా. 13:32). 2 పేతురు 3:18.

13. కృపలో ఎదుగుము (అపో.కా. 20:32).

14. కృపా వాక్యము మనకు స్వాస్థ్యమును ఏర్పరచును (1పేతురు 1:13).

15. కృప నిరీక్షణను కలుగజేయును (2 థెస్స 2:16, హెబ్రీ 4:16).

16. క్రీస్తువలన సింహాసనము యొద్ద కృప పొందుదుము (హెబ్రీ 12:28; 2 కొరింథీ 4:15).

17. కృప కృతజ్ఞతను కలిగించును (ఎఫెసీ 2:1-10).

18. ఎఫెసీ పత్రిక చదువుము. అది అంతా కృపతో నిండియున్నది. కృప రక్షించును. దేవుడు సర్వ కృపానిధి (1పేతురు 5:10).

**- ఎమిలీ ఫిషర్**

# దేవుడే సమస్తమును తన ఆధీనములో ఉంచుకొనియున్నారు
# (God is in Control)

*- Maritlyn LeStrape*

దేవుడే సమస్తమును తన ఆధీనములో ఉంచుకొని యున్నాడని తెలియజేయుటకు ఈ వ్యాసము వ్రాయబడినది. ఆయన వివేచన పధకాన్ని ఆవిష్కరించుచు అమలుపరచు చుండగా మనము దానిని గూర్చి తెలిసికొనడం మన బాధ్యతమైయున్నది. దిగువ వచనములను గమనించుము.

''అన్యజనుల ఆలోచనలను యెహోవా వ్యర్థపరచును. జనముల యోచనలను ఆయన నిష్ఫలములుగా చేయును. యెహోవా ఆలోచన సదా కాలము నిలుచును. ఆయన సంకల్పము తరతరములుండును (కీర్తన 33:10-11).

"ఊరకుండుడి, నేనే దేవుడనని తెలిసికొనుడి. అన్య జనులలో నేను మహోన్నతుడనగుదును. భూమి మీద నేను మహోన్నతుడనగుదును" (కీర్తన 46:10)

''పగలు రాత్రి నీదే, సూర్య చంద్రులను నీవే నిర్మించితివి. భూమికి సరిహద్దులను నియమించిన వాడవునీవే. వేసవికాలము, చలికాలము నీవే కలుగజేసితివి. (కీర్తన 74:16-17).

"ప్రభువా దేవుతలలో నీవంటివాడు లేడు. నీ కార్యములకు సాటియైన కార్యములు లేవు. నీవు సృజించిన అన్య జనులందరును వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయదురు. నీ నామమును ఘనపరచుదురు" (కీర్తన 86:9-10).

"మాకు కాదు. యెహోవా మాకు కాదు. నీ కృపా సత్యములను బట్టి నీ నామమునకే మహిమ కలుగను గాక" (కీర్తన 115:1).

''ఆయన దూరముగా నున్న జనులను పిలుచుటకు ధ్వజము నెత్తును. భూమ్యంతరము నుండి వారిని రప్పించు టకు ఈలకొట్టును" (యెషయా 5:26).

"మీకు తెలియదా? మీరు వినలేదా? మొదటినుండి ఎవరును మీతో చెప్పలేదా? భూమిని స్థాపించుటను బట్టి మీరు దాని గ్రహించలేదా? ఆయన భూమండలము మీద ఆసీనుడై యున్నాడు. దాని నివాసులు మిడతలు వలె కనబడుచున్నారు. ఒకడు తెరను విప్పినట్లు ఆయన ఆకాశము వైశాల్యమును వ్యాపింపజేసెను. ఒకడు

గుడారము వేసినట్లు ఆయన దానిని నివాస స్థలముగా ఏర్పరచెను" (యెషయా 40:21-22).

"చాలా పూర్వము జరిగిన వాటిని జ్ఞాపకము చేసికొనుడి, దేవుడను నేనే మరి ఏ దేవుడు లేడు. నా ఆలోచన నిలుచుననియు నా చిత్తమంతయు నెరవేర్చు కొనెదననియు చెప్పుకొనుచు ఆది నుండి నేనే కలుగబోవు వాటిని తెలియజేయు చున్నాను. తూర్పు నుండి క్రూర పక్షిని రప్పించుచున్నాను. దూరము నుండి నేను యోచించిన కార్యమును నెరవేర్చు వానిని పిలుచుచున్నాను. నేను చెప్పియున్నాను. దాని నెరవేర్చెదను. ఉద్దేశించి యున్నాను. దాని సఫల పరచెదను" (యెషయా 46:9-11).

"నా హస్తము భూమి పునాది వేసెను. నా కుడి చెయ్యి ఆకాశ వైశాల్యమును వ్యాపింజేసెను. నేను వాటిని పిలువగా ఒకటి తప్ప కుండా అన్నియు నిలుచును'' (యెషయా 48:13).

"మహా ఘనుడును, మహోన్నతుడును, పరిశుద్ధుడును నిత్య నివాసి యునైన వాడు ఈలాగు సెలవిచ్చు చున్నాడు. నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములలో నివసించువాడను. అయినను వినయము గలవారి ప్రాణముకు ఉజ్జీవింపజేయుటకును, నలిగిన వారి ప్రాణమును ఉజ్జీవింప జేయుటకును వినయము గలవారి యొద్దను, దీన మనస్సు గలవారి యొద్దను నివసించుచున్నాను'' (యెషయా 57:15).

"యెహోవా ఈలాగ సెలవిచ్చుచు న్నాడు. జ్ఞాని తన జ్ఞానమును బట్టియు, శూరుడు తన శౌర్యమును బట్టియు అతిశయింపకూడదు. ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమును బట్టి అతిశయింప కూడదు. అతిశయించువాడు దేనిని బట్టి అతిశయింప వలెననగా భూమి మీద కృప జూపుచు, నీతి న్యాయములు జరిగించున్న యెహోవాను నేనుయని గ్రహంచి నన్ను పరిశీలనగా తెలిసి కొనుటను బట్టియే అతిశయింపవలెను. అట్టివారిలో నేను ఆనందించువాడనని యెహోవా సెల విచ్చుచున్నాడు. (యిర్మియా 9:23-24).

భూమియంతటి మీద దేవుని సర్వశక్తియున్నది. అది అంతయు ఆయన కంట్రోలులో యున్నది. ఎన్నడు మార్చు లేని, మార్చుచేయబడని నిశ్చలమైన సత్యములను ప్రకటించి యున్నాడు. "నేను తిరిగి ఇయ్యవలసి యుండునట్లు నాకెవడైనను ఏమైనను ఇచ్చెనా? ఆకాశ వైశాల్యమంతటి క్రింద నున్నదంతయు నాదే కదా?" యని ఆయన యోబుకు తెలియజేసారు. (యోబు 41:11). సర్వాధిపత్యము! అంతే అది!

**మెరిలిన్ లీస్ట్రాప్**

# క్రీస్తు తన్నుతాను నా కొరకు అప్పగించుకొన్నారు
## (Christ gave Himself for me)

***- Mark N. Posey***

“నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించు వాడను నేను కాను క్రీస్తే నా యందు జీవించుచున్నాడు” (గలతీ 2:20).

క్రీస్తు పూర్వము 300-400 సంవత్సరముల కాలములో పురాతన పారసీక దేశస్తులుసిలువను కనుకొనిరి. అదిఒక మానవునికి విధించబడే అతిఘోరమైన మరణశిక్ష. అతి ఘోరమైన బాధతో ఒక మానవునికి నిమ్మదిగా మరణము సంభవింపజేయు ప్రక్రియ. సిలువ వేయబడుటను గూర్చి పౌలు క్రొత్త నిబంధనలో పలుమార్లు చెప్పాడు. (1కొరింథీ 1:18,21,23). క్రీస్తు యొక్క సిలువ మానవ చరిత్రకు కేంద్రబిందు వైయున్నది.

క్రీస్తు తన వీపును కొరడా దెబ్బలకు నా కొరకు అప్పగించారు. (యెహాను 19:11) క్రూరముగా కొరడా దెబ్బలు కొట్టుటలో మూడు ప్రయోజనములుండెను. మొదటిగా బంధింపబడినవానికి శిక్షగా కొరడా దెబ్బలు కొట్టేవారు. రెండవదిగా బంధింపబడిన వాని నుండి వాని నేరమును ఒప్పింపజేయడానికి అది వినియోగింపబడేది. చివరిగా సిలువ శిక్ష విధింపబడిన వాడు బలహీనపడి సిలువపై త్వరగా చనిపోవుటకు దానిని వినియోగించేవారు. చరిత్రను బట్టి కొరడా దెబ్బలు శిక్షగా విధించబడేది.

క్రీస్తు ముండ్ల కిరీటము ధరించు టకు తన శిరస్సును నా కొకు అప్ప గించారు (యోహాను 19:2). ముండ్ల కిరీటము అత్యంత బాధకరమైనదియై నను, బాధకలించుట కంటే హేళన కొరకు అది ఎక్కువ ఉపయోగపడెను. ముండ్ల కిరీటమును రోమా సైనికులు రాజు గురుతుగా దానిని క్రీస్తుపై వినియోగించినారు. అది ఆయనను హీనపరచుటకును, గేళీచేయుటకును ముఖ్యంగా వినియోగించారు.

క్రీస్తు చేతితో కొట్టబడుటకు తన ముఖమును నా కొరకు అప్పగించారు. (యోహాను 19:3). అట్లు జరుగునని యెషయా ముందుగానే ప్రవచించాడు. “కొట్టు వారికి నా వీపు అప్పగించితిని, వెంట్రుకలు పెరికి వేయు వారికి నా ముఖమును అప్పగించితిని” (యెషయా 50:6) ఎవడైనా నిన్ను చెంపమీద కొడితే వానికి రెండవ చెంప కూడా త్రిప్పుమని

క్రీస్తు బోధించారు. ఆయన బోధించిన దానిని పరిపూర్ణముగా అమలు పర్చారు (యెహాను 18:19-34).

క్రీస్తు తన భుజములను నా కొరకు సిలువ మోయుటకు అప్పగించారు. (యెహాను 19:17) శిక్షింపబడిన తన సిలువను ఆయనే మోసుకొని వెళ్ళారు. ఆ సిలువ ఇంచుమించు 150 లేదా 200 కిలోల బరువు ఉండెను. అంత బరువు కొంత దూరమైనను మోయుటకు ఎవ్వరికైనా చాలా కష్టమే. కొరడా దెబ్బలవలన అప్పటికే ఆయన బలహీనుడై యుండినను, ఆ భారభరితమైన సిలువను ఆయనే మోసుకొని వెళ్ళారు. ఆయన వేసిన ప్రతీ అడుగు నీకొరకు నా కొరకు వేసారు.

మేకులు కొట్టబడుటకు క్రీస్తు తన చేతులను, కాళ్ళను నా కొరకు అప్పగించారు (కీర్తన 22:16). 1968లో యేసు కాలం నాడు సిలువ వేయబడిన ఒక మనిషి అస్తిపంజరమును శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అతడు కూర్చుండబెట్టి శిలువ వేయబడ్డాడు. అతని రెండు కాళ్ళు ప్రక్కకు జరపబడి వాటి గుండా మేకులు కొట్టబడ్డాయి. చేతులు చాచబడి ముంజేతులలో నుంచి మేకులు కొట్టబడ్డాయి. యేసు ఒక శుక్రవారం నాడు 6 గంటలు, ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సిలువ మీద వ్రేలాడారు.

క్రీస్తు తన శరీరమును సిలువ వేయబడుటకు నా కొరకు అప్పగించారు. (1 పేతురు 2:4). యేసు సిలువ మీద వ్రేలాడుచుండుగా ఆయన శరీర బరువు తన హృదయం వైపు దిగిపోయేది. ఆ బరువు చేత ఆయన ఊపిరి పీల్చుకొనుట బహుకష్టము. అందువలన ఆయన మరల పైకి లేచుటకు ప్రయత్నించేవారు. మేకులు కొట్టబడిన కాళ్ళతో తన శరీరాన్ని ఆయన పైకి లేపుటకు ప్రయత్నించేవారు. అట్టి సందర్భములో మాట్లాడాలన్నా ఊపిరి ఆడదు. అయినను ఆయన సిలువపైనుండి ఏడుమారులు మాట్లాడినట్లు సువార్తలలో వ్రాయబడియున్నది. అంత బాధలో ఉన్నను, తండ్రీ వీరిని క్షమించుమని ప్రార్థించారు. ఆయన అంతవరకు ప్రేమించారు. (లూకా 23:34).

మనకొరకు పొడవబడుటకు క్రీస్తు తన ప్రక్కను అప్పగించారు. (యోహాను 19:34). యేసు చనిపోయెనని నిర్ధారించుటకు సైనికుడొకడు బల్లెముతో ఆయన ప్రక్కలో పొడిచాడు. వెంటనే నీళ్లును రక్తమును కారసాగింది. (యెహాను 19:34). దుష్టుడైన మానవుడు చేసిన దుష్టక్రియ యిది.

**మార్క్ పోసీ**

# అతిశ్రేష్ఠమైన వరమానము

## (The Greatest Gift of All)

***- Glenn Colley***

ఆయన రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును యని పిలువ బడ్డారు. తేజోమయుడును, ఉదయ నక్షత్రమునగు రక్షకు డాయన. ఆయన ఆలోచన కర్త సమాధాన కర్తయగు అధిపతి, లోక రక్షకుడు. అభిషిక్తుడైన ఆయనకు అనేక నామములును బిరుదులును ఉన్నవి. ఆయనే యేసు క్రీస్తు. ఆయన మనకు అనుగ్రహించ బడిన అతి శ్రేష్టమైన వరమానము.

ఆ వరమానము మనకు కావలసి యున్నది. బంగారు వాక్యభాగము అని చెప్పబడే యోహాను 3:16 అత్యంత ప్రేమామయుడైన యేసుక్రీస్తును మనకు బహూకరించుచున్నది. మున్నెన్నడు ఇట్టి రీతిగా ప్రేమ వర్ణించబడలేదు. మరల వర్ణించబడదు. యదార్ధవంతుడైన దేవుని న్యాయము శాంతించబడాలంటే, దానికవసరమైన మూల్యము చెల్లించుట మనవల్ల కాదని ఎరుగుదుము. ఆ మూల్యమును ఆయన మన కొరకు చెల్లించారు. పాపరహితుడైన తన కుమారుని దేవుడు మనకొరకు అర్పించారు. వర్ణింపనలవి కాని ఆయన వరము కొరకు దేవునికి స్తోత్రములు.

నేను ఇచ్చు నీళ్ళు త్రాగువాడెవ్వ డును దప్పిగొనడు. నేను వానికిచ్చు నీళ్ళు నిత్య జీవముకై వానిలో వూరెడి నీటి బుగ్గలా ఉండునని ఆయన చెప్పెను. (యోహాను 4:14) వర్ణింపశక్యంకాని ఆయన వరమునకు స్తోత్రములు.

దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16).

దేవుని శ్రేష్టమైన వరమును గ్రహించిన తరువాత దానిని ఇతరులతో పంచుకొందురని నా ప్రార్ధయై యన్నది. (మత్తయి 28:18-20). విచారం ఏమంటే క్రైస్తవులలో అనేకులు వ్యక్తిగత సువార్తచేయుట మానివేసారు. వారు క్రైస్తవులకు తప్ప ఇతరులకు తమ రాజును గూర్చి చెప్పరు. నీవట్లు చేయకుందువు గాక.

**గ్లెర్ కోలీ**

# దేవుడు నీకొరకు ఎంపిక చేసిన మార్గము

## (God's Chosen Path for you)

*- Aaron Cozort*

నీ దారి చీకటిగా యున్నది, నీ నిరీక్షణ అంతయు నిలిచిపోయెను. నీవు ముందుకు చూడగా అంతా చీకటియే నీవు సరియైన రీతిలో నిర్ణయించుటకు కొట్టుమిట్టులాడు చుందువు. నావల్ల కాదని చేతులేత్తేస్తావు. అది సులభంకాదు. నీవు ఎదురు చూడదగినదంతయు ఇంతేనా? క్రైస్తవుని జీవితము అంతయు నిరాశ నిస్పృహయేనా? సరియైన మార్గ మేదో అతడు తెలుసుకోలేడా?

ఇశ్రాయేలీయులు "పగలు రాత్రియు ప్రయాణం చేయునట్లుగా యెహోవా త్రోవలో నడిపించుటకై పగటివేళ మేఘ స్థంభములోను వారికి వెలుగిచ్చుటకు రాత్రి వేళ అగ్ని స్థంభములోను ఉండి వీరికి ముందుగా నడుచుచూ వచ్చెను. (నిర్గమ 13:21). ఈ సందర్భంలో ఇశ్రాయేలియులు ఐగుప్తును ఎప్పుడు వీడాలో ఆ సమయమును నిర్ణయించిన వాడు మోషే కాదు. అతడు యువకునిగా ఉన్నప్పుడు తాను ఇశ్రాయేలియులను విడిపించగలననుకున్నాడు. అయితే అతని సమయంతో దేవుడు ఏకీభవించ లేదు. దేవుడు ఇశ్రాయేలీయులను వెనువెంటనే విడిపించునని మోషే తలంచాడు. గాని దేవుడు అట్లు చేయలేదు. మోషే ఇశ్రాయెలీయులను ఐగుప్తు నుండి వెలుపలికి రప్పించు సమయమును దేవుడే ఎంపిక చేసారు.

దేవుడు ఇశ్రాయేలును ఐగుప్తునుండి విడిపించినప్పుడు వారికిష్టమొచ్చిన దారిలో ప్రయాణించుట కుదురలేదు. ఒకదారి పటమును పట్టుకొని మోషే దానిని నిశ్చయించలేదు. కాని వారిని నడిపించుటకు పగటి వేళ మేఘస్థంభ మును, రాత్రివేళ అగ్ని స్థంభమును దేవుడు వారికి అనుగ్రహించారు. దేవునియొక్క నిర్దేశము చొప్పున మోషేయు ఇశ్రాయేలీయులును ప్రయాణించిరి.

నెహెమ్యా కాలంలో ప్రధాన యజకునిగా యున్న యెహోషువా దేవుని క్రియలను గూర్చి ఇట్లు చెప్పెను. "ఫరోయు అతని దాసులందరునూ అతని దేశపు జనులందరునూ వారి యెడల బహు గర్వముగా ప్రవర్తించిరని నీకు తెలియగా నీవు వారియెదుట సూచక క్రియలను మహాత్కార్యములను చూపించితివి. అలాగు చేయుట వలన నీవు ఈ దినమందు ఉన్నట్లుగా

ప్రసిద్ధినొందితివి. ఇదియు గాక పగటి యందు మేఘస్థంభములో ఉండిన వాడవునూ, రాత్రి కాలమందు వారు వెళ్ళవలసిన మార్గమున వెలుగిచ్చుటకై అగ్ని స్థంభములో ఉండినవాడవై యుండి వారిని తోడుకొని పోతివి" (నెహెమ్యా 9:10-12).

ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నుండి వెలుపలికి వచ్చిన కొన్ని శతాబ్దముల తరువాత సొలోమోను తన కుమారునికి ఇట్లు చెప్పెను: "నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మికయుంచుము. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవను సరాళము చేయును. నేను జ్ఞానినిగదా అని నీవు అనుకోవద్దు. యెహోవా యందు భయభక్తులు కలిగి చెడుతనము విడిచిపెట్టుము" (సామెతలు 3:5-7).

యిర్మీయా దేవునికి ఇట్లు ఎలుగెత్తాడు : "యెహోవా తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు మనుష్యులు తమ ప్రవర్తన యందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును. యెహోవా నీవు నన్ను బొత్తిగా తగ్గింపకుండునట్లు నీ కోపమును బట్టి నన్ను శిక్షింపక నీ న్యాయ విధినిబట్టి నన్ను శిక్షింపుము. నిన్నెరుగని జనముల మీదను నీ నామమును బట్టి ప్రార్థింపని వంశముల మీదను నీవు ఉగ్రత కుమ్మరింపుము, వారు యాకోబును మ్రింగివేయుచున్నారు. నిర్మూలము చేయవలెనని వారు అతని మ్రింగివేయు చున్నారు. వారి నివాసమును పాడుచేయు చున్నారు." (యిర్మీయా 10:23-25)

పాత నిబంధనలోని ఈ లేఖన భాగములన్నియు ఒకపాఠమును విపులముగా మనకు బోధించుచున్నవి. మన మార్గము నేర్పరచుకొనుటకు మన స్వబుద్ధిని ఆధారము చేసికొనకూడదు. నీవు నమ్మకమైన క్రైస్తవుడవైతే దేవుడే ఏర్పరచిన మార్గమును ఎంచుకొందువు.

ఇశ్రాయేలీయులు ఐగుప్తును వీడిన తరువాత వారి మార్గమును ఎర్ర సముద్రము వొద్దకు నడిపించినది. సరిగదా ఫరో చేతిలో ఓటమి నిశ్చయించినది. నీవు నీకొరకు ఏర్పరిచిన మార్గము అపజయము నిస్తాదని గ్రహించబడ్డావు. నీవు వెనుదిరగాలి, దేవుని పూర్ణ హృదయముతో విశ్వసిం చుచూ మన స్వజ్ఞానముపైగాక, దేవుని చిత్తముపై ఆధారపడుదుము.

"నీ వాక్యము నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నది" (కీర్తన 119:105).

**ఏరన్ కోజోర్ట్**

# సంఘము యొక్క దైవిక ఆరంభము

## (The Divine Origin of the Church)

*- Ed Melott*

అనంత జ్ఞానియైన దేవుని మదిలో సంఘము ఉద్భవించెను. అట్టి సంస్థను మానవుడు సృజించియుండలేదు. "తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములోలేదనియు. మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు" యిర్మియా ప్రవక్త ప్రకటించాడు. (యిర్మియా 10:23). యేసు యొక్క అపోస్తులలు ఆయన పాదముల యొద్ద కూర్చుని 3 1/2 సంవత్సరములు నేర్చుకొనినను సంఘ స్థాపనమును గూర్చి వారు ఇంకా గ్రహించకోనే లేదు. ఆయన పరమున కారోహణము కాకముందు ''ప్రభువా యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? యని అమాయకంగా అడిగారు (అపో.కా. 1:6) అందుకాయన, "కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుచు కొనియున్నాడు. వాటిని తెలిసికొనుట మీ పనికాదు. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు. గనుక మీరు యెరూషలేము లోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.

పరిశుద్ధాత్ముడు వారి మీదకి వచ్చినప్పుడు (అపో.కా2:1-4) వారందరూ ఏకమనస్సుతో సువార్తను బోధించుచు జనసమూహాములకు బాప్తిస్మమిచ్చు చుండిరి. మరియు రక్షణ పొందుచున్నవారిని ప్రభువు అనుదినము వారితో (సంఘముతో) చేర్చుచుండెను" (అపో.కా. 2:42-47)

**మానవుని జ్ఞానముపై ఆధారపడి సంఘము స్థాపించబడలేదు.** పరిశుద్ధాత్ముడు వారికేమి బయలు పరిచాడో దానినే అపొస్తులులు బోధించారు. క్రీస్తు యొక్క పునరుత్థానము తరువాత వచ్చిన మొదటి పెంతెకొస్తునాడు సంఘము స్థాపించబడెను. కేథలిక్కులు, మెథడిస్ట్, లూథరన్, బాప్టిస్టు మొదలగు సంఘములు క్రీస్తు సంఘము స్థాపించబడిన కొన్ని శతాబ్దముల తరువాత ఉత్పన్నమైనవి. దీనిని బట్టి మన మేమి గ్రహించుకోవాలి? వివిధ కాలములలో వివిధ వ్యక్తులచే స్థాపించబడిన సంస్థలు, క్రీస్తు సంఘము ఒక్కటే కాదు. వాటిని గూర్చి క్రొత్త నిబంధనలో మనం ఎక్కుడా

చదువలేము.

**అంతేకాదు గొప్ప నిర్మాణకుడైన యేసు క్రీస్తుచే సంఘముయొక్క నమూనా, స్థాపన జరిగెను.** "మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదునని ఆయన చెప్పెను" (మత్తయి 16:18). నీవు సజీవుడవువగు దేవుని కుమారుడవైన క్రీస్తువు అని పేతురు ఒప్పుకొనగానే ఆ పునాదిపై బండపై క్రీస్తు తన సంఘమును నిర్మింతునని వాగ్దానము చేసెను. (మత్తయి 16:16) మరియు "పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని ఆయన చెప్పెను. యెహోవా యిల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాస వ్యర్థమే' యని జ్ఞానియైన వాడు వ్రాసెను (కీర్తన 127:1). అది స్థాపింపబడిన తేదీ ఎట్లో దాని నిర్మించిన వాని సంగతి కూడా అట్లే. ఏదైనా సంఘము మానవునిచే నిర్మించబడితే అది నిజమైన క్రీస్తు సంఘము కాదు!

**ఇంకా యేమంటే సంఘము యెరూషలేములో స్థాపించబడి యుండ వలయును.** ఏలయనగా "సీయోనులో నుండి ధర్మశాస్త్రము, యెరూషలేము నుండి యెహోవా వాక్కు బయట వెళ్లునని ప్రవక్త పలికాడు (యెషయా 2:2-3). గొప్ప అధ్యాయముగు అపో.కార్యములు. రెండవ అధ్యాయము యెరూషలేములో సంఘము స్థాపించబడినట్లు తెలియ జేయుచున్నది. నేడున్న అనేక మతశాలు యెరూషలేము తప్ప వేర్వేరు ప్రదేశాలలో స్థాపించబడినవి గనుక ఈ మత శాఖల సంఘములను గూర్చి మనమేమను కోవాలి? అవి క్రొత్త నిబంధనలో చెప్పబడిన క్రీస్తు సంఘము కానేరవు!

**ఆదిమ సంఘము దైవాధికారముచే స్థాపించబడినది.** (మత్తయి 28:18). ప్రభువు మరణించిన తరువాత మొదటి పెంతెకొస్తు దినమున యెరూషలేములో అది స్థాపించబడెను (మత్తయి 16:18). దాని ఉనికి నిమిత్తము సమస్తమును దేవుడు దానికి సమకూర్చెను. "తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు మనలను పిలిచినవాని గూర్చిన అనుభవ జ్ఞాన మూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయ చేయు చున్నందున దేవుని గూర్చియు, మన ప్రభువైన యేసు క్రీస్తు గూర్చి నట్టియునైన అనుభవజ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక" (2పేతురు 1:2-3). సంఘము ఆయనలో సంపూర్ణమైన యున్నది (కొలస్స 2:10). సంఘము నిజముగా దైవిక ఆరంభము కలిగినదే.

**ఎడ్ మెల్లోట్**

# రాజ్యము సంఘము ఒకటేనా?

# (Is the Kingdom same as the Church?)

***- Allen Webster***



బైబిలులో యున్న సంఘమునకు సరియైన పేరు లేదు. నిర్వచనము బట్టి సంఘము అనగా పిలుబడిన వారు. అనగా ఈ లోకములో నుండి దేవునితో సహవాసమును విశ్వాసమును, సువార్తకు విధేయుత చూపుట ద్వారా పిలువబడిన వారు (హెబ్రీ 5:8-9, 2 థెస్స 1:7-9).

ఆయా పదములు ఒకే సంస్థయొక్క వివిధ లక్షణములు బయలుపరచును. సంఘము వివిధములుగా వర్ణించ బడినది.

సంఘ సభ్యుల యొక్క ఐక్యతను గమనించిన యెడల అది పిలుబడిన వారితో కూడిన సంస్థయై యున్నది. (ఎఫెసీ 1:23; 2:16; 3:6; 4:4,12,16; 5:23-30).

దేవుని పనిని గూర్చి ఆలోచించిన యెడల సంఘము ఒక ద్రాక్షతోటతో వర్ణించబడినది. పనివారు ఆత్మ ఫలములు ఫలించాలి (మత్తయి 20:1-16; గలతీ 5:22-23).

సంఘ సభ్యులు తండ్రియైన దేవునితో కలిగి యుండు సంబంధ విషయములో అది దేవుని కుటుంబ ముగా వర్ణించబడినది (ఎఫెసీ 2:19; 3:15)

సంఘము సభ్యులు అపవాదితో పోరాటానికి వచ్చేసరికి అది ఒక సైన్యము వలె వర్ణించబడినది. (2తిమో 2:3-4)

దీని ప్రభుత్వము విషయంలో అయితే అది ఒక రాజ్యముగా వర్ణించ బడినది. అది ఏకచ్ఛత్రాధిపతియైన క్రీస్తుచే పాలింపబడుచున్నది.

ఈ విషయాల్లో మనం గజిబిజి అయ్యిపోకూడదు. ఉదా: వివాహితుడైన నేను ఒక పురుషుడను. కుమారుడను, తండ్రిని, భర్తను, భారతీయుడును, పన్ను చెల్లించువాడను, ఉద్యోగిని, లేఖకుడను, క్రైస్తవుడను!

అట్లే సంఘము కూడ వివిధ నామకరణమలతో సంబోధింపడినది. అది

క్రీస్తు సంఘము (రోమా 16:16)

ప్రభువుయొక్క సంఘము (అపొ.కా. 20:28)

క్రీస్తు శరీరము (ఎఫెసీ 4:12)

దేవుని సంఘము (1 కోరింథీ 1:2)

జీవముగల దేవుని సంఘము (1తిమో 3:15)

జ్యేష్టుల సంఘము (హెబ్రీ 12:23)

**ఆయా పదములే పరస్పరముగా వాడుబడినవి.**

క్రొత్త నిబంధనలో సంఘము, రాజ్యము అను పదములు పరస్పరముగా ఒకదానికొకటి వాడబడినవి. యేసు ఇట్లుచెప్పారు: "మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాను. పరలోక రాజ్యము యొక్క తాళములు నికిచ్చెదను. నీవు భూలోక మందు దేని బంధించుదువో అది పరలోక మందును బంధింపబడును, భూలోక మందు దేని విప్పుదువో అది పరలోక మందును విప్పబడును'' (మత్తయి 16:16-19).

**ఇక్కడ యేసు ఒకే సంస్థను గూర్చి చెప్పుచున్నారనునది విదితమే. ఉదాహరణకు :** "నా ఇన్నోవా కారు నీకు తెలియును, ఆ కారు తాళము లివిగో" సంఘమును స్థాపింతునని యేసు పేతురుకు వాగ్దానము చేసారు. పేతురుకు, మిగతా అపోస్తులులకు కూడా ఆ సంఘములో ప్రవేశించు ద్వారమును తెరుచుటకు, దాని తాళపు చెవులు నిచ్చారు. రాజ్యము సంఘము ఒక్కటే కాకపోతే, రాజ్యము యొక్క తాళపు చెవులను సంఘముకు పేతురు విని యోగించకపోవును, కారు యొక్క తాళములను మోటారు సైకిలుకు వాడలేదుగదా.

అనేకులు చెప్పురీతిగా రాజ్యము ఇంకా స్థాపించబడకపోతే, పేతురు బ్రతికియున్నంతకాలము తనకీయబడిన తాళపు చెవులు వినియోగించనే

లేదన్నమాట! అట్లయితే యేసు పేతురుకు రాజ్యము తాళము చెవుల నెందుకు యిచ్చినట్లు?

సంఘము లేక రాజ్యము యేసు క్రీస్తు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకోస్తు దినమున (బైబిలులో అపో. కార్యములు రెండవ అధ్యాయములో లిఖించబడినట్లు) స్థాపించబడెను. ఆ దినమున పేతురు రాజ్యము యొక్క తాళపు చెవులను (రక్షణ షరతులను) వినియోగించి మూడువేల మందికి ప్రవేశము కలిగించెను (అపో.కా2:47).

## రాజ్యముకు, సంఘముకు ఉన్న గురుతులు ఒక్కటే?

క్రొత్త నిబంధన చదువుచుండగా ఈరెండు ఒక్కటే అని మనము తప్పక గ్రహించుకోగలము.

## సంఘముకు, రాజ్యముకు ఉన్న శిరస్సు ఒక్కరే:

క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నారు (కొలస్స 1:18) మరియు రాజ్యమునకు రాజు కూడా క్రీస్తే (అపొకా 17:7, రోమా 1:5, 1 తిమో 6:15).

ఈ రెండింటిలోనికి ప్రవేశ షరతులు ఒక్కటే: "ఒకడు నీటి మూలముగాను, ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని" యేసు చెప్పెను(యోహాను 3:5). ఆత్మయొక్క సువార్త వలన బాప్తిస్మము పొందుట ద్వారా ప్రజలు రాజ్యములోకి జన్మిస్తారు. పెంతెకొస్తునాడు అపొస్తులుల వర్తమానము ద్వారా పాపులు విశ్వసించి మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందునట్లు ఆత్మ నడిపించెను (అపొ.కా2:38). బాప్తిస్మము పొందినవారు సంఘముతో చేర్చబడిరి (అపొ.కా. 2:47). రాజ్యములో ప్రవేశించే విధానమే వారిని సంఘముతో చేర్చెను. గనుక సంఘము రాజ్యము ఒక్కటే.

రాజ్యములోను సంఘములోను వున్న సభ్యులు ఒక్కరే. పరిశుద్ధులు రాజ్య నివాసులుగా చేయబడ్డారని పౌలు చెప్పాడు (కొలస్స1:13). అది ఆయన శరీరము, సంఘము (కొలస్స 1:18).

రాజ్యముకు సంఘముకు యున్న విత్తనములు ఒక్కటే : దేవుని వాక్యమే రాజ్యము యొక్క విత్తనము అని యేసు చెప్పారు (మత్తయి 13:19). ఆ విత్తనము రాజ్య నివాసులను తయారు చేస్తాది. దేవుని వాక్యమైన విత్తనము కొరింథులో విత్తబడినప్పుడు (1కొరింథీ 15:1-3) కొరింథులో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి. (అపొ కా18:8). పౌలు వారిని దేవుని సంఘమని చెప్పాడు. (1 కొరింథీ 1:2). రాజ్యము సంఘము ఒక్కటే కాకపోతే ఒకే విత్తనము రెండు రకముల వృక్షములనుత్పత్తి చేయు చున్నది! అది ప్రకృతిలోను, బయల్పాటు

లోను స్వవిరుద్ధమైనది (ఆది.కా 1:11; గలతీ 6:7–8).

రాజ్యముకు, సంఘముకు ఉన్న చట్టము ఒక్కటే: పేతురు ఇట్లు చెప్పాడు. "ఆయన దైవశక్తి జీవమునకును, భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయ చేయుచున్నందున దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియు అనుభవ జ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక" (2 పేతురు 1:13) రాజ్యముగాని, సంఘము గానిజీవముకు భక్తికి కావలసినవి లేకపోయిన యెడల అది అసంపూర్ణ మైనది. అట్లుయినప్పుడు పేతురు చెప్పినది ఆ రెండింటికీ వర్తించదు. గనుక ఆ రెంటికీ వున్న చట్టము ఒక్కటియే.

రాజ్యమును / సంఘంమును గుర్తించు రూపురేఖలు

1. స్థాపించబడిన ప్రదేశము/తేదీ: యెషయా 2:2–3, అపొ.కా. 2:1–47.
2. దాని విస్తీర్ణము : దానియేలు 2:44; మార్కు 16:15.
3. దాని యజమానుడు : యోహాను 18:36; మత్తయి 16:18.
4. దాని పాలకుడు : 1 తిమో 6:15, ఎఫెసీ 5:23
5. పాలించే చట్టము : యెషయా 2:3, అపొ.కా. 2:38–47
6. తాళములు ఇయ్యబడినవారు : మత్తయి16:19; 18:18
7. సభ్యత్వము : కొలస్స 1:13; 1:2
8. ప్రవేశషరతులు: యెషయా 2:2–3, ఎఫెసీ 3:21
9. దాని మహిమ, ఘనత : యెషయా 2:2–3, ఎఫెసీ 3:21
10. స్మారక భోజనము : మత్తయి 26: 26–29; 1 కొరింథీ 11:24– 25
11. నమ్మకమునకు ప్రతిఫలం : మత్తయి 25:34; 1కొరింథీ 15:58
12. విమోచన సమయం: 1 కొరింథీ 15:24, 1థెస్స 4:16

ఈ రెంటికీ యున్న సంగతుల న్నియు సమానమే గనుక ఈ రెండు ఒక్క దానినే సూచించుచున్నవి. గనుక సంఘము, రాజ్యము వేర్వేరు కాదుగాని ఈ రెండు ఒక్కటే. యేసు ఒకనితో "నీవు దేవుని రాజ్యముకు దూరముగా లేవని చెప్పెను" (మార్కు 12:34).

నీవు రాజ్యముకు సమీపముగా యున్నవా? ఇంకను ప్రవేశింపలేదా. యేసునందు విశ్వాసముంచి, పాప క్షమాపణ నిమిత్మము బాప్తిస్మము పొందుము. ఆయన తన రాజ్యమైన సంఘముతో తక్షణమే నిన్ను చేర్చును. మీకు సమీపముగా యున్న క్రీస్తు సంఘమును దర్శించండి, వారు మీకు తప్పక సహాయము చేయుదురు.

**అలెన్ వెబ్‌స్టర్**

# రాజ్యమును వెదుకుట

# (Seeking the Kingdom)

*- Ancil Jekins*

కాబట్టి మీరు ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదుకుడి, అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును'' (మత్తయి 6:33).

సాధారణముగా బైబిలును చదువువానికి "రాజ్యము" అను పదము గందరగోళముగా అగుపడును. క్రొత్త నిబంధనలో ఆపదము 140 సార్లుకు పైగా వాడబడినది. మరీ ముఖ్యముగా సువార్తలలో ఆ పదము ఎక్కువ కన బడును. కొన్ని సందర్భాలలో రాజ్యము దాని ఆశీర్వాదములు భవిష్యత్తులో యున్నట్లగుపబడును. మరి కొన్నింటిలో అవి ప్రస్తుతములోనే యున్నట్లగుపడును. (మత్తయి 3:1-2; మార్కు 1:14-15; కొల్స 1:13). కొన్ని యేసు అనే ఆ రాజ్యమైయ్యున్నట్లగుపడును (లూకా 11:20; 17:20-21). మరికొన్నిచోట్ల సంఘము, రాజ్యము అనుపదములు ఒకదానికొకటి వాడబడెను. (మత్తయి 16:18-19). అయితే ఈ పదములను అర్థము చేసికొనుటకు తగినన్ని మార్గ దర్శక సూత్రములు మనకున్నవి.

దేవుని రాజ్యము లేక పరలోక రాజ్యము అను పదములు మానవ హృదయాల్లో దేవుని ఏలుబడిని సూచించును. ఈ పాలనకు సరితూగు సంఘమున్నది. కాలాంతమందు భూమి మీద దేవునికి విధయులైన వారు, క్రీస్తు సంఘ సభ్యులైన వారు దేవునితో నిత్యరాజ్యము ననుభవించుటకు ఆయ నకు అప్పగింపబడుదురు (1కొరింథీ 15:24)

**క్రైస్తవులు దేవుని రాజ్య సభ్యులు :** ఆయునను వారు ఈ లోక రాజ్యసభ్యులు. ఈ లోక రాజ్యము యొక్క అవసరతలు దేవుని రాజ్యమునకు భిన్నముగా యుండవచ్చును. అట్టి సందర్భాలలో మన విశ్వసనీయత పరీక్షింపబడును. ఈ లోకాన్నిగాక దేవుని ఆయన రాజ్యమునే మనం ఎంచుకొనవలెను.

దేవుని రాజ్యములో ప్రవేశింపక ముందు మనం చెల్లించవలసిన మూల్య మును చెల్లించుకొని, దానిని చెల్లింపవలెను. "ఒకడు నీటి మూలము గాను, ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపబడని మీతోనిశ్చయముగా చెప్పుచున్నానని" యేసు చెప్పెను (యెహాను 3:5). దేవుని రాజ్యములో ప్రవేశమును, దానిలో

సభ్యత్వమను బాప్తిస్మము పొందినవారికే పరిమితము చేయబడినది. బాప్తిస్మము ద్వారా దేవుని చిత్తానికి మనంలోబడు దుము. మరియు ఆయనను మన రాజుగా అంగీకరించుదుము. ఈవిధమైన విధేయత లేకుండా ఆయనచే పాలింప బడువారము కాము.

**రాజ్య ప్రవేశ మూల్యము హెచ్చు యినదే:** దేవుని రాజ్యములో ప్రవేశించు టకు అభ్యంతరము కలుగజేయునదే దయినను దానిని మనం త్యాగం చేయాలి. నీ కన్ను నిన్న అభ్యంతర పరచిన యెడల దాని తీసి పారవేయుము. రెండు కన్నులు కలిగి నరకములో పడఎయబడుటకంటే ఒంటికన్ను కలిగి దేవుని రాజ్యములో ప్రవేశించుట మేలు (మార్కు 9:47).

మరియు పరలోక రాజ్యము మంచి ముత్యములను కొన వెదుకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన ముత్యమును కొనుగొని తనకు కలిగిన దంతయు అమ్మి ఆ పొలమును కొనును" (మత్తయి 13:45). రాజైన యేసుక్రీస్తు చిత్తానికి సంపూర్తిగ లోబడి నిశ్చయించుకొనని యెడల అట్టి విధేయత అసాధ్యమగును. "మీరు మార్పు నొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపలేరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మత్తయి 18:3)

ఇట్టి హృదయ మార్పు ప్రవర్తనలో మార్పును తెచ్చును. "అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులుకానేరరని మీకు తెలియదా? మోసపోకుడి, జారులైనను, విగ్రహారాధకులైనను, వ్యభి చారులైనను, ఆడంగితనము గలవారైనను, పురుష సంయోగులైనను, దొంగలైనను, లోభులైనను, త్రాగుబోతులై నను, దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు" (1కొరింథీ 6:9-11).

రాజ్యములో సభ్యులమైయుండుట అనగా మనకు దాని అర్థమేమిటి? అనగా వానిని గొప్పగా మనం ఎంచుకోవాలి. క్రీస్తు రాజ్య సభ్యత్వము బహు విలువైనది. మనం దానికి సంపూర్ణులుగా విధేయులు కావాలి. మన తలంపులు, కోరికలు, అభిలాషలు అన్ని దానికి లోబడాలి. అట్టి సమర్పణ నుండి విరమించుకోకూడదు. దాని ద్వారా కలిగే ప్రయోజనములెంతో మెండు గనుక క్రీస్తు రాజ్యము నందుండ వలెను, తిరుగ కూడదు

**ఏన్సిల్ జెంకిన్స్**



# తన సంఘముకు, శరీరముకు, యింటికి, శిరస్సయిన యేసుక్రీస్తు



## పరిచయము :

1. యేసుక్రీస్తు తన సంఘమునకు శిరస్సుగా లేఖనములు వర్ణించు చున్నవి. ఆయన తన శరీరము నకు, తన యింటికి కూడ శిరస్సయి యున్నారు.

ఎ. సంఘముకు ఆయనకు వున్న సంబంధమును బట్టి ఆయన దానికి శిరస్సయి యున్నారు.

బి. శిరస్సు అను పదము బైబిలును బట్టి యేసుకు ఎట్లు వర్తించునో పరిశీలిం చుదము.

## యేసుక్రీస్తు తన సంఘమునకు శిరస్సయి యున్నారు :

ఎ. అపొ. పౌలు దైవిక ప్రేరణ వలన యేసుక్రీస్తు తన సంఘమునకు శిరస్సయి యున్నారని తరచు ప్రత్యేకముగా చెప్పాడు.

1. ఎఫెసీయులకు పౌలు వ్రాసిన పత్రికలో రెండు అధ్యాయములలో యేసుక్రీస్తు తన సంఘమునకు శిరస్సని పౌలు ఉద్ఘాటించాడు (ఎఫెసీ 1:32–33; 5:23).

2. ఎఫెసీ 1:22–23లోను, 5:23లోను సంఘము, శరీరము అను

పదములను పర్యాయపదములుగా పౌలు వాడాడు.

3. కొలస్సయులకు వ్రాస్తు పౌలు యేసుక్రీస్తు ఆయన శరీరమైన సంఘమునకు శిరస్సని ఉద్ఘాటించాడు (కొలస్స 1:18).

**బి. యేసుక్రీస్తు మాత్రమే ఆయన సంఘముకు శిరస్సు :**

1. అనగా యేసుక్రీస్తు మాత్రమే సంఘము యొక్క మెదడు, నోరు అయ్యున్నారు.
2. మన ప్రభువు మాత్రమే దాని యొక్క నాయకుడు, రక్షకుడు
3. సంఘములో అత్యున్నత స్థానములో యేసు మాత్రమే యున్నారు.
4. సంఘములో అత్యున్నత స్థానము నాక్రమించువారు యేసు మాత్రమే.
5. యేసు ఒక్కడు మాత్రమే ఆయన సంఘమునకు శిరస్సు గనుక సంఘము యొక్క మార్గ దర్శకత్వము ఆయనే నిర్ణయించును.

సి. యేసు స్థాపించిన సంఘమునకు ఆయన తప్ప భూమి పై శిరస్సుగా ఎవడును లేడు.

## యేసుక్రీస్తు తన ఆత్మీయ శరీరమునకు శిరస్సు :

ఎ. అపో. పేతురు యేసుక్రీస్తు తన ఆత్మీయ శరీరమునకు శిరస్సయి యున్నారని విశదముగా, తరుచుగా వ్రాసాడు.

1. అపో.పౌలు శరీరము సంఘము అను పదములను పర్యాయ పదములుగా వాడాడని ఇంతకు ముందే గమనించాము (ఎఫెసీ 1:22,23; 5:23; కొలస్స 1:18).
2. ఎఫెసీ 4:15, 16లోను, కొలస్స 2:19లోను సంఘమును అనేక అవయవములు గల శరీరముగా పౌలు వర్ణించాడు. ఆ శరీరమునకు క్రీస్తు శిరస్సయి యున్నారు (1 కొరింధీ 12:21-31; రోమా 12:4,5).

**బి. యేసు ఒక్కడు మాత్రమే ఆయన ఆత్మీయ శరీరమునకు శిరస్సు**

1. అనగా యేసు మాత్రమే దాని మెదడు, నోరు అయ్యున్నారు.
2. మన ప్రభువు మాత్రమే దాని డైరెక్టరు, నాయకుడు
3. యేసుక్రీస్తు తన శరీరములో ముఖ్య స్థానము కలిగియున్నారు.
4. ఆయన శరీరములో యేసు ఒక్కడే అత్యున్నత స్థానములో యుండును.
5. ఆయనే మార్గదర్శకుడు గనుక ఆయనను బట్టియే శరీరము నడిపించబడును.

సి. మరి ఎవడు, ముఖ్యముగా ఏ

మానవుడు మన ప్రభువు యొక్క ఆత్మీయ శరీరముకు భూమిమీద శిరస్సుగా లేనేలేడు.

**యేసుక్రీస్తు ఆయన ఆత్మీయ గృహము లేక కుటుంబమునకు శిరస్సయి యున్నారు :**

ఎ. యేసు తన ఆత్మీయ గృహముకు శిరస్సయి యున్నారని అపో.పౌలు విశదీకరించాడు.

1. దేవుని మందిరము, సంఘము అను పదములను పర్యాయ పదములుగా అతడు వాడి యున్నాడు (1తిమో 3:15).
2. దేవుని మందిరమే దేవుని గృహము.
3. యేసుక్రీస్తు తన యిల్లంతటిపై యున్నాడని హెబ్రీ లేఖకుడు వ్రాసి యున్నాడు (హెబ్రీ 3:2-6)

**బి. యేసుక్రీస్తు ఒక్కరు మాత్రమే ఆయన ఆత్మీయ గృహము పై శిరస్సుగా యున్నారు.**

1. అనగా ఆ గృహమునకు ఆయనే మెదడు, నోరు.
2. ఆయన ఒక్కడు మాత్రమే దాని నాయకుడు, మార్గదర్శకుడు.
3. తన ఆత్మీయ గృహములో ఆయన మాత్రమే ఘనత వహించును.
4. తన ఆత్మీయ గృహములో యేసు క్రీస్తు శిఖరాగ్రస్థానము కలిగి యున్నారు.

సి. మరియెవరు, ముఖ్యముగా భూమి మీద మరిఎవరు ఆయన గృహమునకు శిరస్సుగా లేనేలేరు.

**'శిరస్సు' అనే ఈ స్థానమును గూర్చి లేఖనాల్లో క్రీస్తును గూర్చి చెప్పబడినవి. తదితరవిషయాల్లో కూడ ఆయనే శిరస్సు :**

ఎ. యేసుక్రీస్తు మూలకు తలరాయి అయ్యెను (కీర్తన 118:22; మత్తయి 21:42, 43; మార్కు 12:10; లూకా 20:17; అపో. 4:11; ఎఫెసీ 2:20; 1పేతురు 2:6,7).

**మూలరాయి :** రెండు గోడలను కలుపు మూలరాయి ఆ రెంటిని కలుపును; మరి ముఖ్యముగా భవనము యొక్క పునాదిలో మూలరాయియే తల (ముఖ్య) రాయి అగును. రాతితో కట్టబడే భవనాలలో ఈ మూలరాయి తగు రీతిగా చెక్కబడుట ద్వారా రెండు గోడలను, తదుపరి భవనము నంతటిని కలుపును, ఏకము చేయును.

1. యూదులు నిరాకరించిన మూల రాయిని గూర్చిన ప్రవచనములో వారు యేసుక్రీస్తును నిరాకరించినా, దేవుడు ఆయననే తలరాయిగా చేసారు (ఆది. కా. 49:23; యెషయా 28:16; రోమా 9:33)
2. సజీవ రాళ్లవలెయున్న క్రైస్తవులతో



నిర్మించబడిన ఆత్మీయ గృహమునకు లేక మందిరమునకు యేసు క్రీస్తు ముఖ్యమైన మూలరాయిగా యున్నారు (1 పేతురు 2:5-7),

బి. యేసుక్రీస్తు ప్రతి పురుషునికి శిరస్సుగా యున్నారు (1 కొరింథీ 11:3).

సి. యేసుక్రీస్తు సమస్త ప్రధానుల కును, అధికారులకును శిరస్సై యున్నారు (కొలస్స 2:10).

**ముగింపు :**

1. సంఘము, శరీరము, మందిరము, యిల్లు అనుపదము ఒకే దానిని వర్ణించుటకు వాడబడిన వివిధ పదములు.
2. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నందున, శరీరము సంఘము ఒక్కటే అయ్యున్నందునను, మన ప్రభువు తన గృహమునకును శిరస్సయి యున్నారు (ఎఫెసీ 1:22, 23).
3. కొలస్స 1:18లో ఈ వివరణ ఇయ్యబడియున్నది.
4. యేసుక్రీస్తు తన ఆత్మీయ గృహమునకు. శిరస్సయియున్నారు
5. నిస్సందేహముగా యేసుక్రీస్తు తన సంఘమునకు, శరీరమునకు, గృహమునకు శిరస్సయి యున్నారు.

**ఆహ్వానము :**

1. యేసుక్రీస్తు నీ జీవితానికి శిరస్సు కాకపోతే నీవు సువార్తకు లోబడాలి (రోమా 6:17; 2 థెస్స 1:7-9).
2. ఆయనకు విధేయులైన వారికి యేసుక్రీస్తు రక్షకుడైయున్నారు (హెబ్రీ 5:8-10)

# నీవు ధర్మశాస్త్రమును ప్రేమించుచున్నావా?

## (Do you Love the Law?)

*- Johny Hautchison*




దేవుని వాక్యమును గూర్చి కీర్తనా కారుడు ఇట్లు పలికాడు. "నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను" (కీర్తన 119:97). కీర్తనాకారుడు దేవుని వాక్యమును ప్రేమించాడు. దినమెల్ల అతడు దానిని ధ్యానించేవాడు. దేవుని వాక్యమును పఠించి ధ్యానించుటకు వారములో ఎన్ని గంటలు నీవు వెచ్చించుదువు? నీవు దేవుని ధర్మశాస్త్రమును ప్రేమించుచున్నావా? దినమెల్లా దానిని ధ్యానించుచున్నావా?

విచారం యేమంటే ఆదివారమున ఆరాధనకు వచ్చినప్పుడు మాత్రమే అనేకులు తమ బైబిలును తెరచుదురు. గాని తమ యింటిలో ఎన్నడు బైబిలును చదువరు. అది సరిపోవునా? దేవుని వాక్యము యెడల నీకున్న యదార్థమైన ప్రేమను అది చూపించుచున్నదా? దేవుని ధర్మశాస్త్రమును ఎరుగకుండా ఎవడు

దానిని ప్రేమించలేదు.

నేడు జీవించుచున్న ప్రతి వ్యక్తి దేవుని చట్టమైన క్రొత్త నిబంధనకు బద్ధుడైయున్నాడు. అంత్యదినమందు మనందరికి తీర్పు తీర్చునది అదియే (యోహాను 12:48). అయినను అనేకులు దానిని గూర్చి ఎరుగకున్నారు. వారి జీవితములో ప్రాముఖ్యమైన నిర్ణయములను క్రొత్త నిబంధనను బట్టి గైకొనరు. అందువలన వారు కాని సంగతులను ఎంచుకొంటారు. తత్ఫలితముగా వారి ఆత్మలకు నిత్యత్వములో హాని కలుగజేసికొందురు. "నా జనులు జ్ఞానము లేనివారై నశించుచున్నారు" అని హోషేయ పలికిన మాట నేటికిని యదార్థమే (హోషేయ 4:6). నీవు దేవుని ధర్మశాస్త్రమును ప్రేమించువాడవైతే దానిని పఠించుటకు, తెలిసికొనుటకు తప్పక ప్రయత్నము చేయుదువు. దేవుని చట్టమునకు విరుద్ధముగా నడుచుకొనుచు దానిని ప్రేమించుచున్నానని ఎవడును చెప్పనేరడు. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా మాటలను గైకొందురు" అని యేసు అందుకే చెప్పారు (యోహాను 14:15). యేసు ఆజ్ఞాపించిన వాటిని చేయకుండా ఎవడును ఆయనను ప్రేమించలేదు.

"మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట, ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు" అని క్రొత్త నిబంధన చెప్పుచున్నది (1యోహాను 5:3). దేవుని వాక్యమును ఎరిగియుండియు దానిని ఉల్లంఘించుటకు నిశ్చయించుకొనినవాడు బుద్ధిపూర్వకముగా పాపము చేయుచున్నాడు. ఏలయనగా "మనము సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల పాపములకు బలి యికను ఉండదుగాని, న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు ఇకను ఉండును" (హెబ్రీ 10:26,27). మనలో ప్రతివాడు దేవుని వాక్యమును గ్రహించి, విధేయులై దానిని ప్రేమించువారై యుండవలెనని మా యొక్క నిరీక్షణ. దేవుని వాక్యమును ప్రేమించుట వలన కలుగు ఆశ్చర్యమైన ఫలితములను గూర్చి కీర్తనాకారుడిట్లు వ్రాసాడు. "నీ ధర్మశాస్త్రమును ప్రేమించువారికి ఎంతో నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియు లేదు" (కీర్తన 119:165).

దేవుని వాక్యము భారమైనదని, కఠినమైనదని తలంచుట కంటే, అది మన జీవితములనెట్లు మార్చునో తలంచవలసియున్నది. అది ఎల్లప్పుడు మనకు మేలు చేయును. దేవునితో ఇప్పుడును, నిత్యమును సమాధానము కలిగియుండుటకు దేవుని ధర్మశాస్త్రము మనకు సహాయము చేయును. "ప్రభువా నేను నీ వాక్యమును ప్రేమించుచున్నానని" నీవు చెప్పగలవా?

**– జానీ హచ్చిసన్**

# లేఖనములను గూర్చి పాటించదగు కొన్ని సలహాలు

## (Some practical instructions about scriptures)

*- Wayne Barrier*



అపో.పౌలు తిమోతికి, మనకును లేఖనములను గూర్చి యిచ్చిన సలహాలు అనుసరించదగినవి. క్రైస్తవ లోకములో నేడున్న విభజలన్నిటి వలన, బైబిలు సంబంధమైన నడిపింపు మనకవసరము 2 తిమోతి 2:14-17లో ఇట్లు వ్రాయబడి యున్నది:


"దేవుని యెదుట యోగ్యునిగాను సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా విభజించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనుబరచు కొనుటకు జాగ్రత్త పడుము. అపవిత్రమై వట్టి మాటలకు విముఖడవై యుండుము. అట్టి మాటలాడువారు మరియెక్కువగా భక్తిహీనులగుదురు".

ఈ హెచ్చరికలు నేరుగా యున్నవి. సుళువుగా అర్థము చేసికొనవచ్చును. గాని అవి అనుసరించుట అంత సులభముకాదు. దేవుని వాక్యమును సరిగా గ్రహించుకొనుటకు ఎక్కువ సమయము పట్టును. గ్రహించుకొనుటకు విశ్వాసులు తరుచు సమయము వెచ్చించరు. దేవుని వాక్యాన్ని సంపూర్ణముగా గ్రహించుకొనుటకు ప్రయత్నించరు.

తదుపరి లేఖనముల సర్వాధి

కారాన్ని వక్కాణించుచు పౌలు ఇట్లు చెప్పాడు: "క్రీస్తు యేసు నందు సద్భక్తితో బ్రదుకునుద్దేశించు వారందరు హింస పొందుదురు. అయితే దుర్జనులును వంచకులును ఇతరులను మోసపరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు. క్రీస్తు యేసు నందుంచ టకును తప్పుదిద్దుటకును నీతియందు శిక్ష వేయుటకును ప్రయోజనకరమై యున్నది." (2తిమోతి 3:12-17).

ఈ లేఖన భాగము విపులముగా యున్నది. అయినను శక్తివంతమైనది. దేవునికి లోబడి ఆయనను సంతోష





వలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీవెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటి యందు నిలకడగా యుండుము. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్య మునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును ఖండించు పెట్టుటకు లేఖనములయందు మనము విశ్వాసముంచాలి. లేఖనముల కంటే ప్రాముఖ్యమైనది, ఆధారపడవలసినది మరియొకటి లేదు. నీవు బైబిలులోని 66 పుస్తకముల సందేశమును గ్రహించావా? మన జీవితములను విశ్వాసము ద్వారా దేవుని నొద్దకును ఆయన కుమారుడైన యేసునొద్దకును అవి మనలను నడిపించే శక్తి గలవి!

**వేయిన్ బేరియర్**

# విత్తనములో నిరీక్షణయున్నది

## (Hope in the seed)

***- Roger Dickson***



ఏదెను వనములో ఆదాము పాపము చేసినపుడు అతడు ఆత్మీయ ముగా మృతి బొందెను (రోమా 5:12). అతడు జీవవృక్షము నుండి వేరు చేయబడెను. తద్వారా మానవ జాతి నంతయు అతనితో తీసికొని పోయెను. ఇప్పుడు మనందరము అతని పాప పర్యవసానాన్ని యను భవించుచున్నాము. (2 కొరింథీ 15:20-22).

ఇంత ఘోరమైన మానవ విషాదము మధ్యలో దేవుడు పాప విడుదలకొరకైన వాగ్దానమును చేసారు (అది.కా. 3:15). పాత నిబంధన యంతటి లోనూ రాబోవు చున్న మెస్సీయను గూర్చి వందలాది ప్రవచనములు చేయబడ్డాయి. ఆయన వచ్చి మానవ పాప పరిహారమును చెల్లిస్తాడు. ఈ ప్రవచనము లన్నియు యేసును గూర్చి చేయబడినవి. మనలను దేవుని యొద్దకు తిరిగి చేర్చుటకు ఆయన సిలువపై మరణిస్తారు. తదుపరి మనందరం భయపడు భౌతిక మరణము నుండి తప్పించుకొను మార్గమును కూడా మనకు యిస్తారు (హెబ్రీ 2:14).

మానవజాతి కంతకు రక్షకునిగా యుండు ఆయనను అబ్రహాము సంతతి ద్వారా తీసుఇకొనవచ్చుటకు దేవుడు ఏర్పాటు చేసుకొన్నారు. "భూమి యొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వ దింపబడును" (ఆది.కా12:3). క్రీస్తు పూర్వము 2000 సం॥లో చేయబడిన ఈ వాగ్దానము మొదలుకొని, దేవుడు ప్రజలకు పదేపదే రాబోవుచున్న ఆశీర్వాద మును గూర్చి, ప్రజల యొక్క పాప భారమును మోయు వానిని గూర్చి

జ్ఞాపకము చేయుచు వచ్చారు. (యెషయా 53). ఆ వాగ్దానము అబ్రహాము సంతతివారికి మాత్రమే గాక, భూమిపైనున్న సమస్త జనాంగములకు వర్తించును. మానవాళికై దేవుడు చేసిన వాగ్దానమది.

## ఆ విత్తనము :

గనుక ఆ యాశీర్వాదము ఎవరు? దేవుడు అబ్రహాముతో నీ సంతానమందు భూలోక వంశము లన్నియు ఆశీర్వదింప బడునని చెప్పి మీపితరులతో చేసిన నిబంధనకును మీరు వారసులైయున్నారు. దేవుడు తన సేవకుని పుట్టించి మీలో ప్రతీవానిని వాని దుష్టత్వము నుండి మళ్లించుట వలన మిమ్ము నాశీర్వదించు టకు ఆయనను మొదట మీ యొద్దకు పంపెను" (అపొ.కా3:25-26).

## ఈ అబ్రహాము సంతతి యెవరు?

సమస్త జనాంగములను ఆశీర్వ దించు ఈ అబ్రహాము సంతతి యేసు క్రీస్తు. "అబ్రహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను. ఆయన అనేకులను గూర్చి అన్నట్లు – నీ సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్లే, నీ సంతా నమునకును అనెను. ఆ సంతానము క్రీస్తు" (గలతీ 3:15-16). గనుక ఆ సంతానము యేసు క్రీస్తే! ఆదాము పాపము చేయగా దేవుడు వాగ్దానము చేసిన స్త్రీ సంతానము ఈయనే! సాతాను యొక్క తలను చితకగొట్టు వాడును ఈయనే! (ఆదికా. 3:15).

## ఆశీర్వాదము !

ఈ సంతానము ద్వారా అబ్రహామును కలుపు ఆశీర్వాదమేమిటి? బైబిలు ఇట్లు జవాబిచ్చుచున్నది: "దేవుడు విశ్వాసమూలముగా అన్యజనులను నీతి మంతులుగా తీర్చునని లేఖనము ముందుగా చూచి నీ యందు అన్యజనులందరును ఆశీర్వదింప బడుదురని అబ్రహామునకు సువార్తను ముందుగా ప్రకటించెను" (గలతీ 3:8). సర్వలోకమునకు ప్రకటింపబడే సువార్తను గూర్చి ఇక్కడ చెప్పబడినది.

## అబ్రహాము యొక్క ఆశీర్వాద మేమిటి?


ఈ లోక పాపమును తీసివేయు సంతానమును గూర్చిన వార్తయే ఈ సువార్త. ఆయన మనలను నీతి మంతులుగా తీర్చును (రోమా 3:20; గలతీ 2:16). ఆయన తన రక్తము ద్వారా మనలను దేవునితో సమాధాన పరచును (రోమా 5:10-11). ఈ రీతిగా ఆయన యందు విశ్వాసముంచు వారందిరినీ యేసు దీవించును. మనం ఆయన సువార్తకులోబడాలి. ఈ లోక పాపము లను మోసికొను పోవు దేవుని గొర్రెపిల్ల ఆయనే! (యోహాను 1:29)

**రోజర్ డిక్సన్**

# పేతురు యొక్క విశ్వాసము

## (Peter's Faith)

*- O.P. Baird*



యేసు ప్రభువు బహిరంగ సువార్త చేయుటకు పూర్వము ఆయన త్రోవను సరాళము చేయుటకు దేవుడు బాప్తిస్మమిచ్చు యోహానును పంపెను. "ఆ దినముల యందు బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి పరలోక రాజ్యము సమీపించియున్నది. మారు మనస్సు నొందుడి" యని బోధించుచు ప్రజలకు బాప్తిస్మమిచ్చు చుండెను. ప్రజలందరు బాప్తిస్మము పొందినప్పుడు యేసు కూడ బాప్తిస్మము పొంది ప్రార్థన చేయుచుండగా ఆకాశము తెరువబడి పరిశుద్ధాత్మ శరీరాకారముతో పావురము వలె ఆయన మీదికి దిగివచ్చెను. అప్పుడు నీవు నా ప్రియ కుమారుడవు, నీ యందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను" (లూకా 3:1-22)

యేసు ప్రభువు బాప్తిస్మము పొందక ముందు ఆయన నీతిమంతుడని యోహాను

ఎరుగును గాని ఆయనే క్రీస్తు, మెస్సీయా యని ఎరుగడు. "నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్ళలో బాప్తిస్మ మిచ్చుటకు నన్ను పంపినవాడు నీవెవని మీద ఆత్మ దిగి వచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మలో బాప్తిస్మ మిచ్చువాడు అని నాతో చెప్పెను. ఆయనే దేవుని కుమారుడని నేను తెలిసికొని సాక్ష్యమిచ్చితిననెను" (యోహాను 1:32-34).

## పేతురు రక్షకుని కలిసికొనుట

"మరునాడు యోహానును అతని శిష్యులలో ఇద్దరును నిలుచుండగా అతడు నడుచుచున్న యేసువైపు చూచి ఇదిగో దేవుని గొర్రెపిల్ల అని చెప్పెను. అతడు చెప్పిన మాట ఆ యిద్దరు శిష్యులు విని యేసును వెంబడించిరి.

యోహాను మాటవిని ఆయనను వెంబడించిన యిద్దరిలో ఒకడు సీమోను పేతురు యొక్క సహోదరుడైన అంద్రెయ. అతడు మొదట తన సహోదరుడైన సీమోనును చూచి మేము మెస్సీయను కనుగొంటిమని అతనితో చెప్పి యేసునొద్దకు అతని తీసుకొనివచ్చెను.

యేసు అతనివైపు చూచి నీవు యోహాను కుమారుడవైన సీమోనువు. నీవు కేఫా అనబడుదువని చెప్పెను. కేఫా అనుమాటకు రాయి అను అర్థము" (యోహాను 1:35-42)

## పేతురు విశ్వాసమును ఒప్పుకొనుట

యేసు యొక్క బోధలును ఆయన అద్భుత కార్యములును చూచిన శిష్యులు ఆయనే క్రీస్తు అని గాఢముగా విశ్వసించిరి. గాని ఆయన బోధలను వినిన వారందరు నమ్మలేదు.

యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతమునకు వచ్చి మనుష్య కుమారుడెవరని జనులు చెప్పుకొను చున్నారని తన శిష్యుల నడుగగా, కొందరు బాప్తిస్మమిచ్చు యోహాననియు కొందరు ఏలియా అనియు, కొందరు యిర్మియా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి. అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారినడిగెను. అందుకు సీమోను పేతురు నీవు సజీవుడవగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పాడు. అందుకు యేసు సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతినీకు బయలు పరచెనేగాని నరులు నీకు బయలుపరచలేదు" అని చెప్పెను (మత్తయి 16:13-17). అదే రకమైన విశ్వాసము నేడు మనకు దీవెనల నిచ్చును. అయితే పేతురు కాలములో వలె నేడును ప్రజలు యేసును గూర్చి రకరకాల భావములను కలిగియుండిరి.

తదుపరి యేసు కపెర్నహూములో

బహుజన సమూహములకు బోధించు చుండెను. వారిలో అనేకులు ఆయన బోధను గ్రహించుకోలేదు గనుక వెను దిరిగిరి. ''కాబట్టి యేసు మీరును వారితోకూడ వెళ్ళిపోవలెనని యున్నారా? అని పండ్రెండు మందిని అడుగగా, సీమోను పేతురు, ప్రభువా యెవని యొద్దకు వెళ్లుదుము? నీవే నిత్య జీవపుమాటలు గలవాడవు నీవే దేవుని పరిశుద్ధుడవని యెరిగి విశ్వసించు చున్నామని ఆయనతో చెప్పెను'' (యెహాను 6:67-69), శిష్యుల గ్రహణశక్తి మితమై యుండినను, వారి విశ్వాసమువలన యేసు నందు విశ్వాస ముంచి ఆయన బోధలను సత్యమని అంగీకరించారు. యేసు నందలి విశ్వాసి నేడును అదే ప్రక్రియను కలిగి యుండును.

నిత్య జీవపు మాటలు నేడు మనము కలిగియున్నాము. యేసు శిష్యులను విడిచి వెళ్ళిపోయినప్పుడు. ఆయన సత్యవాక్యమును బయలు పరచుటకు వారియొద్దకు పరిశుద్ధాత్ముని పంపెను. ఆయన వాక్యమును వారు క్రొత్త నిబంధన రూపమున నేడు మనకిచ్చారు. మన విశ్వాసము వాక్యమును వినుట ద్వారా లేదా చదువుట ద్వారా కలుగును (రోమా 10:17; యెహాను 20:30-31). యేసు సిలువ వేయబడక ముందు రాత్రి ఆయన తన శిష్యుల కిట్లు చెప్పెను: "నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేకములున్నవి గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యము లోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమీ బోధింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును, గనుక నన్ను మహిమపరచును. తండ్రికి కలిగిన వన్నియు నావి అందుచేత ఆయన నా వాటిలోనివి తీసుకొని మీకు తెలియ జేయును" (యోహాను 16:13-15).

ఫిలిప్పయిలోను, కపెర్నహూము లోను పేతురు ఒప్పుకొనినంటి విశ్వాసమును నేడు మనము కలిగి యున్నామా? అట్లయితే మనము క్రీస్తు నందు విశ్వాసముంచి మన నమ్మకను సంపూర్తిగా ఆయనయందు యుంచు దుము. మరియు ఆయన వాక్యము నంతటికీ విధేయత చూపుటకు మన హృదయములను తెరచియుంచుదము. ఏలయనగా ఆయన సజీవుడైన దేవుని కుమారుడైన క్రీస్తు!


**ఓ.పి.బైర్డ్**



# దైవారాధన యనగా అది....

## (The worship of God is....)


*- Ron Bryant*



**అని నర్దేశించబడినది.**

దేవుని ఆరాధన నిర్దేశించ బడినదని చెబితే సరిపోతుంది: 'సమస్త దేశము లారా, యెహోవాకు ఉత్సాహధ్వని చేయుడి: సంతోషముతో యెహోవాను సేవించుడి. ఉత్సాహగానము చేయుచు ఆయన సన్నిధికి రండి. యెహోవాయే దేవుడని తెలిసికొనుడి. ఆయనే మనలను పుట్టించెను మనము ఆయన వారము. మనము ఆయన ప్రజలము, ఆయన మేపు గొర్రెలము. కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించుడి. ఆయనను స్తుతించుడి. ఆయన నామమును ఘనపరచుడి. యెహోవా దయాళుడు, ఆయన కృప నిత్యముండును. ఆయన సత్యము తరతరములుండును (కీర్తన 100:1–4).

ఆరాధనలో యేమి ఉండాలో,



యేమిచేయాలి ఎట్లు చేయాలో దేవుడే నిర్దేశించాడు. అందువలన వాటిలో మనకు స్వేచ్ఛ అంటూ ఏమీలేదు. మనం చేయుచున్నది పరిశుద్ధంగా ఉండా లంటే, వ్యక్తిగత సంతోషము, వ్యక్తిగత కోరికలు, స్వేచ్ఛానుసారమైన సంగతులకు దానిలో తావులేదు. దేవుడు యేమి నిర్దేశించాడో అదే సరియైనది, ప్రయోజకరమైనది.

## అది పవిత్రమైనది

తదుపరి దేవుని ఆరాధన పవిత్ర మైనది. నిష్కల్మష హృదయముతో కూడిన భక్తి. సద్వర్తనతో కూడిన నైతికత, లేఖనములనతిక్రమించని క్రమశిక్షణ, నిస్వార్ధ పరమైన స్తుతి ఇవన్నియును పవిత్ర ఆరాధనలో ప్రస్ఫుటమగును.

‘‘యెహోవా పర్వతమునకు ఎక్కదగినవాడెవడు? ఆయన పరిశుద్ధ స్థలములో నివసింపదగిన వాడెవడు? వ్యర్థమైన దానియందు మనస్సు పెట్టకయు, కపటముగా ప్రమాణము చేయకయు నిర్దోషమైన చేతులును, శుద్ధమైన హృదయము కలిగినవాడే. వాడు యెహోవా వలన ఆశీర్వాదము నొందును” (కీర్తన 24:3-5).

ప్రార్థించు వాని హృదయము ఒక చోట, పెదవులు వేరొక చోట యుండు వాని ఆరాధన వ్యర్థము. అది అంగీకార యోగ్యము కాదు (మత్తయి 15:9). అది హృదయములో నుండి వచ్చునది కాకపోతే దాని ప్రయోజననం శూన్యము. జీవితంలో పవిత్రత, తలంపులు, క్రియలలోపవిత్రత మొ॥నవి యదార్థ ఆరాధనలో భాగమై యున్నవి.

## అది నిశ్చయించుకొనినది

ఉన్నత భావముతో ప్రవేశించని ఆరాధన ఆరాధన కానేరదు. అట్లుండాలని హృదయములో ముందు గానే నిశ్చయించుకోవాలి. ఆరాధనలో మోకాళ్ళువేయుడానికి తన్ను తాను తగ్గించుకొనడానికి ఒకడు ముందుగానే నిశ్చయించుకొనును. రండి నమస్కారము చేసి సాగిల పడుదము. మనలను

సృజించిన యెహోవా సన్నిధిని మోకరిం చుదము" (కీర్తన 95:7). "అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని ప్రతివాని మోకాలును యేసు నామమున వంగు నట్లును, ప్రతివాని నాలుకయు తండ్రి యైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును. దేవుడు ఆయనకు అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహిం చెను" (ఫిలిప్పీ 2:9-10).

ఒకడు హృదయములో నిశ్చయించు కొని తన్ను తాను తగ్గించుకొని, తండ్రియైన దేవుని వెదకుచు, స్తుతించుచు ఆరాధనలో ప్రవేశించును. ఏకాగ్రతతో కూడిన మనస్సుతో ఆరాధకుడు తన్ను తాను సమర్దించుకొనును, దేవాదిదేవుని ఆరాధించును.

## అది నమూనా ప్రకారమైనది

విమోచింపబడిన వారి కోరిక ఆరాధన మరియు అది వారి జీవితముల నమూనాయై యున్నది. తమ జీవితము తను రక్షకునికి సమర్పించుకొనుటయే గాక, ఆయునను ఆయున చిత్తాన్ని ఘనపరచు క్రియలే ఆరాధన. మన జీవితంలో ప్రతి ఆరాధన క్రియలోను పరిశుద్ధ దేవునికి లోబడి పనిచేయవలెను. ఆరాధనలో మనం చేయు క్రియల వలన విమోచింపబడిన వారి జీవితములు ధన్యములగును. "ఆయున జన సమూహములను పంపివేసి ప్రార్థన చేయుటకు ఏకాంతముగా కొండ యెక్కి పోయి సాయంకాలంమైనప్పుడు ఒంటరిగా ఉండెను." (మత్తయి 14:23). "కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను సమ ర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్ములను బ్రతిమాలుకొను చున్నాను" (రోమా 12:1-2). సజీవ యాగముగా సమర్పించుకొను జీవితము దేవుని కొనియాడుచు యుండును.

## అది స్తుతియై యున్నది.

ఆరాధనలో స్తుతి ప్రాముఖ్యమైనది. ఆరాధనలోయున్న సంతోషము చాల గొప్పది. అది ఆత్మను ఉద్రేక పరచును. విశ్వాసిని అది పరిశుద్ధానందము పొందు టకు ప్రోత్సహించుటకు (కీర్తన 96:9). దేవుని ఘనత ప్రభావములను కొని యాడుచు ఆత్మలో ఆనందమును, బలమును, శక్తిని పొందుచు ఆయనను స్తుతింప బాధ్యులమై యున్నాము. "కాబట్టి ఆయున ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతి యాగము చేయు దుము. అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలములు అర్పించుదము" (హెబ్రీ 13:15)

**- రాన్ బ్రాయన్ట్**

# ఆరాధన యొక్క అర్ధము

## (The Meaning of Worship)

*- J.C. Choate*



బైబిలులో వాడబడిన ఆరాధనయను పదమునకు పరిచర్య చేయుట, స్తుతించుట, ఘనపరుచుట పరిశుద్ధ తను ఆపాదించుటయని అర్ధము. అది అర్ధ రహితముగా యుండాలంటే ఆరాధనా మూర్తి ఆదేశించిన విధముగా జ్ఞానము గలవాడు అయాక్రియలను చేయాలి.

**పరిచర్య ద్వారా మనము ఆరాధింతుము :** పరిచర్య అను మాటకు సేవచేయుట, విధేయత కలిగి యుండుట, పనిచేయుట, కొని యాడుట, అను భావములున్నవి. దేవుని బిడ్డయైన వాడు సేవకుడని బైబిలు చిత్రీకరించు చున్నది. ప్రభువు అతని యజమాని. పౌలు తానొక దాసుడనని పదేపదే చెప్పుకొన్నాడు. "యేసుక్రీస్తు దాసుడను, అపొస్తలుడు గానుండుటకు పిలువబడిన వాడునైన పౌలు" అని రోమా 1:1లో తన్ను గూర్చి పరిచయం చేసికొన్నాడు. పేతురు, యాకోబులు కూడా తమ్మును గూర్చి అట్లే చెప్పుకొన్నారు (2 పేతురు 1:1; యాకోబు 1:1). అట్లనుటలో వారి యొక్క ఉద్దేశ్యం యేమిటి? ఇప్పుడు వారు ప్రభువును సేవించుచున్నామని వారి భావన; తమ సమస్తాన్ని ఆయనకు సమర్పించారు. మనం కూడ అట్లే చేయాలి. పౌలు ఇట్లు హెచ్చరించాడు.

"ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము. దాని అంతము నిత్యజీవము" (రోమా 6:22).

దేవుడు కోరు సేవ ఎట్టిదో ఎరుగు నిమిత్తము ఇప్పుడు కొన్ని లేఖన భాగములను గమనించుదము: "యూదుల కుట్రల వలన నాకు శోధనలు సంభవించినను, కన్నీళ్లు విడుచుచు పూర్ణమైన వినయ భావముతో నేనేలాగున ప్రభువును సేవించుచుంటినో మీకే తెలియును" (అపో.కా. 20:19). "మీకున్న మేలైనవి దూషణ పాలు కానియ్యకుడి. దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని నీతియు సమాధానమును, పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది. ఈ విషయము నందు క్రీస్తుదాసుడైన వాడు దేవునికి ఇష్టుడును మనుష్యుల దృష్టికి యోగ్యుడై యున్నాడు. కాబట్టి సమాధానమును పరస్పర క్షేమాభివృద్ధియు కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము'' (రోమా 14:16- 19). "ఆసక్తి విషయములో మాంద్యులు కాక ఆత్మయందు తీవ్రత గలవారై ప్రభువును సేవించుడి" (రోమా 12:11).

**మన పరిచర్యను గూర్చి పౌలు ఇట్లు చెప్పుచున్నాడు:** "కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది'' (రోమా 12:1). "మనుష్యులకు చేసినట్టు గాక ప్రభువుకు చేసినట్లే యిష్టపూర్వకముగా చేయుడి" (ఎఫెసీ 6:7).

తుయతైరలోని సంఘ ముతో ప్రభువు ఇట్లు చెప్పారు: "నీ క్రియలను, నీప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును నేనెరుగుదును. నీ మొదటి క్రియలకన్నా నీ కడపటి క్రియలు మరి యెక్కువైనవని నేనెరుగుదును" (ప్రకటన 2:19).

ఆరాధన పరిచర్యను గూర్చి తరుచు మనం చెప్పుకొంటాము. యిది కరక్టే, ఏలయనగా మనం దేవుని సేవ చేయుచున్నాము. ఇంకొకమాటలో మన జీవితాలు దేవుని సేవలో వాడబడు చున్నవి. ఈరీతిగా మనం ఆయనను ఆరాధించుచున్నాము. మనం ఆయనను సేవించకుండా, ఆదివారముననే గాని, మరి ఎప్పుడైన గాని ఎట్లు ఆరాధించ గలము?

**2. మనము ప్రభువును స్తుతించుట ద్వారా ఆయనను ఆరాధింతుము :** పౌలు సీలాలు చెరసాలలో వేయబడినప్పుడు "మధ్య రాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి; ఖయిదీలు వినుచుండిరి" (అపో.కా. 16 :25). మనము ఆయన మహిమకు కీర్తి

కలుగజేయవలెనని దేవుడు క్రీస్తునందు మనలను తన స్వాస్థ్యముగా ఏర్పరచె నని పౌలు ఎఫెసీ 1:12లో చెప్పి యున్నాడు. "కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పు కొనుచు జిహ్వాఫలము అర్పించుదము" (హెబ్రీ 13:15), "నశించిపోవు సువ ర్ణము అగ్నిపరీక్షల వలన శుద్ధపరచబడు చున్నదిగదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలతో పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును ఘనతయు కలుగుటకు కారణమగును" అని పేతురు చెప్పు చున్నాడు (1 పేతురు 1:7). "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించు నట్టు బోధింపవలెను, ఒకడు ఉపచార ము చేసిన యెడల దేవుడనుగ్రహించు సామర్థ్యమును పొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమ పరచ బడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమేన్" (1పేతురు 4:11).

మనం అన్ని విషయములలో క్రియలలో గాని, మాటలలో గాని దేవుని మహిమ పరచవలెను. మరీ ముఖ్యముగా ప్రభువు దినమున ఆయనను ఆరాధించు టకు కూడినప్పుడు, ప్రభువును స్తుతించు టకు కూడుకొందుము. వాక్య పఠనము, ప్రార్థన, పాటలు, కానుకలు ద్వారా మనం ఆయనను కొనియాడుదుము.

**3. మనం ఆయనను ఘన పరుచుట ద్వారా ఆయనను అరాధింతుము :** యేసు ఇట్లు చెప్పారు "తండ్రిని ఘనపరచు నట్లుగా అందరు కుమారుని ఘనపరచవలెనని తీర్పుతీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు. కుమారుని ఘనపరచని వాడు తండ్రిని ఘనపరచడు" (యోహాను 5:23). "సకల యుగములలోను రాజై యుండి, అక్షయుడును, అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు, మహి మయు యుగ యుగములు కలుగును గాక, ఆమెన్" (1 తిమో 1:17). మనలను రక్షించినవాడు ప్రభువే, దీవించువాడును ఆయనే. శ్రేష్టమైన జీవితమును గూర్చి ఆయన మనకు నిరీక్షణ యిచ్చును. గనుక ప్రభువుకే మనము ఘనత నీయాలి.

**4. మనం ఆయనను మహిమ పరచుట ద్వారా ప్రభువును ఆరా ధింతుము :** మహిమ పరుచుట అంటే ఘన పరుచుట, కీర్తించుట, కొనియా డుట, ఆరాధన యొక్క అర్థమే యిది. ఇందు విషయమై కొన్ని లేఖనములను గమనించుదము: మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియైన దేవుని మహిమ పరచు నిమిత్తము, క్రీస్తుయేసు చిత్త ప్రకారము ఒకనితో ఒకడు మనస్సు కలిగినవారై యుండు నిమిత్తము ఓర్పు నకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు

అనుగ్రహించును గాక!" (రోమా 15:6). "మీరు మీ సొత్తుకారు, విలువపెట్టి కొనబడిన వారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" (1 కొరింథీ 6:20). "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గు పడక ఆపేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను" (1పేతురు 4:16). దేవుని వైపే మన జీవితం సూచిస్తు యుండాలి. ఆయనను హెచ్చించాలి, ఘనపరచాలి. ఆయన నామమును హెచ్చిస్తూ మహిమ పరచాలి. ఆయనతో పోలిస్తే మనం ఎందుకు పనికిరాము. ప్రతి ఆదివారము సంఘముగా కూడు కొనునప్పుడు మన దృష్టి, మనస్సు అంతా ఆయన వైపే కేంద్రీకృతమై యుండాలి. ఆరాధన అంతటిలోను ఆయనను మహిమ పరచాలి.

**5. భయభక్తులు ప్రదర్శించుట ద్వారా మనం ప్రభువును ఆరాధింతుము:** దేవుడు మన సృష్టి కర్త, క్రీస్తు మన రక్షకుడు. మనం ఆయనను గౌరవించాలి. ఆయన మాటలకు లోబడాలి. ఆయన యెదుట మనం తగ్గించుకోవాలి. ఆయన యెదుట భయముతో కూడిన భక్తి కలిగి యుండాలి. "ఆయన నామము పరిశు ద్ధమైనది, పూజింప తగినది" యని కీర్తనకారుడు ఎప్పుడో చెప్పి యున్నాడు (కీర్తన 111:9). అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" (హెబ్రీ 12:28).

మనం దేవుని ప్రేమించి, తగ్గించు కొని, కృతజ్ఞతతో ఆయనకు లోబడి నప్పుడే మన హృదయమును ఆయన ఎదుట కుమ్మరించగలము. ఆయనను ఆరాధించి కీర్తించగలము మరియు మాట చేతగాని, క్రియచేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రి యైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరట చేయుడి" (కొలస్స 3:17).

కొందరు అలవాటును బట్టియే ఆరాధనకు వెళ్లుదురు. అలవాటు ప్రకారము ఆరాధన క్రియలు చేయుదురు గాని నిజానికి ఆరాధించరు. అట్లుగాక మనం ఆరాధన చేయునప్పుడెల్లా నిష్కపట ముగా, మనస్పూర్తిగా, శుద్ధహృదయ ముతో ఆరాధింతము. గ్రహించుకొని ఆరాధింతము. తద్వారా ఆశీర్వదించ బడుదము గాక!

**– జె.సి. ఛోట్**



# యెరూషలేముకు పోవుట మీకు బహు కష్టమా?

## (Is it too far to Jerusalem?)

***- W. Douglus Harris***

"యెరూషలేమునకు పోవుట మీకు బహు కష్టము" ఈ మాటలు ఇశ్రాయేలు రాజైన యరొబాము పలికెను. ఈ సందర్భమును తెలిసికొనుటకు మీరు 1 రాజులు 28వ అధ్యాయమును పూర్తిగా చదవవలెను.

ఈ అధ్యాయములో ఇశ్రాయేలీయులు రెండు రాజ్యములుగా విడిపోవుట మనము చూడలము. సొలొమోను కుమారుడైన రెహబాము రాజైన తరువాత యిది సంభవించెను. అతడు ప్రజల బాధలను నివారించుటకై వృద్ధులైన సలహాదారులను గాక తనతో యున్న యువకుల సలహాలను పాటించుట వలన ఈ విభజన జరిగెను. తత్ఫలితముగా పది గోత్రములు రెహబాము మీద తిరుగుబాట చేసి ఐగుప్తులో తలదాచుకొన్నచున్న యరొబామును పిలిచి తమకు రాజుగా చేసుకొనిరి. అతడు వెనువెంటనే తన పలుబడిలో యున్న వారి మధ్య విగ్రహారాధనను నెలకొల్పెను.

తన ఏలుబడిలోయున్న పది గోత్రముల వారు దేవుని ఆరాధించుటకు యెరూషలేమునకు ఎక్కడ వెళ్ళిపోతారో యనే భయముతో అతడు దానులోను, బేతేలులోను రెండు బంగారు దూడల విగ్రహములను ప్రతిష్టించి వాటి ఆరాధనను ప్రోత్సహించెను. అతడు "జనులను పిలిపించి యెరూషలేమునకు పోవుట మీకు కష్టము. ఇశ్రాయేలీయులారా. ఐగుప్తుదేశములో నుండి మిమ్మును రప్పించిన దేవుడు ఇవే అని చెప్పి ఒకటి బేతేలు నందు మరియొకటి దానునందును రెండు బంగారపు దూడల ప్రతిమలను ఉంచెను'' (1 రాజులు 12:28-29). సత్యదేవుని ఆరాధించుటలో శారీరక సుఖమును, సుళువైన విధానమును నాడును నేడును కూడా ప్రమాదకరమై యున్నవి.

## గతంలో యెరూషలేము యొక్క ఆకర్షణ

యూదులకు యెరూషలేము చాలా ప్రాముఖ్యమైనది. వారికది ఒక ప్రత్యేక ఆకర్షణ, అభిమానము గల పట్టణము. అదివారి ముఖ్య పట్టణము. అక్కడ ప్రభుత్వ స్థానముండెను, వారి ఆరాధన స్థలముండెను. అదివారి "మహారాజు పట్టణము" (మత్తయి 5:35). బందీగా యుండి కూడా దానియేలు యెరూషలేము

కొరకు, దానివైపు తిరిగి ప్రార్థించాడు. యెరూషలేము గోడలు శిథిలమైన స్థితిలో యుండుట విని నెహెమ్యా నిరాశజెంది ఏడ్చాడు (దానియేలు 6:10; నెహెమ్యా 2:3). యెరూషలేమును గూర్చి యూదుల యొక్క గౌరవ ప్రేమలు భక్తి పూర్వకముగా కీర్తనలు 137:5-6లో వర్ణించబడ్డాయి.

పురాతన ఇశ్రాయేలీయులకు యెరూషలేము ఎంత ప్రాముఖ్యమో అలంకార రీతిగా క్రొత్త నిబంధన సంఘ పునరుద్ధరణకు కర్తలైన వారికి అంతే ప్రాముఖ్యము. యెరూషలేములో అపోస్తులులు పరిశుద్ధాత్మను పొందుటను పేతురు "మొదట" అని వర్ణించాడు. (అపో.కా11:15). అపో.కా.రెండవ అధ్యాయము అనేక సంగతుల కారంభమాయెను. క్రీస్తుయొక్క మరణ, సమాధి, పునరుత్థానముల సువార్త ప్రకటనకది ఆరంభమాయెను. క్రీస్తు రక్తము వలన ముద్రవేయబడిన క్రొత్త నిబంధన అమలుకు అది ఆరంభ మాయెను. రక్షణ సంకల్పము ప్రజలకా విష్కరింపబడుటకది ఆరంభమాయెను. పాపక్షమాపన నిమిత్తము క్రీస్తు నామ మున బాప్తిస్మమున కది ఆరంభమా యెను. గొప్ప ఆజ్ఞకు (మార్కు 16:15-16) విధేయత చూపుటకది ఆరంభమాయెను. యేసుక్రీస్తు అధికారము చొప్పున ప్రజలు దేవుని ఆరాధించుటకది ఆరంభమాయెను (అపో.కా2:42). అపొస్తలులు దేవుని రక్షణ షరతులను వినుటకు, బోధించు టకు అది ఆరంభమాయెను. మరీ ముఖ్య ముగా క్రీస్తు దావీదు సిహాసనాసీనుడై తన రాజ్యము నేలుటకది ఆరంభ మాయెను.

యెరూషలేము అను పదము నేడు రూపకాలంకారముగా వాడబడినది. క్రీస్తు రక్షణ సువార్త యెరూషలేములో మొట్టమొదట ప్రకటింపబడినందున, అదే సువార్తను నేడు మనము చాటునపుడు పురాతన యెరూషలేము సువార్తయని అంకార రీతిగా మనము చెప్పుకొన వచ్చును.

## నేటి మానవునికి చాలా దూరము

క్రైస్తవలోకములో నేడు యెరూషలేమునకు వెళ్లుట చాలా కష్టమని తలంచుదురు. కేథలిక్కులు ప్రొటె స్టాంటులు లేని కాలము నాటి సువార్తకు తిరిగి వెళ్లుటకు వారు ఇష్టపబడుట లేదు. వారు మానవ కల్పిత సిద్ధాంతములను, ప్రమాణ పుస్తకములను, నామములను విడిచి క్రొత్త నిబంధనను తమ మార్గదర్శిగా ఎంచుకొని పురాతన యెరూషలేము సువార్త చాటించుటకు, అనుసరించుటకు ఇష్టపబడుటలేదు. వారికి యెరూషలేముకు వెళ్లుట చాలా కష్టము! అనేకులు బంధువులు, తరములు వెంబడి ఆచరించుచున్న మత సంబంధ అలవాట్లను విడిచి యెరూషలేములో ప్రకటించబడిన సువార్తకు, సంఘమునకు మరలుట కష్టమని తలంచెదరు.

మత సంబంధముగా ఐక్యతను సాధించుట చాల కష్టమని తలంచెదరు. క్రొత్త నిబంధనలో ఇయ్యబడిన ఏడు మెట్ల ఐక్యత సూత్రమును పాటించుట కష్టమని తలంచుదురు. ఎఫీసీ 4:4–6లో ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే ఆత్మయు ఒక్కటే, శరీరమొక్కటే, నిరీక్షణ ఒక్కటే, బాప్తిస్త మొక్కటే మరియు తండ్రియైన దేవుడు ఒక్కడే అని చెప్పబడినది.

చిలకరింపు, కుమ్మరింపులు (బాప్తిస్మములుగా) ఆచరించుట సుళువే. అది అనుకూలము మరియు దైవాధి కారము లేనిది. యెరూషలేము సువార్త యైతే బాప్తిస్మమనగా నీటిలో ముంచ బడుట, అది కష్టము! (కొలస్స 2:12; రోమా 6:3–4).

యేసు క్రీస్తు అధికారము బొందిన గాన సంగీతమును బట్టి దేవుని ఆరాధించుట అనేకులకు కష్టము. పరిశు ద్ధాత్ముడు అపొస్తులుల ద్వారా గాన సంగీతమునే దృఢ పరచెను, వాద్య సంగీతమును బహిష్కరించెను (ఎఫెసీ 5:19; కొలస్స 3:16).

లేఖానార్ధమైన బాప్తీస్మమును పాటించుట మత శాఖలవారికి యెరూష లేముకు వెళ్లుట యంత కష్టము. సంఘ నిర్మాణ పద్ధతి, సంఘ విశ్వాస ప్రమా ణము, లేఖనార్ధమైన ఆరాధన, ప్రతి ఆది వారము ప్రభురాత్రి భోజనము నాచ రించుట యెరూషలేముకు వెళ్లుటయంత కష్టము.

## ముగింపు

పురాతన యెరూషలేము సువార్తకు నీవులోబడితివా? అపొ.కా. 2:37–47 నుండి రక్షింపబడుట కేమి చేయవలెనో ఆత్మావేశ అపొస్తుల నుండి తెలిసి కొనగలము. అక్కడ జనులు వాక్యమును వినిరి, యేసు యొక్క మరణ సమాధి, పురుత్ధానముల వాస్తవములను వినిరి. పరిశుద్ధాత్మ వలన వారు హృదయములో నొచ్చుకొనిరి, క్రీస్తును చంపినందున మారుమనస్సు పొందిరి. హృదయములో నొచ్చుకొనిన వారై సహోదరులారా, రక్షణ పొందుటకు మేమేమి చేయువలెనని అపొస్తులనడిగిరి. క్రీస్తు నందలి విశ్వాసులైన వారు మారు మనస్సు బొంది పాప క్షమాపణ నిమిత్తము యేసు క్రీస్తు నామమున బాప్తిసము పొందుడియని వారికి చెప్పబడగా ఇంచుమించు మూడువేల మంది బాప్తిస్మము పొందిరి. అదియే ఆరంభము. నాటి క్రీస్తు సంఘము నేటికిని అదే యెరూషలేము సువార్తను చాటుచున్నది. దేవుని వాక్యమునకు లోబడుట యెరూషలేముకు వెళ్లుట యంత కష్టము కానేకాదు!

**డగ్లస్ హేరిస్**

# సంఘూరాధన


# (Worship of the Church)

*- J.C.Choate*



రక్షణ పొందిన వారితో సంఘము సమకూర్చబడియున్నది. యేసు క్రీస్తు ద్వారా దేవుని సేవించి, ఆరాధించుటయే దాని ముఖ్యోద్దేశమైయున్నది. పౌలు ఇట్లు చెప్పెను : "మరియు మాటచేతగాని, క్రియచేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరిట చేయుడి" (కొలస్స 3:17).

**క్రొత్త నిబంధనలో మూడు రకములైన ఆరాధనలు కన్పడుచున్నవి.** మొదటిది, తెలియని ఆరాధన. పౌలు ఏథెన్సు పట్టణములో యున్న అనేక విగ్రహములను చూచి ఇట్లు చెప్పెను: "నేను సంచరించుచు మీ దేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీఠము నాకు కనబడెను. దాని మీద తెలియబడని దేవునికి అని వ్రాయబడియున్నది. కాబట్టి మీరు తెలియక దేని యందు భక్తి కలిగియున్నారో దానినే నేను మీకు ప్రచురపరచు చున్నాను" (అపొ.కా. 17:23). తెలియని ఆరాధనను జరిగించువారు ఆనాడు, ఈనాడు కూడ



కొందరు కలరు. లక్షలాది ప్రజలు విగ్రహములకు, ప్రతిమలకు మ్రొక్కుట మాత్రమే గాక, వేలకొలది ప్రజలు లేఖనములు నెరుగక అనేక మతాచారము లలోబడియున్నారు.

**రెండవది, వ్యర్థారాధనను గూర్చి బైబిలు బోధించుచున్నది.** "మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" అని క్రీస్తు చెప్పెను (మత్తయి 15:9). ప్రజలలో అనేకులు ఈనాడు దేవుని వ్యర్థముగా ఆరాధించు చున్నారు. వారు ప్రభువునే ఆరాధించు చున్నారన్న మాట నిజమే, కాని వారి ఆరాధన దైవచిత్తము ననుసరించి యుండనందునను, మానవ కల్పిత సిద్ధాంతముల పైనను, ఉపదేశముల చొప్పున ఉండుటవలనను, అది వ్యర్థము. అట్టిది ప్రయోజన శూన్యమైనది.

**మూడవది, సత్యారాధనను గూర్చి బైబిలు బోధించుచున్నది.** అది ఆత్మతోను, సత్యముతోను కూడినదైయున్నది. "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యము తోను ఆరాధింపవలెను" అని క్రీస్తు పలికెను (యోహాను 4:24). దేవుడు అంగీకరించు ఆరాధన ఇది ఒక్కటి మాత్రమే. క్రీస్తు దినములలోను, ఇప్పుడు మన దినములలోను ఇది నిజము. ఆత్మ వలన దేవుని తట్టు జరిగించు ఆరాధన ఇది. వినయముతో భావసహితమై యుండి సత్య లేఖనముల ననుసరించి యుండు ఆరాధన ఇది. ఆరాధన చేయుమని దేవుడు ఎవరినీ బలవంతము చేయడు. కాని ఆయన నారాధించువారు ఆయన చెప్పునట్లు చేయవలెను.

**క్రీస్తు సంఘము చేయవలసిన ఆరాధన యెట్టిది?** అది తెలియుని

ఆరాధనా? కానే కాదు. మానవ కల్పిత బోధనల ననుసరించియున్న ఆరాధనా? అంతకు ముందే కాదు. కాని అది ఆత్మతోను, సత్యముతోను యుండి దేవుని కంగీకారమైనదై యుండవలెను. మనము క్రొత్త నిబంధనను చదువుచుండగా అందున్న ఆజ్ఞలు మూలముగను, మాదిరిని బట్టియు చూచిన ఆదిమ సంఘము ఈ క్రింది 5 అంశములను ఆరాధనలో జరిగించినట్లు కను గొందుము:

**1. వాక్యము చదువుటకు వారు కూడుకొనిరి.** పరిశుద్ధ లేఖనములను తిమోతి బాల్యము నుండియు ఎరిగినను (2 తిమో 3:15), "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగ ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్త పడుము'' అని పౌలు అతనిని హెచ్చరించెను. ఇది క్రైస్తవులందరికీ, మరి ముఖ్యముగ ఆరాధనకు కూడి వచ్చిన వారికి వర్తించును. వాక్యము ద్వారా దేవుడు తన బిడ్డలతో మాటలాడు సమయమిది. అపొస్తలుల కార్యములు 20:7 లో సహోదరులకు పౌలు ప్రసంగిం చుట ద్వారా వాక్యమును బోధించినట్లు గ్రహించగలము.

**2. వారు ప్రార్థన చేసిరి.** పెంతెకోస్తు దినమున సువార్తకు లోబడిన వారు ''అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42). ప్రార్థన ద్వారా దేవుని బిడ్డలకు పరలోక మందున్న తండ్రితో మాటలాడు తరుణము దొరకుచున్నది. క్రైస్తవులు ఆరాధనకు కూడి వచ్చినప్పుడు ప్రార్థన చేయకపోవుట జరుగదు.


**3. వారు కీర్తనలు పాడిరి.** పౌలు తన సహోదరులకు ఇట్లు వ్రాసెను: "ఒకని నొకడు కీర్తనలతోను, సంగీతములతోను, ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు, కీర్తించుచు దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి" (ఎఫెసీ 5:19). మరియు కొలస్స 3:16, హెబ్రీ 13:15 లను చదువుము.

రెండు రకములైన సంగీతము కలదు. ఒకటి గాత్రము, రెండవది జంత్రము. అయితే దేవుడు కోరునట్టి సంగీతమేది? మనము హృదయములలో ప్రభుని గూర్చి గానము చేయవలెనని పౌలు చెప్పుచున్నాడు. గనుక ఇది వాయిద్య సంగీతమును బహిష్కరించును.

మొదటి క్రైస్తవులు స్తుతిగానములను పాడిరి. అనేక శతాబ్దములు తరువాత మానవులు వాయిద్యములను ఆరాధనలో ప్రవేశపెట్టిరి. అది దేవునిచే ఏర్పాటు చేయబడలేదు. దేవుడు దానిని అంగీక రించడు. క్రైస్తవులు వాయిద్య సంగీత ముతో ఆరాధన చేసి దేవుని స్తుతించలేరు.

**4. వారు ప్రభు రాత్రి భోజనములో**

**పొలు పుచ్చుకొనుటకు కూడుకొనిరి.** అపొ.కా. 20:7 లో దీని మాదిరి మనకొకటి యున్నది. మత్తయి 26:26–28 లోను, 1 కొరింథి 11వ అధ్యాయములోను, మనము రొట్టెను క్రీస్తు శరీరమునకు జ్ఞాపకార్థముగాను, ద్రాక్షా రసమును క్రీస్తు రక్తమునకు జ్ఞాపకార్థముగాను చేయ వలెనని వ్రాయబడి యున్నది.



నేడు మనము కూడ దీనిని ఇట్లు జరిగించవలెను.

**5. వారు కానుకల నిచ్చిరి.** గలతీయలోను, కొరింథులోను ఉన్న సహోదరులకు పౌలు ఇట్లు హెచ్చరించెను: "నేను వచ్చినప్పుడు చందా పోగు చేయకుండా ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (1 కొరింథీ 16:2). 2 కొరింథి 9:7ను కూడ చదువుము.

ఆదిమ క్రైస్తవులు దేవుని నారాధించుటకు ఆదివారమున కూడుకొనిరి (అపొ.కా. 20:7, 1 కొరింథి 16:2). "కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుట మానక, ఒకని నొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగున చేయుడి" యని వారు హెచ్చరింపబడిరి (హెబ్రీ 10:24, 25). నేటి క్రైస్తవులు కూడ ఆదివార దినమున ఆరాధన చేయవలెను గనుక ఈ హెచ్చరిక వారికిని వర్తించును.

సంఘారాధన బహు సులభమైనది, సూక్ష్మమైనది గనుక అనేకులు తడబడుచున్నారు. అది పూజలతోను, పునస్కారములతోను, మానవ కల్పిత ఆచరణలతోను, ఆడంబరముతోను ఉండ వలెనని వారనుకొందురు. అయితే అది అట్లు లేదు. ఆరాధనను గూర్చి దేవుడు తన చిత్తమును తన గ్రంథ మందు బయలుపరచెను. దానిని ఇసుమంత యును మార్చుటకు మానవునికి సెలవు లేదు. దేవుని శాపమునకు గురి కాకుండగా దానికి కలుపుటగాని దాని నుండి తీసివేయుట గాని జరుగ నేరదు. దేవుడే మాట్లాడెను గనుక ఆయన ప్రజలు ఆయనకు లోబడవలెను. అప్పుడు మాత్రమే మనము దేవుని స్తుతించి, మహిమపరచి, ఆరాధించగలము.

**జె.సి. ఛోట్**

# తిమోతి యొక్క తల్లి

## (The mother of Timothy)

***- Ernest S. Underwood***

"బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు'' అని సొలోమోను చెప్పాడు. (సామెతలు 22:6). తిమోతి యొక్క తండ్రి పేరు నీకు తెలుసా? నాకు కూడా తెలియదు! నిజానికి అతడు గ్రీకు వాడని మాత్రమే బైబిలులో చెప్పబడుచున్నది. అనగా అతడొక అన్యుడు. తిమోతి యొక్క పెంపుదలలో అతని పాత్ర యేమైనా ఉంటే దానిని గూర్చి బైబిలు చెప్పుటలేదు. అయితే ఈ తిమోతి ఎవరు? క్రైస్తవులు అతని గూర్చి ఎందుకు తెలిసకోవాలి? దిగువ సంగతులు గమనించుదము.

ఈ యువకుని గూర్చి మొదటిగా అపొ.కా. 16లో మనకు కనబడ్తాది: "పౌలు దెర్బేకును, లుస్త్రకును వచ్చెను. అక్కడ తిమోతి అను ఒక శిష్యుడుండెను. అతడు విశ్వసించిన ఒక యూదురాలి కుమారుడు, అతని తండ్రి గ్రీసు దేశస్థుడు (అపొ.కా. 16:1). అతడు లుస్త్రలోను ఈకొనియలోను ఉన్న సహోదరుల వలన మంచి పేరు పొందిన వాడని కూడా తెలియజెప్పబడినది.

ఇప్పుడొక ప్రశ్న. అతడు ఎవరి వలన అంత మంచిగా పెంచబడ్డాడు. అతని శిక్షణలో వాడబడిన మెటీరియల్ ఏమిటి? తిమోతికి వ్రాసిన రెండవ పత్రికలో పౌలు అతనికిట్లు వ్రాసాడు: "నీ యందున్న నిష్కపటమైన విశ్వాసమును జ్ఞాపకము చేసికొని, నీ పితరులాచార ప్రకారము నిర్మలమైన మనస్సాక్షితో నేను సేవించుచున్న దేవుని యెడల కృతజ్ఞుడనై యున్నాను. ఆ విశ్వాసము మొదట నీ అవ్వయైన లోయిలోను నీ తల్లియైన యునీకేలోను నివసించెను" (2 తిమోతి 1:5).

తరువాత అదే పత్రికలో "క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీవెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటి యందు నిలకడగా యుండుము" అని వ్రాసాడు (2 తిమోతి 3:14-15).

మరల అపొస్తులుడు ఫిలిప్పీయులకు ఇట్లు వ్రాసాడు : "నేనును మీ క్షేమము తెలిసికొని ధైర్యము తెచ్చుకొను

నిమిత్తముతిమోతిని మీ యొద్దకు శీఘ్రముగా పంపుటకు ప్రభువైన యేసు నందు నిరీక్షించు చున్నాను. మీ క్షేమము నిమిత్తమై నిజముగా చింతించువాడు అతని వంటి వాడెవడును నా యొద్దలేడు. అందరును తమ సొంత కార్యములనే చూచుకొనుచున్నారు గాని, యేసుక్రీస్తు కార్యములను చూడరు. అతని యోగ్యత మీరెరుగుదురు. తండ్రికి కుమారుడే లాగు సేవ చేయునో అలాగే అతడు నాతోకూడా సువార్త వ్యాపకము నిమిత్తము సేవచేసెను. కాబట్టి నాకేమీ సంభవింపనై యున్నదో చూచిన వెంటనే అతనిని పంపవలెనని అనుకొను చున్నాను" (ఫిలిప్పీ 2:19-23).

ఈ యౌవనస్థుని గూర్చిన ఇంకా అనేక రిఫరెన్సులున్నవి. గాని మనం ఒక ప్రశ్న వేయుటకు యివి సరిపోవును. అపొస్తులుడైన పౌలు ఇతనిని అంతగా ఎందుకు ప్రేమించాడు? అంతగా అతని యందు నమ్మిక యుంచాడు? బహుశ కనీసం రెండు సంగతులను బట్టి పౌలు అతని యెడల మంచి అభిప్రాయము గలిగియున్నాడు. తిమోతికి ఒక అవ్వయును, అతని తల్లి యున్నది. వారు బాల్యమునుండి లేఖనములను అతనికి బోధించారు. అతడు కూడ ఆసక్తితో వాక్యమును నేర్చుకొన్నాడు. రెండవదిగా తిమోతి మొదట అపో. పౌలును కలసికొనిన నాటి నుండి పౌలు యొక్క మరణము వరకు అనుకరించదానికి తిమోతికి ఒక మాదిరిగా అతడుండెను. ఈ మంచి మాదిరి వలన యౌవనస్థుడైన తిమోతి ఆధారపడదగిన వాడాయెను.

తలిదండ్రులను ఆజ్ఞాపించునట్టి అన్ని పాత, కొత్త నిబంధనల లేఖన భాగములను చదివి తలిదండ్రులు ప్రోత్సాహించబడవలెను. "బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు" (సామె 22:6).

అవును జ్ఞానియైన సాలొమోను మాటలను తలిదండ్రులు పాటిస్తే వారి బిడ్డల నుండి సత్ఫలితములు లభించును. చాలసార్లు ఆదివారం బైబిలు క్లాసులోను ఆరాధనలోను మాత్రమే పిల్లలు లేఖనమును విందురు. అది విచారం. తలిదండ్రులారా మీ యింటి వద్ద మీ పిల్లలకు వాక్యమును చదువుటకు, నేర్పించుటకు సమయమును కేటా యించుచున్నారా? మీ బిడ్డలు మీరు నిత్యత్వమును ఎక్కడ గడుపుదురు? ఒకసారి పరీక్షించు కొనండి.

**- ఎర్నెస్ట్ అండర్‌వుడ్**



# సాతానును గూర్చి పౌలు చేసిన బోధ

## (What Paul taught about Saton)

*– Hiram Kemp*



సాతానుడు గర్జించు సింహము వలె ఎవని మ్రింగుదునా యని తిరుగు చున్నట్లు క్రొంత్త నిబంధన బోధించు చున్నది. (1 పేతురు 5:8), సాతాను యొక్క తంత్రములను ఎదుర్కొనుటకు క్రైస్తవులు దేవుని సర్వాంగ కవచమును ధరించుకొనవలెను. (ఎఫిసీ 6:11-17). సాతానుడు పని చేయు విధానమును మనం ఎంత ఎక్కువ ఎరిగి యుంటే వానిని ఎదుర్కొనుటకు మనం అంత సిద్ధపడి యుండగలము. యేసు ప్రభువు సాతానుని యొక్క శక్తిని నాశనం చేసినందున మనము వానిని గూర్చి భయపడనక్కరలేదు. (హెబ్రీ 2:14-15). ఆయనను మనం అతనికి చోటిస్తే వాడు మనలను ప్రభావితం చేయగలడు.

కొరింథీయులకు పౌలు వ్రాసిన రెండవ పత్రికలో సాతానుడు పనిచేయు విధానమును గూర్చి ఎక్కువ తెలియజేసి యున్నాడు. కొరింథులో యున్న సంఘములో అనేక సమస్యలుండెను. ప్రతి సంఘములో వలెకొరింథులోయున్న సంఘములో కూడా సమస్యలుండెను. ఆ సమస్యలలో నుండి బయల్పడుటకు నడిపింపుగాపౌలు వారికి రెండుపత్రికలు వ్రాసాడు. కొరింథీయులకు పౌలు



యిచ్చిన నడిపింపునుబట్టి మనము కూడా సాతాను యొక్క తంత్రములను జయించుటకు సిద్ధపడగలము.

**సాతానుడు పనిచేయు విధానము మన మెరుగుదుము**

కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలో మారు మనస్స పొందిన వానిని చేర్చుకొనుటను గూర్చి పౌలు వ్రాసాడు. అట్టివాడు పొందిన శిక్ష యిక చాలునని అతడు వారికి తెలియజేసాడు. (2 కొరింథీ 2:6). గనుక వారతని ఇంక శిక్షింపక ఆదరించి క్షమించుట మేలు. (2 కొరింథీ 2:7). మరియు వాని యెడల తమ ప్రేమను స్థిరపరచవలెను (2:8). ఏలయనగా మనము సాతాను తంత్రములను ఎరుగనివారము కాము. (2 కొరింథీ 2:11). సంఘములో గొడవలు సృష్టించి అవి కొనసాగాలని సాతానుడు ప్రయత్నించుచు యుండును.

కొరింథులోని క్రైస్తువులు జ్ఞానులై వారి సమస్యలలో సాతాను జోక్యమునకు తావీయకూడదు. మనము కూడ సాతాను యొక్క తంత్రములను ఎరుగని వారము కాము. వాడు ప్రవర్తించే విధానమును గూర్చి మనకు వివరించే దేవుని గ్రంథమును మనం కలిగి యున్నాము. దేవుని గూర్చియు ఆయన చెప్పిన మాటలను గూర్చియు సందేహములు కలుగజేయుటకు వాడు ప్రయత్నించునని మనమెరుగుదుము (ఆది.కా. 3:1-6). సాతా నుడు శరీరాశ, నేత్రాశ, జీవపు డంబము అను అస్త్రములను మనపై ప్రయోగించును. (1 యోహాను 2:15-17). యేసు ప్రభువు 40 దినములు ఉపవాసముండగా ఆయన బలహీనతను వాడుకొనుచు సాతానుడు ఆయనను ఎట్లు శోధించాడో ప్రభువు వానిని ఎట్లు జయించారో మన మెరుగుదుము (మత్తయి 4:1-11). సాతానుడు పనిచేయు విధానమును మన మెరిగిన తరువాత వాని జిమ్మిక్కులకు మనం బలికాకూడదు. అపవాది యొక్క కుతంత్రములను ఎరిగి వానిని త్రిప్పికొట్టు

వారిగ మనముండాలి.

## సాతాను ఎల్లవేళలా సాతానులాగ కనపడదు

కొరింథులోని సహోదరులను పౌలు పైకి రెచ్చగొట్టుటకు యత్నించు చున్న అబద్ధ బోధకులను పౌలు ఖండించాడు. అట్టి వారు క్రీస్తు యొక్క అపొస్తులుల వేషము ధరించుకొనువారై యుండి దొంగ అపొస్తులును మోసగాండ్రయిన పనివారై యున్నారు. (2 కొరింథీ 11:12) వారు సాతాను వలె వెలుగు దూత వేషము ధరించుకొన్నవారు (2 కొరింథీ 11:14) దేవుని ప్రేమించు చున్నామని ఒప్పుకొను ప్రతివాడు సువార్త సత్యమును బోధించు చున్నవాడు కాదని కొరింథీయులు గమనించవలెను. క్రీస్తు యొుక్క పరిచారకులమని చెప్పుకొను కొందురు నిజానికి వేరొక సువార్తను బోధించు చున్నారు. (గలతి 1:6-10) సాతానుడు కూడా బైబిలు వచనములనే ప్రయోగించి మోసగించును. మనము సమస్తమును పరీక్షించి మేలైన దానిని చేపట్టవలెను (1 థెస్స 5:21). మనము ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించాలి (1 యెహాను 4:1). సాతానుడు మారు వేషములో రావచ్చును గాని వాని ఫలములను మాత్రము మార్చలేడు. వాని ఫలముల వలన వానిని తెలిసికొందు మని యేసు మనకు నిర్ధారణ యిచ్చారు (మత్తయి 7:15-20). సాతానుడు ఎల్లవేళలా సాతానువలె కనబడడుగాని వాడు సాతానేయని గమనించుము.

## సాతానుడు క్రైస్తవులనుబాధించును

సాతానుడు సర్వాంతర్యామి, సర్వ జ్ఞాని కాకపోయినను వాడు క్రైస్తవులను బాధించుటకు ప్రయ త్నించును. పౌలు శరీరములో యున్న ముల్లు “నన్ను నలుగ గొట్టుటకు సాతాను యొక్క దూతగా ఉంచబడెనని” చెప్పాడు (2కొరింథీ 12:7). వివిధములుగా వివిధ ప్రజల ద్వారా సాతానుడు ఈ పని చేయును. అయితే దేవుడు తన ప్రజలను కాపాడును. ఆయన కృపవారికి చాలును (2 కొరింథీ 12:9-10). సాతానుడు మనలను బాధించునేమోగాని వాడు మనకు హాని చేయలేడు. (1 యోహాను 5:18). భూమిపై మనం తాత్కాలికంగా సాతానును ఎదుర్కొన వలసి వచ్చినను, వాని సమయం సంకుచితమే యని సాతాను ఎరుగును (ప్రక 12:12)

గతంలో క్రైస్తవులు వానిని ఎదుర్కొన్నారు. నేడు కూడ వానిని మనం ఎదుర్కొన గలము (ప్రక 12:11). మనం వానిని చివరిగా ఎదిరించినప్పుడు దేవునితో నివసిస్తాము. సాతానుడు యుగయుగములు బాధింపబడును (ప్రక 20:10)

**- హీరామ్ కెంప్**

# జ్యోతిష్య శాస్త్రం
# (Astrology)

***- Evin Adair***




కాలారంభము నుండి మానవుడు తన సమస్యలకు జవాబును వెదకుచున్నాడు. అనేకులు నక్షత్రములను చూచి, వాటిని గమనించి వారి సమస్యలకు పరిష్కారము దొరుకు ననుకొనుచున్నారు. జ్యోతిష్యం, జ్యోతిష్య శాస్త్రము, ఐగుప్తు దేశములో ఫరో రాజులప్పటి నుండి మన మధ్య యున్నది. (నిర్గ 7:11ను చూడండి).

నేడు మనకు తెలిసిన జ్యోతిష్యం ఒక శాస్త్రము వలె కల్దీయులనుండి వచ్చియున్నది. వారు నేడు మన మెరిగిన రాశిక్రమము అను సిద్ధాంతమును ప్రవేశ పెట్టిరి. రోమా సామ్రాజ్యము యొక్క వ్యవహారమును నిర్ణయించుటకు గాను రోమా చక్రవర్తులగు తిబెరియు, నీరోలు, జ్యోతిష్య శాస్త్రమును బట్టి ప్రవర్తించేవారు. చరిత్రలో ప్రముఖులుగాని, సామాన్యులు గాని తమ ప్రశ్నలకు జవాబు కొరకు జ్యోతిష్యమును అనుసరించారు.

**దీనిని గూర్చి బైబిలు ఏమి చెప్పు చున్నది?** “శకునములు చూడకూడదు, మంత్రయోగములు చేయకూడదు” (లేవీ 19:26). ‘‘జ్యోతిష్కులు, నక్షత్ర సూచకులు దినచర్య చెప్పువారు నిలుబడి నీమీదికి వచ్చునవి రాకుండ నిన్ను తప్పించి రక్షించువారేమో ఆలోచించు



ము" (యెషయా 47:13). జ్యోతిష్కం విషయంలో మనమేమి చేయాలో ఇక్కడ ప్రభువు యొక్క ఆజ్ఞమనకున్నది.

మొదటిగా జ్యోతిష్కం మన ప్రశ్నలకు జవాబీయదు. మన సమస్యలకు పరిష్కారము చూపదు. రెండవదిగా ప్రభువు ఇట్టి పనులను కూల్చివేయును. ఇంకా ఎక్కువ చెప్పవలెనా? యిర్మియా 10:2లో ఆయన ఇట్లు హెచ్చరించు చున్నారు: " అన్య జనముల ఆచార ములు నభ్యసింపకుడి. ఆకాశమందు అగుపడు చిహ్నములకు జనములు భయపడును, అయితే మీరు వాటికి భయపడకుడి"

క్రొత్త నిబంధనలో అపొ.పౌలు ఎఫెసులో యున్నప్పుడు మాంత్రికులును, జ్యోతిష్కులైన అనేకులు పౌలు బోధించిన సత్య సువార్తను విని "విశ్వసించిన వారు అనేకులు వచ్చి తాము చేసిన వాటిని తెలియజేసి ఒప్పుకొనిరి. మరియు మాంత్రిక విద్యనభ్యసించిన వారు అనేకులు తమ పుస్తకములను తెచ్చి అందరి యెదుట వాటిని కాల్చివేసిరి" (అపో.కా. 19:17-20) ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను.


మన ప్రశ్నలకు, సమస్యలకు జవాబు దొరుకు ఒకే ఒక్క స్థావరమున్నది. అది మన ప్రభువైన యేసుక్రీస్తే. "నేను చెప్పుమాటలు ఆత్మయు జీవమునై యున్నవి" యని ఆయనే చెప్పెను (యోహాను 6:62).

**- ఎవిన్ అడైర్**

# సమయానికి ముందే తీర్పు తీర్చకుము

## (Judge Nothing before the time)

*- John Gipson*



న్యాయాధిపతుల గ్రంథములో మనోహ అను మనుష్యుడు మనకగుపడ్తాడు. అతని భార్య గొడ్రాలు గాని ఒకనాడు దేవుని మాత ఆమెకు కనబడి ఆమెగర్భముదాల్చి కుమారుని కనునని చెప్పెను. వెంటనే ఆసంగతిని ఆమె తన భర్తకు తెలియజేసెను. ఆ దైవజనుడు మరల ప్రతక్షమై పుట్టబోవు శిశువును ఎట్లు పెంచాలో తెలియ జేయవలెనని మనోహ ప్రార్ధన చేసెను. గనుక దేవుని దూత మరల ప్రత్యక్షమై తగిన సూచనలిచ్చెను. ఆ దూతకు మనోహ భోజనము సిద్ధపరచగోరెను గాని, "నీవు నన్ను నిలిపినను నీ భోజనము తినను, నీవు దహన బలి నర్పించగోరిన యెడల యెహోవాకు దానినర్పించ వలెనని చెప్పెను" (న్యాయా 13:16). అంతట మనోహ నైవేద్యముగా ఒక మేక పిల్లను తీసికొని యొక రాతిమీద అర్పించగా, జ్వాలలు బలిపీఠము

మీదనుండి లేచుచుండగా యెహోవా మాత ఆ జ్వాలలో పరమునకు ఆరోహణ మాయెను. ''ఆయన యెహోవా దూతయని మనోహ తెలిసికొని మనము దేవుని చూచితిమి గనుక మనము నిశ్చయముగా చనిపోదుమని తన భార్యతో అనగా అతని భార్య యెహోవా మనలను చంపగోరినయెడల ఆయన దహన బలిని నైవేద్యమును మన చేత అంగీకరింపడు, ఈ సంగతులన్నిటిని మనకు చూపింపడు, ఈ కాలమున ఇట్టి సంగతులను మనకు వినిపంపడని అతనికి చెప్పెను." (న్యాయా 13:19-23).

మనందరము ఎరిగియున్నట్లే మానోహ తప్పుగా ఊహించాడు. మనం శోధనలను బాధలను ఎదుర్కొందుము. తదుపరి దేవుడు మనలను లక్ష్యము చేయుట లేదనుకొందుము. అనేక సంతవత్సరముల మట్టుకు యాకోబు తన కుమారుడైన యోసెపు మృతి బొందెనని తలంచాడు. గాని అతనినొక గొప్ప జనముగా చేయుటకు దేవుడు ఒక ప్రణాళికను సిద్ధపరచెను. తనకు సంభవించిన కీడంతటిని బట్టి యోసేపు విస్మయమొంది యుండవచ్చును. గాని చివరకు అదంతయు మేలు కొరకే దేవుడుద్దేశించెనని చెప్పెను.

నీ పరిస్థితి ఆలోచించుకొనుము. దేవుడు నిన్నుమరిచారని నీవుతలస్తే, కాలము పూర్ణము కాక ముందే దేనిని గూర్చి ముగింపునకు రావద్దు. మన నాశనముగాని, మన వినాశముగాని దేవుడు కోరుచున్నట్లయితే, మన పాప ప్రాయశ్చిత్తార్థము ఆయన తన కుమారుని పంపి యుండరు. గాని ఆయన తన కుమారుని పంపినందుననే ఆయన మన క్షేమము కోరుచున్నాడని అర్థమగు చున్నది. మరియు మన నిత్య జీవార్థము ఆయిన సమస్తమును సమకూడి జరిగించును. దేవుని పని పూర్తి అయ్యే వరకు మనం ఏ విధమైన తీర్పు తీర్చరాదు.

కాలము పూర్తికాగానే మనోహకు ఒక కుమారుడు పుట్టెను. అతనిని నీవు బాగుగా ఎరుగుదువు. అతడే సమ్సోను!

–జాన్ గిప్పన్



# సరియైన విధానము

## (The Due order)

***- Maxie Boren***

నిబంధన మందసము విషయములో ఉజ్జా చేసిన పొరబాటును బైబిలు చదువరులు ఎరిగియే యుందురు.

ఉజ్జా చేయిచాపి దానిని ముట్టుకొనినందున, అతడు చేసిన తప్పును బట్టి దేవుడు ఆక్షణమందే అతని మొత్తగా అతడడు అక్కడనే ప్రాణము విడిచెను (2 సమూ 6:6-7). ఈ సంగతిని మనము ఆలోచిస్తే సదుద్దేశ్య ముతోనే అతడు ఆ మందసమును ముట్టుకొనెను. గాని అతని శిక్ష చాల కఠినమైనదని మనకు అగుపడతాది. అయితే కొంత లోతుగా పరిశీలిస్తే అది అట్లు ఎందుకు జరిగెనో గ్రహించు కొనగలము.

దేవుని నిబంధన మందసమును లేవీయులు మాత్రమే మోయవలెనని మనం గ్రహించగలము. (ద్వితీ 10:8). మరీముఖ్యముగా లేవి గోత్రములో కహాతీయుల వంశము వారు మందస మును పరిశుద్ధ స్థలములోని ఉప కరణలను కాపాడి తద్విషయమైన సమస్త సేవలను చేయవలసిన వారు (సంఖ్యా 3:30-31). అహరోను కుమారులు ఆ మందసమును భద్రముగా కప్పుట ముగించిన తరువాత కహాతీయులు దాని మోయవలెను. (సంఖ్యా 4:15). మందసము ప్రక్క అమర్చబడిన బంగారు ఉంగరముల గుండా దూర్చబడిన మోతకర్రల సహాయమున దానిని మోయవలెను (నిర్గమ 25:14-15).

2 సమూయేలు 6:1-7ను మరియు 1 దిన వృత్తాంతములు 15:1-15ను మనం చదివితే దావీదును అతని అలోచనలును నిర్దేశించబడిన రీతిగా గాకనో, లేవీయులు కాని వారిచేతను దావీదు ఆ మందసమును తరలింప మొదలిడెను. వారా మందసమును మోతకర్రలతో మోయుట గాక ఒక క్రొత్త బండి మీదకు ఎక్కించిరి. వారు దేవుని విధిని అతిక్రమించిరి. దేవుని నియమము పాటించనవసరం లేదని వారు బహుశా తలంచారు. బండి తొణికిసలాడినప్పుడు మందసమును ఉజ్జా తన చేతితో ముట్టకొని మరణించాడు!

దేవుని ఈ ఖచ్చితమైన తీర్పుయొక్క విషయము నుండి తేరుకొనిన తరువాత దావీదు దాని విషయమై ఆలోచించాడు. “మందసమును ఎత్తుటకును నిత్యము తనకు సేవ చేయుటకును యెహోవా లేవీయులను ఏర్పరచుకొనెననే సంగతిని

వారు మరిచారని అతడు గ్రహించాడు (1 దినవృ 15:2). “ఇంతకు ముందు మీరు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా మందుసమును మోయక యుండుటచేతను, మనము మన దేవుడైన యెహోవా యొద్ద విధిని బట్టి విచార చేయకుండుట చేతను ఆయన మనలో నాశనము కలుగ జేసెను” అని దావీదు ఇశ్రాయేలీయులకు తెలియజేసాడు. ‘‘తరువాత లేవీయులు యెహోవా సెలవిచ్చిన మాటను బట్ట మోషే ఆజ్ఞాపించి నట్లు దేవుని మందసమును దాని దండెలతో తమ భుజముల మీద ఎత్తుకొనిరి” (1 ధినవృ 15:15).

దేవుడు సెలవిచ్చిన రీతిగా వారు చేయుట వలన మిగతా దంతా సుఖాంతమాయెను. అది నేడు కూడా అట్లే జరుగును. ఏలయనగా “దేవుని వాక్యమును విని దానిని గైకొనువారు ధన్యులు’’ అని వ్రాయబడియున్నది. (లూకా 11:28) అయితే దేవుని వాక్యమును నిర్లక్ష్యము చేయువారు శ్రమలు పొలగుదురు. దేవుని వాక్యమునకు బదులు తన స్వంత మాటలను చేర్చుటకు ఎవనికి అధికారము లేదు.

దేవుని వాక్య ప్రకారము నడుచు కొందము అనే మా విజ్ఞాపన క్రొత్తది యేమీ కాదు. అది ఇంకను సరియైనదియే! దేవుడు నియమించిన విధిని బట్టి మనం ఆయనను వెదకాలి. అట్లు చేయనివారు శిక్షకు పాత్రులగుదురని మనం వారిని హెచ్చరించాలి. (మత్తయి 7:21; 15:9). ఆయనకు లోబడుట ద్వారా మనం దేవుని సంతోషపెట్టుదుము!

ఏ కారణము చేతనైనను సత్యముతో చెలగాటము లాడరాదు! ఆయన ఏర్పరచిన విధి యొకటి యున్నదని మనం ఎన్నడు మరువరాదు. అది ఆయన గ్రంథపు పుటలలో మనకు బయలు పరచబడినది. దానిని ఎన్నడు చులకన చేయరాదు. ఉజ్జా అట్లు చేసి తక్షణమే మరణించాడు. అట్లు చేస్తే మన ఆత్మలకు వినాశం తప్పదు. “ఏల యనగా ఓర్పు వలనను, లేఖనముల వలని ఆదరణ వలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి (రోమా 15:4).


**– మేక్సీ బోరెన్**



# ఆయన రక్తము మా మీద ఉండును గాక!

## ("His Blood Be Upon Us")

*- Mark McHorter*




యూదుల నాయకులు యేసును పిలాతునొద్దకు తీసికొనివచ్చినప్పుడు అతడు ఆయనను చంపవలెనని కాంక్షించారు. అయితే యేసు మరణ

శిక్షకు పాత్రుడు కాడని నిరూపించుటకు పలుమార్గములు పిలాతు వెదికాడు. చివరిగా వారు యేసునో లేక నరహంతకుడైన బరబ్బానో ఎంచుకో వాలని పిలాతు చెప్పాడు (మార్కు 15:7). అయితే యూదులు ప్రజలను ప్రోత్సాహించి బరబ్బానే విడుదల చేయమని కేకలు వేయించారు. పిలాతు ఆశ్చర్యపోయాడు! (మత్తయి 27:20). అయితే యేసును యేమి చేయాలని పిలాతు వారి నుండి తెలిసి కొనగోరాడు.

ఆయనను సిలువ వేయుము, సిలువ వేయుము అని ప్రజలు గగ్గోలు పెట్టారు. ఆయన చంపబడాలని ప్రజలు గట్టిగా కోరుకొనుటయేగాక, "ఆయన రక్తము మా మీదను, మా పిల్లలమీదను ఉండునుగాక!"యని ఒట్టుపెట్టుకొన్నారు (మత్తయి 27:25). యిది చాల గంభీరమైన మాట. ఆయన రక్తము చిందింపబడాలని, దానికి వారే బాధ్యులని ఒప్పుకొను చున్నట్లు రికార్డులో యుండాలని వారు కోరారు.

నిజానికి ఈ రీతిగా ఆయన రక్తము వినియోగించబడాలని యేసు కోరలేదు. అది విచారము. ఆయన జీవితాన్ని, ఆయన ప్రేమను తిరస్కరించినందున, వారొక ఘన కార్యము చేసారని తలంచారు. యేసు తన రక్తాన్ని చిందించడానికే వచ్చారు. తద్వారా ఆయన పాపులను రక్షించ గోరారు, గాని వారాయనను తిరస్కరించారు.

తదుపరి కొన్ని దినముల తరువాత పరిశుద్ధాత్మావేశ క్రైస్తవుడొకరు క్రీస్తు రక్తము విషయమై వారు అపరాధులని చెప్పగా యూదుల పెద్దలు బహుగా కోపపడిరి. " ఇదిగో ఈ మనుష్యని హత్య (రక్తము) మా మీదికి తేవలెనని ఉద్దే శించుచున్నారని" వారు ప్రతిఘటించిరి (అపో.కా. 5:28). యిది ఆశ్చర్యకరమైన వేషధారణ! వారికి కావలసినప్పుడు ఆయన మరణముకు తామేబాధ్యులమని ఒప్పుకొన్నారు. అయితే వారికి అవసరం లేనప్పుడు ఆ బాధ్యత మాది కాదన్నారు!

యూదులు, వారి నాయకులు క్రీస్తు రక్తమును సరియైన విధముగా అంగీకరించితే బావుండునని యేసును, ఆయన అపొస్తులులును కాంక్షించారు. ఆయన మరణాన్ని గూర్చి తాము బాధ్యులమని వారు గర్వించుటకంటే, ఆయనను చంపినందున అపరాధులమని ఒప్పుకొని యుంటే సజావుగా యుండును మరియు ఆయన రక్తము ద్వారా తమ అపరాధములనుండి విడుదల పొంది ఆయన రాజ్యములో వారు చేరియుంటే బావుండును.

నీ బైబిలును చదువుము. రక్షకుని గూర్చి వీలైనంత ఎక్కువ తెలిసికొనుము. ఆయన రక్తము ద్వారా ఎట్లు పాపవిముక్తుడవగుదువో తెలిసి కొనుము. అంతట యేసుకు విధేయుడవు కమ్ము!

**– మార్క్ మెక్‌హోర్టర్**

# పరిశుద్ధాత్మ బాప్తిస్మము - నీటి బాప్తిస్మము

## (Baptism of the Holy Spirit - Water Baptism)

*-Besil Overtan*



"నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షించబడును, నమ్మని వానికి శిక్ష విధించబడును" అని ప్రభువు చెప్పారు (మార్కు 16:16).

కొందరు బాప్తిస్మము రక్షించునని తాము నమ్ముచున్నట్లు చెప్పుదురు గాని అది పరిశుద్ధాత్మ బాప్తిస్మమందురు. అయితే పైన చెప్పబడిన బాప్తిస్మము పరిశు ద్ధాత్మ బాప్తిస్మము కాదు, గాని నీటి బాప్తిస్మము. బైబిలులో పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన వారు పెక్కుమంది కాదుగాని కొందరే, పన్నెండు మంది అపొస్తలులు, కొర్నేలి యింటివారు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 1:1-6; 2:1-5 మరియు అపొ.కా. 11:15 చదువుము).

అపొస్తలుల కాలములో సయి తము పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఎంత అరుదు అంటే, కొర్నేలీ యింటివారు దానిని పొందినప్పుడు పేతురు సయితము అబ్బురపడ్డాడు. "నేను మాటలాడ నారంభించినప్పుడు పరిశు ద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను" అని పేతురు చెప్పాడు (అపొ.కా. 11:15). "మొదట" పెంతెకొస్తు పండుగనాడు అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి. అది సంఘము యొక్క ఆరంభదినము, క్రైస్తవ యుగారంభ దినము. పరిశుద్ధాత్మ బాప్తిస్మము సర్వ సాధారణమైన సంగతి అయితే పది సంవత్సరముల తరువాత కొర్నేలి యింటి వారు దానిని పొందగా, మొదట మన మీదికి దిగిన రీతిగా పరిశు



ద్ధాత్ముడు వారిమీదికిని దిగెనని అపో. పేతురు ఎందుకు చెబుతాడు?

అపొస్తలులు జీవితకాలములో ఒక ప్రత్యేక ప్రయోజనము కొరకు పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఉద్దేశించ బడినది. దాని ద్వారా అపొస్తలులు సర్వ సత్యములోనికి నడిపింపబడిరి (యోహాను 16:13). దాని ద్వారా అన్యులు కూడ దేవునికి అంగీకార యోగ్యులే అని యూదులు గ్రహించుకో గలిగిరి. రక్షింపబడు నిమిత్తము ఎవరు ఎన్నడు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొంద లేదు. పరిశుద్ధాత్మ బాప్తిస్తము ఒక ఆజ్ఞకాదు గాని ఒక ప్రత్యేక ప్రయోజన ము కొరకు, కొందరికి ప్రత్యేకముగా దేవుడు చేసిన వాగ్దానము (లూకా 24:49; అపొ.కా. 1:4,5). యేసు క్రీస్తు యిచ్చిన. గొప్ప ఆజ్ఞలో - బాప్తిస్మము ఒక ఆజ్ఞ. రక్షింపబడగోరు ప్రతివాడు దానికి లోబడవలెను. అది మారుమనస్సు పొందిన విశ్వాసి నీటిలో పాపక్షమాపణ నిమిత్తము ముంచబడే బాప్తిస్మము (అపొ.కా. 2:38). ఏదైనా ఒక సంగతి ఒకే సమయములో వాగ్దానము, ఆజ్ఞ కూడ కానేరదు.

యేసు ఆజ్ఞాపించిన బాప్తిస్మము మనుష్యులు యివ్వాలి. అది నీటి బాప్తిస్మము (అపొ.కా. 8:35-39).

మన ప్రభువు ఒక్కడు మాత్రమే పరిశుధాత్మలో బాప్తిస్మమిచ్చువాడు (మత్తయి 3:11; యోహాను 1:33). అది వాగ్దానము, ఆజ్ఞకాదు. అపొ.పౌలు ఎఫెసీయులకు పత్రిక వ్రాయు సరికి పరిశుద్ధాత్మ బాప్తిస్మము నిలిచి పోయెను. అది క్రీ.శ. 64వ సంవత్సరము. నీటి బాప్తిస్మమును గూర్చి చెబుతు ఉన్న బాప్తిస్మము ఒక్కటేయని అతడు ఉద్ఘాటించాడు (ఎఫెసీ 4:1-6).

**- బేసిల్ ఓవర్టన్**

# పాపము యొక్క పర్యవసానము

## (Consequence of Sin)

*-Joshua Gootam*

పాపము యొక్క పర్యవసానము నెపడును తప్పించుకొనలేడు. మొదటి మానవుడు పాపము చేయగా ఈ లోకములోనికి మరణము ప్రవేశిం చెను. పాపపు పర్యవసానము కేవలము భౌతిక మరణము గాక, ఆత్మీయ మరణము, అనగా దేవుని నుండి వేరు చేయబడు టయని మనము గమనించి యుంటిమి. అంతే కాదు, పాపము మానవుని అపవాది యొక్క బానిసగా చేయును. పాపము యొక్క ప్రతిఫలమును లేక దాని వలన కలిగే శిక్షను నిజానికి తప్పించు కొను వాడెవడును లేడు. మానవుడు పాపము చేయగా దాని పర్యవసానము మానవజాతి పైననే గాక పరలోకములో కూడ కనబడినది.

మానవుని పాపము వలన పర లోకము కలతజెందెను. మానవుని పాపము ఒక రీతిగా దేవుని పరిశుద్ధతకు సవాలు ఆయెను. దేవుడు పాపియైన మానవుని ప్రేమించెను గాని అతని పాపమును తప్పకుండా ద్వేషించెను.

**భక్తుడైన యోహాను ఇట్లు వ్రాసెను :** "మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమ యున్నది" (1 యోహాను 4:10). అయితే మానవుని ప్రేమించిన దేవుడు తన పరిశు ద్ధతను నిరాకరించకుండా మానవుని పాపములనెట్లు క్షమించగలడు? ఆయన యొక్క పరిశుద్ధతను కోల్పోవకుండా పరిశుద్ధుడైన దేవుడు పాపములనెట్లు సహించగలడు?

పాపముయొక్క విమోచన క్రయ ధనమును ఎవరో ఒకరు లేదా ఏదో ఒకటి ఇయ్యకుండగ పరిశుద్ధుడైన దేవుడు పాపములను క్షమించలేడు. పరిశుద్ధుడైన దేవుడు మానవుని పాపములను తేలికగా, చులకనగా చూడలేడు, గాని దేవుని కుమారుడైన క్రీస్తు మానవుని పాపము లకు ప్రాయశ్చిత్తమాయెను, ప్రాయశ్చిత్త ధనమును సంపూర్తిగా దేవునికి చెల్లిం చెను. ఈ సంగతిని పౌలు ఇట్లు చెప్పు చున్నాడు: "ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాప మెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" (2 కొరింథీ 5:21). ఇంకొక మాటలో దేవుడు నీతి మంతునిగా యుండి మానవుని పాపములను క్షమించు నిమిత్తము తన కుమారుని పాప ప్రాయశ్చిత్త బలిగా

అర్పించెనన్న మాట. అందువలన కల్వరి సిలువ అటు దేవునికిని ఇటు మానవు నికిని అతి ప్రాముఖ్యమాయెను. కల్వరి సిలువపై యేసు నీ కొరకు నా కొరకు మృతి బొందెను. మనము పాపము నుండి విడుదల పొందు నిమిత్తము అక్కడాయన తన ప్రశస్త రక్తమును చిందించెను.

యేసు సిలువమీద మరణించినప్పుడు ఆయన రక్తము, ఆయన మరణించక ముందున్న ప్రజలు సరియైన బలులు నర్పించిన యెడల వారి పాపములను క్షమించెను; అంటే కాకుండా క్రీస్తు యొక్క మరణము ఆయన సిలువకును, రెండవ రాకడను మధ్యనున్న ప్రజల పాపములను క్షమించు నిమిత్తము శక్తివంత మాయెను. ఈ సంగతిని పౌలు ఇట్లు వివరించెను: "కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తు యేసు నందలి విమోచనము ద్వారా ఉచిత ముగా నీతిమంతులని తీర్చబడు చున్నారు. పూర్వము చేయబడిన పాప ములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తుయేసు రక్తము నందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచు నిమిత్తము, తాను నీతి మంతుడును యేసు నందు విశ్వాసము గల వానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను" (రోమా 3:24-26).

ఈలోక పాపములకు విమోచముగా యేసుక్రీస్తు సిలువపై మరణించెను. యేసుక్రీస్తు రక్తము వలన పాపములు దేవుని దృష్టి నుండి కప్పబడెను. అయితే మానవుని పాపము దేవునికి సవాలుగా ఎట్లాయెనో ఆలోచించుము! నిత్యము నుండి సర్వశక్తిగల దేవునితో యుండి, తానే దేవుడై యున్న కుమారుడైన క్రీస్తు పరలోకానందమును, సుఖమును వదలి మానవుని పాపమువలన కలుగు వేదనను, బాధను, సిగ్గును అనుభవింపవలసి వచ్చెను (ఫిలిప్పీ 2:5-11). "ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకార మందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను" (పిలిప్పీ 2:6-8).

ఆయన కుమారుడు సిలువపై మరణించు చుండగా దేవుడు లక్ష్యము లేక యున్నా డనుకొనుచున్నారా? క్రీస్తే నీ కుమారుడైతే నీవు లక్ష్యము లేక యుందువా? మన రక్షకుడు మొత్తబడిన వానిగాను, బాధింప బడిన వానిగాను ఈ లోకమునకు వచ్చునని యెషయా ప్రవచించెను. క్రీస్తు దేవుని వలన ఎట్లు

మొత్తబడెను? కల్వరి యొక్క ఘోరమైన శ్రమను సిగ్గును భరించుటకు దేవుడు తన కుమారుని అప్పగించెను. ఆయనను కల్వరి నుండి విడిపించు టకు 12 సేనా వ్యూహముల కంటె ఎక్కువమంది దూతలను పంపగలిగి నను దేవుడు వారిని పంపక, తన కుమారుని రక్తదాహ ముగల జనసమూ హమునకు అప్ప గించెను. వారాయ నను సిలువ మ్రాను నకు మేకులతో దిగగొట్టిరి.

నిజముగా మానవుని పాపము వలన పరలోకము సంక్షోభము చెందెను. ప్రతి మనుష్యుని కొరకు మరణమును రుచిచూచునట్లు దేవుని కుమారుడు పరలోక మహిమను విడనాడి ఈలోకము నకు నరావ తారియై వచ్చెను (హెబ్రీ 2:9). మానవుని పాపమువలన పర లోకము ఇప్పటికింకను కలతజెంది యున్నది. గాని దేవుడు మనయెడల దీర్ఘ శాంతము కలిగియున్నట్లు బైబిలు మనకు బోధించుచున్నది. యెవడును నశింప వలెనని యిచ్ఛయింపక, అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచు దేవుడు మన యెడల దీర్ఘ శాంతము కలిగి యున్నాడు అని 2 పేతురు 3:9 బోధించు చున్నది. దేవుడు దీర్ఘశాంతము గల దేవుడయితే ఆయన ఎక్కువ ఓరిమిని మన యెడల చూపు చున్నాడని, మనలను గూర్చి దుఃఖించు చున్నాడని దీని యర్థము. దీర్ఘశాంతమును గూర్చి మనము ఇంకా ఎక్కువ తెలిసికొనవలె నన్న, దేవుడు మన యెడల చూపు ప్రగాఢమైన ప్రేమకు, మనలను గూర్చి ఆయన చూపించే ఓరిమికి సన్నిహిత సంబంధ మున్నదని మనము గ్రహించవలెను. ఉదాహరణకు ఒక తల్లి తన కుమారుని ప్రేమించుచున్న యెడల ఆ కుమారుడు భక్తి హీనుడయితే అతనిని గూర్చిన ఆవేదన ఆమె హృదయములో ఎక్కువ యుండును. గాని ఆమె అతని ప్రేమింపని యెడల అతడు భక్తిహీనుడై నను ఆమెకు కించెత్తయిన చింతకూడ యుండదు.

పాపములోబడి నశించుచున్న ప్రజలను దేవుడు నిజముగా ప్రేమించు చున్నాడు (యోహాను 3:16). మానవుల యెడల ఆయనకున్న ప్రేమ గొప్పది గనుక, వారు మారుమనస్సు లేనివారయి నప్పుడు ఆయన వేదనపడును. మానవు లందరు రక్షింపబడవలెనని కోరుచున్న దేవుడు (1తిమో 2:4), యెవడును నశింపవలెనని యిచ్ఛయించని దేవుడు (2పేతురు 3:9). పురుషులు, స్త్రీలు కూడ ఆయన చూపు కరుణను లేక రక్షణను తిరస్కరించునపుడు నిజముగా వేదన పడును. దేవుని కరుణాకటాక్షములు గల హృదయమునకు నీ వెన్నడైనను బాధ కల్పించావా? నీవు పాపములో జీవించు చుండి నందున దేవునికి ఆవేదన కల్పించి తివా? ఆలోచించు కొనుము.

నశించుచున్నవారి యెడల ఆయన కున్న ప్రేమను బట్టియు, ఆయన అమిత

జ్ఞానమును బట్టియు పాపము యొక్క నిత్యఫలితముల నుండి తప్పించుకొను మార్గము నొక దానిని సంకల్పించి మానవులకు ఇచ్చి యున్నాడు. దేవుని యొక్క కృపను బట్టి అపరాధముల నుండియు, పాపపు శాపము నుండియు మానవులకు రక్షణ అనుగ్రహించబడి యున్నది.

దేవుని యొక్క వర్తమాన మొకటి యున్నది. దానినే మనము సువార్త యందుము. సువార్త అనగా మంచివార్త లేక వర్తమానము. ఈ సువార్తలో యోగ్యమైన మంచి మనస్సు గలవారికి దేవుడు ఈ దిగువ వాస్తవములను తెలియజేయు చున్నాడు: క్రీస్తు మన పాపముల నిమిత్తము మరణించెను, ఆయన సమాధి చేయబడెను, మృతులలో నుండి తిరిగిలేచెను (1 కొరింథీ 15:1–3). దేవుని యొక్క కృపవలన క్రీస్తు యొక్క మరణము వలన మానవులు రక్షింప బడవలె నంటే, రక్షింపబడుటకున్న షరతులను సువార్త తెలియజేయు చున్నది: రక్షింపబడుటకు ప్రజలు సువార్తను విని, విశ్వసించవలెను (రోమా 1:16). వారు రక్షింపబడు టకు సువార్తకు లోబడవలెను (2 థెస్స 1:7–9).

సువార్తకు విధేయు లగుటకు క్రీస్తునందలి విశ్వాసులు తమ పాపములను గూర్చి మారుమనస్సు పొందవలెను. మరియు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను (అపొ.కా. 2:38). సంతోషముతో దేవుని వాక్యము నంగీకరించి, మారుమనస్సుపొంది, బాప్తిస్మము పొందిన వారు దేవుని కృప వలన రక్షింపబడి ప్రభువుచే ఆయన సంఘములో చేర్చబడుదురు (అపొ.కా. 2:40, 47). నిజముగా వారి పాపములు కడిగివేయబడెను (అపొ.కా. 22:16). క్షమించబడెను (అపొ.కా. 2:38). తుడిచి వేయబడెను (అపొ.కా. 3:19). మరియు క్షమించబడెను (కొలస్స 1:14). దేవునికి విధేయత చూపుట ద్వారా ఆయన కృపచొప్పున రక్షింప బడినవారు ప్రభువునకు నమ్మకముగా సేవ చేయుటద్వారా తమ నిత్య రక్షణను భద్రపరచు కొనగలరు (ఫిలిప్పీ 2:12; 2 పేతురు 1:5–19).

పాపము యొక్క జీతమును పొందే దినమొకటి తప్పక యున్నది. కాని క్రీస్తుద్వారా దేవుడనుగ్రహించు రక్షణను విధేయత చూపుట ద్వారా ఎవరైతే అంగీకరింతురో అట్టివారు పాపము యొక్క నిత్యఫలితాన్ని తప్పించుకొనగలరు. అట్టివారు నిత్య నరకములో ఘోరముగా యాతన పడుటకు బదులు పరలోకములో నిత్య సంతోషమును అనుభవింతురు. ఈ రెండింటిలో నీవు దేనిని ఎంచు కొందువు?

**–జాషువా గూటం**

# Tribute to the Bible

**A.Z. Conrad**

Century follows century - there it stands.
Empires rise and fall - there it stands.
Dynasty follows dynasty- there it stands.
Kings are crowned and uncrowned - there it stands.
Disposed and torn to pieces - there it stands.
Storms of hate swirl about it - there it stands.
Atheists rail against it - there it stands.
Agnostics smile cynically - there it stands.
Profane punsters caricature it - there it stands.
Unbelief abandons it - there it stands.
Higher critics deny its inspiration - there it stands.
Thunderbolts of' wrath smite it - there it stands.
The flames are kindled about it - there it stands.
The arrows of hate are discharged against it
- there it stands.
Radicalism rants and raves against it - there it stands.
Infidels predict its abandonment - there it stands.
The tooth of time gnaws but makes no dent in it
- there it stands.
Modernism tries to explain it away - there it stands.

**Well did Moncrief say:**

"The Book of God will stand secure
When the sun and stars decline:
Its ageless truth will still endure
To prove its Source Divine"

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

Telugu : Subhavartha Channel Sunday 6.00 p.m
NIREEKSHANA Channel every Tuesday 3:00 p.m
and every Wednesday at 7:30 a.m.
Aradhana Channel every Saturday 6:30 a.m.
Kanthi Channel : Everyday at 6:30 a.m. & 3:30 p.m.
YouTube & Facebook : 24 hrs. daily
click on: Satyavani Church of Christ
Speakers : Ricky, Ronnie & Joshua Gootam

Hindi : Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7.30 pm
Every Friday night 8:00 to 8:30 p.m.
Speakers : Francis, Vinay, & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

Malayalam: Jai Hind Channel Saturday 6.00-6.30 a.m
Speaker : P.K. Varghese

Tamil : Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6.45 - 7.00 p.m.
Holy Cross T.V. Sunday 6.30-6.45 a.m (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley

Nambikkal T.V. Tuesday 6:30 - 7.00 a.m
Friday 7.30 - 8 a.m.
Speaker : Rajanayagam

Nambikkal T.V. Saturday 8.00 - 8:30 p.m.
Joy TV Wednesday 6:00 - 6.30 p.m.
Heaven TV Sunday 6:30 - 7:00 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PROGRAMS FROM SRI LANKA RADIO**
Sunday to Wednesday 5.30 - 5.45 p.m.
Speakers : Douglas & P.R. Swamy
Saturday 5.30 - 5.45 p.m., speakers : Arjunan

Please write to these addresses for
Bible correspondence courses, Magzines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**